A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

MAHĀMAHŌPĀDHYĀYA VIDYĀVĀCASPATI

S. KUPPUSWAMI SASTRI, M.A., I.E.S.

PROFESSOR OF SANSKRIT AND COMPARATIVE PHILOLOGY, PRESIDENCY COLLEGE AND CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

(Prepared under the orders of the Government of Madras)

Volume IV—Prabandhas—*continued*

DVIPADAKĀVYAS

MADRAS:

PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS

1936

CONTENTS.

PRABANDHAS—*cont.*

Dvipadakāvyas.

Names of the works.	NUMBERS
Abhimanyukalyāṇamu	1022 to 1027
Uttararāmāyaṇamu	942 to 948
Uttarahariścandracaritra	1028, 1029
Uṣākalyāṇamu	1030
Erragaḍḍapāṭipōṭlāṭa	1031 to 1034
Kapōtavākyamu	1035 to 1039
Kāṭamarājucaritra	1040, 1042, 1044
Kāṭamarājucaritra (Baṭṭurāyabāramu)	1041, 1043
Kāmeśvaricaritramu	1045
Kuśalavōpākhyānamu	1046 to 1048
Gangāvivāhamu	1049, 1050
Cokkanāthacaritra	1051 to 1053
Dēvāngapurāṇamu	949
Dharmāngadacaritra	1054 to 1063
Nalacakravarticāritra	1064 to 1076
Navacōḷacaritramu	1077, 1078
Navanāthacaritra	1079 to 1082
Do. Saṭīkamu	1083 to 1085
Panḍitārādhyacaritra	1086 to 1103
Pativratācaritra	1104, 1105
Paramayōgivilāsamu	1106 to 1109
Paraśurāmāyaṇamu	1110, 1111
Palnāṭivīracaritra	1140, 1153
Do. (Kannamanēniyuddhamu)	1118, 1127, 1136, 1158
Do. (Kallupratiṣṭha)	1115, 1124, 1133, 1145, 1152, 1159
Do, (Kommarājuyuddhamu)	1119, 1128, 1137, 1141, 1143, 1147, 1154, 1161
Do. (Kōḷḷapōṭlāṭa)	1112, 1121, 1130, 1149
Do. (Gurajālayuddhamu)	1114, 1123, 1132, 1151
Do. (Kāluniktha)	1116, 1125, 1134, 1139, 1142, 1146, 1155-56 1160, 1162—1164
Do. (Bāluniyuddhamu)	1117, 1126, 1135, 1157
Do. (Brahmināyanivirugu)	1120, 1129, 1138, 1144, 1148
Do. (Rācamallurāyabāramu)	1113, 1122, 1131, 1150
Prabhulingalīla	950 to 953, 955 to 961
Do. Saṭīkamu	954, 962

Names of the works.	NUMBERS
Basavacaritra	963
Basavapurāṇamu	964 to 971
Bālabhāgavatamu	972, 973
Bhallāṇacaritra	1165 to 1175
Bhānukalyāṇamu	1176
Bhāratamu	974 to 977
Maribasavapurāṇamu	978, 979
Mārkaṇḍēyapurāṇamu	980
Mairāvaṇacaritra	1177
Yōgīśvaravilāsa	1178, 1179
Rāmāyaṇamu...	981 to 1008
Rukmiṇīkalyāṇamu	1009
Vāśiṣṭharāmāyaṇamu	1010
Vikramārkunikathalu	1180, 1181
Viṣṇubhaktacaritra	1182
Vaiśyapurāṇamu	1011
Sivarahasyakhaṇḍamu	1012
Sṛṅgāraviṣayamu	1183
Srīnivāsavilāsasevadhi	1014, 1015
Srībhāgavātamu	1013
Sriraṅgamāhātmyamu	1016, 1017
Sānandacaritra	1184—1192
Sāraṅgadharacaritra	1193 to 1199-A-B, 1200, 1201, 1204, 1205
Do. Saṭikamu	1202, 1203, 1206
Surābhāṇḍēśvaramu	1207, 1208
Sōmavāramāhātmyamu (Mañjari)	1018—1021
Hariścandracaritra	1209—1215
Do. Saṭīkamu	1216—1221

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS.

VOLUME IV.

CLASS I. PRABANDHAS *(continued)*.

DVIPADA KĀVYAS.

No. 942. ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 8$ inches. Pages, 548. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Complete.

A Prabandha in Dvipada metre describing the story of the Uttarakāṇḍa of the Vālmīki Rāmāyaṇa. The authors Kācabhūvibhu and Viṭṭhabhūvibhu were the sons of Gōnabuddhabhūvibhu, who wrote in Telugu the first six Kāṇḍas of the Vālmiki Rāmāyaṇa in the Dvipada metre but died before translating the Uttarakāṇḍa. This work has been dedicated to Gōnabuddhabhūvibhu (father of the two authors), who was the son of Annamāmba and Kannabhūpati.

A note on the fly-leaf of the MS. in the hand of C. P. Brown runs as follows :—

"Translation in Dwipada metre of the Uttara Ramayan.

A new and correct edition prepared under the superintendence of C. P. Brown."

Beginning:

శ్రీనాథచరణరాజీవశేఖరుఁడు
భానుకోటిప్రభాభాసమానుండు

* * * *

గోనవంశాన్వయకువలయప్రియుఁడు
నాన్నాప్పుగోనగ(క)న్నక్షితీంద్రునకు

ననుకూలమైయున్నయన్నమాంబికకుఁ
దనయుఁడు సాహిత్యతత్త్వకోవిదుఁడు
దానప్రసిద్ధుండు ధర్మశీలుండు
భూనుతుఁడగుగోనబుద్ధభూవిభుఁడు

* * * *

తెలుఁగున నొప్పఁగా ద్విపదరూపమున
నలిఁబూర్వరామాయణము మున్ను చెప్పి
సకలేశుఁడగు రామచంద్రువర్తనము
సకలంబు రచియించి సకలపుణ్యముల
సకలలోకములఁ దన్ను సన్నుతిసేయ
నకలంకమహిమల నందెదఁగాక
యని నిశ్చయముచేసి యంతరంగమునఁ
దనయిష్టదేవతాధ్యానంబు సేయ

* * * *

పీతాంబరంబొప్పఁ బృథులనీలాభ్ర
భాతిమే నమరంగఁ బంకజోదరుఁడు
భానుకోటిప్రభాభాసితుండగుచు
మానసంబునఁ దోఁచి మహితవాక్యముల
నీవు నాకెంతయు నెఱియ భక్తుఁడవు
నీవు పుణ్యుండవు నీవు మాన్యుఁడవు
గావున నీభక్తి కైకొంటిమేము
నీవింక మముఁగూడి నెమ్మి నేతెమ్ము
నీవాంఛితార్థంబు నిర్వహింపంగ
నీవరనందను ల్నిపుణమానసులు
వారి నియోగింపు వారు నీకోర్కి-
గారవంబునఁ జేయఁగలవారుమీఁద
ననిపలికి విచ్చేసె నాదేవునాజ్ఞఁ
మనమున ధరియించి మముఁ బిలిపించి
యాంతతప్రీతితో నాతెఱంగెల్ల
మాతోడ వినిపించి మముఁగటాక్షించి

* * * *

నాకులదీపకు ల్నాగుణాన్వితులు
నాకీర్తివర్ధను ల్నాకూర్మిసుతులు

గాన నాపూనినకథయెల్లజనులు
మానుగాఁగొనియాడ మధురవాక్యముల
నెమ్మిఁ జెప్పుఁడు మీరు నిపుణులై యనుచు
మమ్ముఁబంచిన మేము మాతండ్రిప్రతిన
చిరకీర్తు లెసఁగంగఁ జెల్లింపఁగనుట
పరమధర్మం బని భక్తితోఁ గోరి

* * * *

అనిశంబుఁబలపోఁగ ననఘులందుండు
నని మతుకులస్వామి యగువిష్ణుఁ గొలిచి

* * * *

రామావతారంబు రమణీయమగుట
రాముపావనచరిత్రము దివ్యభాష
లోకానురంజనశ్లోకబంధమునఁ
జేకొని వాల్మీకి చెప్పినజాడ
మాతండ్రిబుద్ధకుమానాథుపేర
నాతతఘనుపేర ననఘునిపేర
ఘనుఁడు మీసరగండకాచభూవరుఁడు
వినుతశీలుఁడు మనువిట్ఠభూవిభుఁడు
ననిజనుల్గొనియాడ నర్థితో మేము
వినుతనూతనపదద్విపదరూపమునఁ
బ్రాకటంబుగ నంధ్రభాషఁ జెప్పంగ
గైకొన్న యుత్తరకథ యెట్టిదనిన
శ్రీరామచంద్రుండు సితకీర్తు లలర
ఘోరాజిరాక్షసకోటిని జంపి
మరలి యయోధ్యకు మహిమతో వచ్చి
చిరలీల రాజ్యంబు సేయుచున్నెడను
శుభమూర్తినమ్మహాశూరు దీక్షింప
నభిలాష నేతెంచి రఖిలసంయములు

End :

అరవిందభవుఁ జూచి యారమాధిపుఁడు
కరుణార్ద్రచిత్తుఁడై కడుఁ బ్రీతిఁ బలికె
పరమేష్ఠి నాకు నీప్రజలు ప్రాణములు

కరము ప్రియంబునఁ గదలి నా వెనుక
శాశ్వతస్థితిఁ గోరి చనుదెంచినారు
పశ్వాదులును వచ్చె బంధము ల్వాసి
యొగి పుణ్యలోకంబు లొసఁగునీ వనినఁ
దగ విచారించి యాధాతచిత్తమున
నొనర నాలోకంబు నుపరిభాగమునఁ
దనరుచునున్న సంతానలోకమున
నిమ్ములఁ జరియింపనిండంచుఁ బలికె
సమ్మదం బెసఁగ నాజలజసంభవుఁడు
తరుచరాదులఁ గొంటి తమమూర్తులమర
సరి నేఁగిరమ్యైనిజస్థానములకు
అనిమిషాదులనెల్ల నంతవీడ్కొలిపి
దనుజారి వేంచేసెఁ దన లోకమునకు
రాజన్యవిభుఁడైన రాము తేజమున
రాజిల్లుచున్న యీ రామాయణంబు
నెవ్వరు పఠియించి రెవ్వరు వినిరి
యెవ్వరు వ్రాయించి రెవ్వరు వ్రాసి

* * * *

వసుధఁ గ్రమ్మరఁ జక్రవర్తులై పుట్టి
రసికులై కైకొంద్రు రాజ్య సంపదలు॥

Colophon:

అనిచంద్రచందన హారనీహార
ఘనసార ఘనసార ఘనకీర్తిధనులు
భూనుతుండగు గోనబుద్ధభూవిభుని
సూను లుదారులు సుగుణ భూషణులు
ఘనుఁడు మీసరగండ కాచభూవిభుఁడు
వినుతపుణ్యుండగు విట్ఠభూపతియు
రచియించి రుత్తర రామాయణంబు
రుచిరమై నిత్యమై రూఢిఁ బెంపెసఁగ
నాచక్రవాళశైలావనియందు
నాచంద్రతారార్కమై యొప్పుఁగాత.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు. ఇది డి నెం 943 రు ప్రతికి శుద్ధ ప్రతిగాఁబో లును. ఇతర ప్రతుల పాఠభేదము లిందు లేవు. దీనికి సరివచ్చు సంస్కృత మూలము సర్గ సంఖ్యకూడ నిందు చూపఁబడినది.

వాల్మీకి రామాయణము నుత్తర కాండమున కిది ద్విపదరూపమగు తెలుఁగుచేఁత. కాచభూవిభుఁడును విట్ఠభూవిభుఁడును దీనికిఁ గర్తలు. వీరు రామాయణ షట్కాండములను ద్విపదకృతిగాఁ దెలిఁగించిన గోన బుద్ధభూవిభుని కుమారులు. అవసానకాలమునఁ దండ్రి యానతిచ్చిన విధమున నాతఁడు తెలిఁగింపఁగా మిగిలిన యుత్తర కాండమును దాము దెలిఁగించినట్లు వీరిందు చెప్పుకొనిరి. ఈ గ్రంథము బుద్ధభూవిభునకే యంకితము చేయఁబడెను. బుద్ధభూవిభుఁడు అన్నమాంబకును గన్న భూపతికిని, బుత్త్రుఁడైనట్టిందుఁగలదు. బుద్ధభూవిభుకృతియగు నా రామాయణమున నాతఁడు విట్ఠలక్ష్మాపాలుని కుమారుఁడయినట్లు గలదు.

No. 943. ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, paper. Size, 12½ × 8 inches. Pages, 653. Lines, 17 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. Variations in the reading are interlined. Bound in two volumes.

Complete.

Same work as the above.

The following note of Mr. C. P. Brown appears in the beginning of Vol. I:—

" The Uttara Ramayan, in Dwipada Metre, contained in these two volumes, is a work of value as affording a classical standard of the Telugu language. It has however been superseded by the more *modern* version written in Padya metre which is full of apocryphal details.

Copies of the *Uttara* portion have become rare : and with much difficulty I succeeded in obtaining four manuscripts : one of which was sent me by Professor Wilson, from the India House library, in London.

The deviations between these copies are very great : some verses exhibiting two and three deviations in the same word. Other lines look

as if they were correct because there are no various readings. But unluckily this arises from another cause. Those lines are, in many cases, entirely *omitted* and acc dingly the various readings cannot be discovered.

C. P. Brown—**1841.**

The Dwipada Ramayan in six books is very commonly met with—but the seventh Book or Uttara Canda, of which this is a copy, is rare, and with much difficulty I obtained three copies."

(వి-వి.)—

సమగ్రము. రెండు సంపుటములు. కాగితమున కొక వైపున మాత్రమే వ్రాంత గలదు. రెండవ వైపున నక్కడక్కడ త్యక్తగ్రంథ భాగములు సవరణలు మొదలగునవి వ్రాయఁబడినవి. పాఠ భేదములు ఖంతుల నడుమఁ గలవు.

పూర్వము వోలె.

No. **944.** ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{1}{8}$ inches. Pages, 274. Lines, 21 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Begins on fol. 181. The other works herein are—**Hariścandranalōpākhyānamu** 1a, Padminīpariṇayamu (Yakṣagānamu) 133a, Nijaliṅga Cikkayyakatha 157a.

Complete.

Same work as the above.

In the beginning of this work, the following note in C. P. Brown's handwriting is found :—

"This is the copy of the Dwipada Uttara Ramayan transcribed from a manuscript in the library of the East India House. It has been collated in preparing a new edition : the pages of which are noted (the first being No. 6) in the margin—Not every page, but enough to assist in reference."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

Fol. 1a హరిశ్చంద్రనలోపాఖ్యానము, fol. 133a పద్మినీపరిణయము (యక్షగానము), fol. 157 నీజలింగచిక్కయ్యకథ, యుండు గలవు.

No. 945. ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $14\frac{3}{4} \times 1\frac{5}{8}$ inches. Pages, 354. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతము లల్పముగఁ గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమం దిట్లుగలదు :—

"ఈ ప్రతిని వృష సంవత్సర ఫాల్గుణ శుద్ధ దశమీ గురువారంనాడు పాగా అనంతయ్యగారికి మార్గ సహాయభట్లు వ్రాసియిచ్చెను"—

No. 946. ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{2} \times 1\frac{5}{8}$ inches. Pages, 212. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but contains mistakes.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు. ఆకులే తార్మారుగానున్నవి.

పూర్వము వోలె.

No. 947. ఉత్తర రామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, 18 × 1⅝ inches. Pages, 250. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యంత మంచిదిగాదు. తప్పులు లేక పోలేదు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 948. ఉత్తరరామాయణము.

UTTARARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, 17 × 1¼ inches. Pages, 306. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Complete but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు ఎడనెడఁ గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమందీ వ్రాంత గలదు :—

హేవిళంబినామ సంవత్సర ఆషాఢ శు ౨ గట్టుపల్లి రాముప్ప కొమారుడు వెంకట్రామయ వ్రాసిన ఉత్తరరామాయణ పుస్తకం సమాప్తి.

No. 949. దేవాంగపురాణము.

DĒVĀṄGAPURĀṆAMU.

Substance, paper. Size, 12⅝ × 7⅞ inches. Pages, 252. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in seven Āśvāsas.

Similar to the work described under R. No. 613 of the Triennial Catalogue of Telugu MSS., Vol. IV, Part III. The author Bhadrakavi Liṅgabhūvibhu was the son of Rāmayaprabhu and was a disciple of Saṅgamēśvara. This work, written at the instance of Dēvāṅga princes, is dedicated to god Rāmēśvara worshipped at Mudanūru. At the end of the work the genealogy of one Komarēndra is described.

Beginning :

శ్రీరజితాచల శృంగవిహారు
హారకర్పూరనిభాంచితాకారు

. . . .

కామారిముదనూరి కటకాభిరాము
? రామేశ్వరునిభక్త రసికతాప్రవరు
వరదేవతాచక్రవర్తి గీర్తించి
స్థిరమనోరథములు సిద్ధింపఁగొలిచి

. . . .

మంగళస్ఫురితస మంచితకీర్తి
శృంగారనిధియైన శ్రీకాళహస్తి
సంగమేశ్వరగురుస్వామి పాదాబ్జ
సంగతపటురేణు సమితిఫాలమున
సంధిల్లఁబ్రణమిల్లి సంస్తుతిచేసి
బంధురవాక్యపుష్పములఁ బూజించి
సాక్షాత్కరించిన శంకరాకృతుల
దక్షతఁ బండితత్రయముఁ గీర్తించి
సలలితఘనవీర శైవసన్మార్గ
మిల భక్తజనలోక హితముగాఁ గృతుల
శ్రీమతి నుద్ధరించినపాలకూరి
సోమనారాధ్యుఁబ్ర స్ఫుటభక్తిఁగొలిచి
ఘనవీరశైవదీక్షాసమర్థుండు
వినుతపరబ్రహ్మ విజ్ఞానమూర్తి
పరమకృపారస భరితాత్ముఁడనఁగఁ
బరగినపిడుపర్తి బసవేశుదివ్య
పదములునిర్వాణ పదములౌననుచు
వదలకభజియించి వర్ణనచేసి

శివకులాంబుధిచంద్రు శేషయోగీంద్రుఁ
బ్రవిమలభక్తి సంభావించి కొలిచి
కరుణాభిరాము సత్కవిసార్వభౌము
సరలోకనుతు రంగనాథుఁ గీర్తించి
భావించి యెప్పుడుఁ బ్రార్థనచేసి
గోవిందభట్టారకులఁ బ్రస్తుతించి
ధవళేశునామయ్యఁ దగనొప్పఁబొగడి
శివనాగమయ్యనం చితభక్తిఁ దలఁచి
పరమేశుమహిమ సంభావించి చెన్న
బసవేశునాత్మలోఁ బలుమాఱుదలఁచి
సకలపురాతన శరణులఁ గొలిచి
సకలనూతనభక్త సమితిఁ గీర్తించి
వఱలుసత్కవి చక్రవర్తిగు(కు?)మారు
నెఱదాతబసవేశు నెలమితోఁబొగడి
ధరణిపై దేవర దాస(స?)య్యవంశ
వరనిధిసంపూర్ణ వార్ధిచంద్రుండు
దురితదూరుఁడు శివ ద్రోహరగండ
బిరుదప్రతాపగం భీరవర్తనుఁడు
చరితార్థచరితుండు సత్యసంధుండు
సరసుండుశివధర్మ శాస్త్రకోవిదుఁడు
పరమశివజ్ఞాన భరితాత్ముఁడనఁగఁ
బరగినరామయ ప్రభుమూర్తిసుతుఁడ
వినుతశబ్దబ్రహ్మ విద్యానిరూఢి
ఘనతమించినభద్ర కవిలింగవిభుఁడ
దొరకొని శివకవిం ద్రులఁగొల్చి వారి
కరుణచేఁబడయుట గంభీరముద్ర
గరిమించుపరవాది కవిసింహములకు
శరభేంద్రముద్రనా సరసవాక్ప్రౌఢి
మతిలోననొకనాఁడు మహిఁగీర్తివెలయఁ
గృతిఁజేతుననితలంచితినిట్లు

. . . .

ఈపురాణములెల్ల నెఱిఁగిశోధించి

యేపుణ్యకథరచి యింతుభావించి
తెలివైనతెనుఁగున దేఁటగాననుచుఁ
దలపోయఁదలకొన్నఁ దత్ప్రస్తవమున
భూనాగికినిశిరో భూషణంబైన
మానితద్రావిడ మధ్యదేశమున
నడరుమర్త్యస్వర్గ మగుమధురగ్స
పడవీడుసకలసం పదలకువీడు

. . . .

ఇరవొప్పఁగాళహ స్తీశ్వరుఁడనెడి
పురుషాగ్రగణ్యుఁ డప్పురి కధీశ్వరుఁడు
పట్టణంబులకెల్లఁ బరగినతల్లి
పట్టణంబయినట్టి పడవీటియందుఁ
గొమ్మరైనదేవాంగ కులము రక్షింప
రమణతోనెలకొన్న రామేశ్వరు(నకుఁ)
ప్రారంభమున నూలిపౌర్ణమినాఁడు
చారువైభవములు సకలోపచార
యుక్తంబుగా భక్తి యుక్తిఁగావించి
ముక్తిప్రదాయకు ముఖమంటపమున
సర్వజ్ఞు లుత్తమ జన్మావతారు
లుర్వీసమానను హోన్నతతులు
దురితదూరులు శివద్రోహరగండ
బిరుదగండరగండ భీమవిక్రములు

. . . .

చముడేశ్వరీమహా శక్తికారుణ్య
రమణీయదుగ్ధాబ్ధి రాజహంసములు

. . . .

పరగినకశ్యప బ్రహ్మగోత్రజులు
స్థిరలీలఁ బడవీటి దేవాంగఘనులు
పరమసమ్మదముతోఁ బదివేలకులము
నరుదార సింహాస నాసీను లగుచు
రాయదత్తములైన రత్నహారములు
తోయజబంధుబం ధురదీప్తు లెసఁగ

గండపెండేరముల్ ఘనబిరుదులును
మండితకేయూర మణికంకణములు

. . . .

చిత్రచీనాంబర శ్రీవిలాసములు
నేత్రాభిరామమై నెమ్మి శోభిల్ల

. . . .

బహుమానచిహ్నలు భద్రమై చెలఁగ
మహిమతోఁ గొలువుండె మానరక్షకుఁడు
కుశలత్వమునకీర్తి కొల్వుప్రసంగ
వశమున బుధులైన వారిపీక్షించి
సరవితోదేవాంగ సన్మునీశ్వరుని
వరదివ్యచరితంబు వసుమతిమీఁద
వెలయంగ ద్విపద కవిత్వంబుచేయఁ
గలకవీశ్వరుఁడెందుఁ గలఁడెఱింగింపుఁ
డనిన దేవాంగుల నార్యరత్నములు
గనుఁగొనిపలికిరి ఘనసమ్మదమున
వీరభద్రేశ్వర విమలకారుణ్య
చారుకటాక్షవీ క్షణసుధాసింధు
జనితబంధురకావ్య శారదాలక్ష్మిఁ
బనిగొననేర్చిన ప్రాజ్ఞుండు గలఁడు
పరమ మాహేశ్వర పరభక్తిపరుఁడు
వరయశోధనుఁడు దేవరదాసమయ్య
కులపయోవారాశి కుముదబాంధవుఁడు
తెలుఁగుకు నెఱవాది ద్విపదకు రాజు
గుణగణాభరణుండు గూడలిస్థలిని
గణుతింపఁదగు భద్రకవి లింగ విభుఁడు
కడునర్థి నతని నిక్కడికి రప్పించి
యెడపక చెప్పింపుడీప్రబంధంబు
నవరసభావమై నలువుదీపింప
వివిధ వర్ణనలతో వివరింపనేర్చు
ననిన సంతోషించియౌఁ గాకయనుచుఁ
బనివడి బిలిపించి బహుమానమొసఁగి
పలికిరి కొల్వులోపల నొక్కనాఁడు

నెలకొని బుధులెల్ల నీకావ్య మహిమ
గొనియాడుచున్నారు కుంభినిమీఁద
ననఘాత్మ సంతోషమయ్యెడి మాకు
మాకులమునకు నీమహనీయచరిత
శ్రీకరాభరణమై చెలువుదీపించు
కావున దేవాంగ ఘనచరిత్రంబు
వావిరి ద్విపదకావ్యంబు గావింపు
నగజాధినాథుఁ డున్నతకులదైవ
మగు రామలింగంబు నధిపతిఁజేసి
స్థిరముగాఁ గీర్తి మందిరముగాఁ బుణ్య
కరముగా నవరసాకరముగాఁ జారు
తరముగా నర్థ సుందరముగా దురిత
హరముగా జన మనోహరముగాననుచు
వినయ సత్క్రియలతో వేడ్క దీపింప
ఘనసార తాంబూలగంధాక్షతములు
మేలైన తొడవులు మేలు కట్నములు
మేలని సభయెల్ల మెచ్చంగనిచ్చి
మము (నను)గారవించిన (నా)మాచిత్తమిపుడు
కమలా(వనజా)ప్తుఁ బొడగన్న కమలం(వనజ)బుఁబోలెఁ
గడలేని సంతోషకలశాబ్ధిలోన
వడినోలలాడితి వరహంసలీల
క్షితిఁ గీర్తిమెఱయ నేఁజెప్పెడికృతికిఁ
బతిరామలింగమై పరగుటవలన
జగదేకమాతకు సర్వమంగళకు
జగతిపై రెండవ సవతియుఁబోలె.
పరిమళ సంపద పసిఁడి చెంగల్వ
విరుల దండకు సంభవించినట్లయ్యె
ననుచు దేవాంగ వంశాబ్ధి చంద్రులకు
ననుపమ దీర్ఘాయురైశ్వర్య మహిమ
లొసఁగరి కీర్తిగా నొసఁగు తారుణ్య
హరిణాంకమౌళికి నాదిదేవునకుఁ
బరమహర్షంబుగాఁ బ్రాక్తన కావ్య

రచన దేవాంగ పురాణంబు వెలయ
రచియింతుఁ దత్కథారంభ మెట్లనిన.

End:

ధరణిపై నెవ్వరు దాసయ్య చరిత
సరవితో వ్రాసినఁ జదివిన వినిన
వారికి సిద్ధించు వరుసఁ బుణ్యములు
వారికి జయలక్ష్మి పఱలుసంతతులు.

* * * *

వరదాసమయ్య సద్వంశదీపకులు
వరకీర్తి దేవాంగ వంశవర్ధనులు
? పృథివంశ సుఖమహాఋషి గోత్ర ఘనులు
మదనారి భక్తులు మహాదేవికరుణ
వెలసె బుట్టచంద్ర పీరశేఖరుఁడు ?
కొలఁదికి మిక్కిలి గుణరత్నయశుఁడు
ముదిమొప్పవెలసిన మూర్తెమ్మ సతఁడు
సదయుఁడై పెంప్లాడె సంతోషమలర

* * * *

కృష్ణనామాంకిత కృష్ణమ్మ సతఁడు
భీష్మసమానుని బిక్షుమపుత్రకుని
హరుఁడు మెచ్చఁగఁగాంచె నతిప్రౌఢిమలర
స్థిర శివభక్తుఁడై చెలఁగుకృష్ణుండు
రాగమయను రత్నరమణిని జాల
బాగుగాఁ బెండ్లాడె భాగ్యశేఖరుఁడు

* * * *

చెన్నయధీరుఁడౌ చెన్నేంద్రసముని
నున్నతోన్నతపుత్రు నొనరఁ గాంచియును
బుత్రోత్సవముచేసె భూప్రజ లలర
ధాత్రిలోఁ జెన్నేంద్ర ధన్యుఁడు వెలసి
వరకీర్తిగలిగిన వల్లెమ్మనపుడు
స్థిరకీర్తిఘనుఁడు దాఁజెలఁగి పెండ్లాడి

* * * *

కొమరేంద్రధీరుని గుణరత్నఘనుని
నమరులు మెచ్చఁగా నతఁడును గాంచె

* * * *

కొమరేంద్ర చంద్రుఁడు కొమరుగా నెదిగి
చముడేశ్వరీ మహాశక్తిని గొలిచి
లింగనామాంకిత లింగమ్మనపుడు
పొంగుచుఁ బెండ్లాడెఁ బుణ్యశేఖరుఁడు

* * * *

కొమరుసా మనపేరఁ గొమరునిఁ గాంచి
నమర పుత్రోత్సవం బమరగాఁ జేసి
నిత్యాన్నదానాది నిర్మలగుణుఁడు
సత్యవాక్యప్రౌఢి చాలఁ గల్గియును
కవులకు భట్లకుఁ గరుణతో నితఁడు
(?) ఈవులిచ్చును జాలనిలదేవి మెచ్చ
కొమరుసామనుపుత్రకు మరుని కితఁడు
అమరఁ బెండ్లియుఁ జేయ నతి మోదమంది
భద్రేభగామిని భద్రమ్మ నపుడు
రుద్రానుమతిఁ బెండ్లి రూఢిగా మెఱయఁ
జేయించి వేడుక సేయించె నపుడు
మ్రోయించె శ్రుతిఘోష ముదము మిక్కిలిగ

* * * *

ఇటు పూజ లొనరింప నితని స్వప్నమునఁ
దటుకున బసవేశు తావేగ వచ్చి
నాభక్తుఁడవు నీవు నాసహోదరుఁడ
భూభారమున నీవు పుణ్యుండ వగుచు
నూటపదేను(?) వత్సరములు చాల
ధాటిగా బ్రతుకుదు ధన్యచారిత్ర
అటుపిమ్మటను నీకు అమరులు మెచ్చ
దిట పుష్పరథము దేదీప్యమానముగ
రప్పించికొనిపోదు రాజస మొప్పఁ
దప్పక నాపలుకుఁ దామదినుంచు
మని తెల్పి బసవేశు మాయగాఁ జనియెఁ

గోరిక మీరఁగాఁ గొమరేంద్రఘనుఁడు
కూరిమిఁ దమయింటి వారికిఁ జెల్ప

*　*　*　*

ఇతని వంశజులు దా మిలలోనఁ జాల
మతిమంతులయి వీరు మదనారిఁగొల్చి

*　*　*　*

దేవాంగకుల దివ్య దేదీప్యులగుచు
భూవినుతస్థులై పుణ్యంబు లమరి
కొమరేంద్రు వంశ మీక్రమమునఁ జాల
నమరఁగా వెలసె నాచంద్రతారముగ
నని యిట్లు శ్రీసోమేంద్రుఁ డమ్మునీంద్రులకు
వినిపింప సంతోష వివశాత్ములైరి.

Colophon:

అని సర్వ వేదశాస్త్రాది కోవిదులు
కనకాద్రి ధీరులు కందర్పనిభులు

*　*　*　*

మహిత పుణ్యులు జైనమానమర్దనులు
విహితాక్షర బ్రహ్మ విజ్ఞానపరులు

*　*　*　*

వరచరిత్రులు పంచెవన్నె దీక్షాది
గురువులు గంభీరగుణ సముద్రములు
గర్విత శివద్రూపక రగండబిరుద
నిర్వాహకర్తలు సర్వజ్ఞమతులు
సుకవిమానస పద్మసూర్యోదయులును
నకుటిల సప్త జన్మావతారులును
పరహితార్థులు రామభద్రవిక్రములు
నిరుపమ కారుణ్య నిధులునునైన
దేవాంగవంశ ప్రదీపకులకును
భావించి సత్కృపాభరితులై సకల
సంకల్ప సిద్ధులు సరవి భావించి
శాంకరీపతిపేర సర్వేశుపేర

*　*　*　*

విశ్వనాయకుపేర వినుతబృందార
కేశ్వరుపేర రామేశ్వరుపేర
? నిది వీరభద్ర మహేశ్వప్రసాద
విదిత సత్కావ్య ప్రవీణధురీణ
సంగమేశ్వర గురుచరణారవింద
సంగత గంధపుష్పంధ(ధా)యమాన
ఘన యశోనిధి భద్రకవిలింగధీర
వినుతమాధుర్య వాగ్విరచితంబైన
ప్రకట దేవాంగ పురాణంబునందు
నకలంకముగ సప్త మాశ్వాసమయ్యె.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

ఏడాశ్వాసముల యీ ద్విపద గ్రంథము, బ్రహ్మాండ పురాణాంతర్గతమగు గ్రంథభాగమును బట్టి రచిత మయ్యెనట. ఇందలి ప్రథమాశ్వాసమున మను మహాముని యీశ్వరునకు దేవాంగఋషిగా జన్మించుటయు, దేవతావస్త్రముల నిర్మాణముచేయుటయు మొదలగు విషయములు వర్ణింపఁబడినవి. విద్యాధర పుష్పదంత బేతాళ వరరుచి, దివసాలి దేవరదాసి నామధేయములతో నతఁడు మఱి యాఱవతారముల నెత్తినాఁడట. ఆ యాఱవతారముల వృత్తాంతములును దక్కిన యాఱాశ్వాసములలోను వర్ణితములయినవి. ఈ యవతారములు ప్రాయికముగా ఇంద్రజాల రసవాద వైద్యాది విషయములను పెంపొందించుట ప్రయోజనముగా నేర్పడినట్లు గలదు. కడపటి యవతారము దేవాంగకులమున నెత్తెనట. దేవరదాసి జైనులను ఖండించి శైవమును బెంపొందించెనట.

ఈ దేవరదాసి వంశ్యుఁడును, రామయ ప్రభుని కుమారుఁడును, సంగమేశ్వరగురుని శిష్యుఁడును, అగు భద్రకవి లింగకవి పడపీటి దేవాంగ ప్రభువుల కోరికపయి నీ గ్రంథము ముదునూరి రామేశ్వరస్వామి కంకితముగా రచియించెను. ఈ గ్రంథాంతమున కొమరేంద్రుఁడను నొక దేవాంగుని వంశావతారము వర్ణింపఁబడినది.

No. 950. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, paper. Size, $12\frac{7}{8} \times 7\frac{1}{3}$ inches. Pages, 336. Lines, 15 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Variations in the readings are interlined here and there.

Complete in five Āśvāsas.

A Telugu rendering in Dvipada metre, based on Cāmarasa's Prabhuliṅgalīle in the Kannada language, which describes the life of Allamaprabhu, one of the Vīraśaiva saints: by Piḍuparti Sōmana. For other particulars regarding the author see the extracts given below.

The following note in the handwriting of C. P. Brown is found on the fly-leaf of the MS.:—

"The Prabhu Liṅga Lila With Various Readings found in several Manuscripts and recorded under the directions of C. P. Brown.

The text is here given according to the Edition prepared in 1839 by Narasimma Chari.

There is another copy of Narasima Chari's edition, the same size as this, and bound in white leather. In that one are inserted such new various Readings as were found in additional manuscripts subsequently obtained."

Beginning:

ద్వి. శ్రీవీరశైవ ప్రసిద్ధసిద్ధాంత
కోవిద శ్రీపాలకురికి సోమేశ

* * * *

ధారుణి శివభక్తిఁ దగనిల్పినట్టి
సారవీరాచార్య శరణార్థి మీకు.

* * * *

అల్లమప్రభురాయ హతమహామాయ
సల్లలితోపాయ శరణార్థిమీకు.

* * * *

రంగుగా భక్తుల రక్షించునట్టి
సంగన బసవయ్య శరణార్థి మీకు.

* * * *

పొంగుచు భక్తులఁ బ్రోచిన చెన్న
సంగన బసవన్న శరణార్థి మీకు.

* * * *

సిద్ధరామేశ ప్రసిద్ధప్రకాశ
శ్రద్ధతోఁ జేయుదు శరణార్థి మీకు.

* * * *

అక్క మహాదేవియమ్మ సద్భక్తిఁ
జక్కఁగాఁ జేయుదు శరణార్థి మీకు.

* * * *

పన్నె కెక్కిన మడివాలు మాచయ్య
సన్నుతగుణధుర్య శరణార్థిమీకు.

* * * *

అనిపిరిఁ బ్రార్థించి యటమీఁద మఱియు
మనసిజాంతకభక్తి మగ్నుఁడైనట్టి
మరుళు శంకరునకు మహిఁ జాగి మ్రొక్కి
ధరఁ గిన్నెరయ్యకు దండంబు వెట్టి
యేలేశు కేతయ్య నెలమిఁ బ్రార్థించి
కాలారిఁ గాణాద కన్నప్పఁ బొగడి

* * * *

సకలశాస్త్రపురాణ సమ్మతిగాఁగ
నొక శివకథఁ జెప్పనున్న యత్తఱిని
నగరసప్తకములోనఁ బ్రసిద్ధమైన
నగరంబు కాంచికానగర మాపురిని
మహిమీఁద నెల్లి ధర్మద్రావిళాఖ్య
పహిఁ కెక్కఁగా ధర్మవాణిజ్యసరణి

* * * *

కఱకంఠు భక్తుల కరుణగన్నట్టి
చిఱుతొండనంబి విశిష్ట వంశజుఁడు

* * * *

అసదృశజ్ఞాన క్రియాంశక్తిభక్తి
రసికుండు నెల్లూరి రామలింగయ్య
నన్నరప్పించి మన్నన గారవించి
యున్నతాసనమున నుంచి పిద్పర్థి

సోమయ దేవ విశుద్ధ స్వభావ
శ్రీమన్మహాదేవ సేవానుభావ
కులగురుండగు పాలకురికి సోమేశుఁ
డెలమిఁ జెప్పిన కృతు లిల వెలయించి
భవదీయ జనకుండు బసవనార్యుండు
సవిశేషభావ దీక్షాబోధఁ జెప్పె
బసవ పురాణంబు పద్యకావ్యముగ
రసికులౌననఁగ మీరలు చేసినారు.

* * * *

ప్రభులింగలీలకుఁ బ్రతి చెప్ప నరిది
యభవు భక్తులస్థితి కది యాలవాలము

* * * *

కలితకర్ణాటక కావ్యంబుగానఁ
దెలియ దెవ్వరికిని దెనుఁగునమీరు
శుద్ధసంవిద్రూప శోభితుండైన
సిద్ధ వీరేశ దేశిక చక్రవర్తి

* * * *

మద్గురుస్వామికి మహిత ధీనిధికి
సద్గతిప్రదునకు సహజ కీర్తనున
కంకితంబుగ ద్విపదాభిరామముగ
శంకరుభక్తులు సంతోష మంద
నానతీయుండు నా కభిమత మనిన
వీనుల విందుగా విని ముదంబంది

* * * *

పతిభక్తియును శివభక్తియు వ్రతము
నతిభక్తి నడపెడు నాతిరువమ్మ
కును మీకు మీపెద్దగురువు ధీనిధికిఁ
జినగురువప్పకు సిద్ధ వీరయకు
మనుతుల్యుఁడైన నమశ్శివాయకును
ఘనసత్త్వ జితహస్తి కాళహస్తికిని

* * * *

హరుపంచముఖములో యనుతనూజులకు
హరుని దీక్ష లొసంగి . . . .

* * * *

నినుఁ గృతార్థునిఁ జేసె నీగురుస్వామి
ననుఁ గృతార్థునిఁ జేయనా గురుస్తుతికి
సమకొల్పితివి నన్ను సద్గురుపుత్ర
రమణీయ గుణధుర్య రామలింగయ్య.

* * * *

అల్లమ ప్రభురాయఁ డతని మాహాత్మ్య
మెల్లఁ జామరు సిర్వదేవు సద్గతులఁ
గన్నడభాషచేఁ గావ్యంబు చేసె
సన్నుత సద్భక్తసభలందు వెలయ
నది తెనింగింతునే నందు నేమైనఁ
గొదువ గల్గినఁ దీర్చుకొనుఁడు సజ్జనులు.

* * * *

కారణపురుషుండు గతకల్మషుండు
వారణాశయ్య పర్వపయతీంద్రుండు
భక్తహితార్థమై ప్రభులింగలీల
యుక్తి యుక్తంబుగా నొనరింపుఁ డేము
చదివి యర్థము చెప్పి సద్భక్తసభల
నది ప్రసిద్ధము చేతు మన ముదమంది

* * * *

ఒడువనయ్యను మహాప్రభులింగలీల
కడఁగితిఁ జెప్ప నాఘనగురుండైన
సిద్ధ వీరేశ్వర శ్రీగురుస్వామి
యుద్ధకథాక్రమం బెట్టిదియనిన

* * * *

తఘుకొత్తఁగా నయ్యె దక్షిణామూర్తి

* * * *

ఆదేవదేవుండె యవనిభక్తులను
నాదరంబునఁ బ్రోవ ననుకంప వొడమి

* * * *

సిద్ధుఁడై యిష్టార్థ సిద్ధుల నొసఁగ
సిద్ధవీరేశుఁడై క్షితిమీఁద నిలిచె

* * * *

పరవాదులగుజైన బౌద్ధచార్వాక
నరకీటకముల కందని మ్రాసిపండు
పరమశివాచార పట్టభద్రులకు
గరిమతోఁ దమగాఁడిఁ గట్టినసురభి
జైనమస్తకశూల సాహసాంకుండు
మానవబిజ్జల మానమర్దనుఁడు
ఇటువంటి గుణముల నేపారుయతికిఁ
బటుభక్తిరతశిష్యపాలనగతికి
సిద్ధవీరేశ్వర శ్రీదేశికునకు
శ్రద్ధతోడుత నమస్కారంబుచేసి
యాకాంక్షతోడఁ జేయఁగఁబూసినట్టి
యీ కథావృత్తాంతమిది యెట్టిదనిన

* * * *

End:

ఇరువదేనవగతి యీ గతిఁ బ్రభువు
చరిత మీశుఁడు గిరిజకు నానతిచ్చె
సదమలపదవేదిచామరసాదిఁ
బదములు వెయినూట పదునాకొ(క)ండింటి
బ్రభులింగలీల నిర్వదియేనుగతుల
నభినవంబుగఁ జెప్పెనది తెనుంగునను
బిడుపర్తిసోమయాభిధుఁడఁ జెప్పితిని
బుడమి భక్తుల కర్థములు తేటపడఁగ
నీకృతిఁ జదివిన నీకృతివిన్న
నీకృతి వ్రాసిన నీప్సితార్థముల
నరశేసిక్కృపనిచ్చు నల్లమ ప్రభువు
ధరణిలో నాచంద్ర తారార్కముగను
పంచభూతవికార పరిహారలీల
పంచాక్షరీమంత్రపత నైకశీల
పంచేంద్రియాతీతభావనపాత్ర
పంచముద్రాంచిత పరిపూర్ణగాత్ర

శ్రీమద్గుణోత్సంగ చిన్మయాపాంగ
రామలింగయ మనోరాజీవభృంగ
శ్రద్ధానుబద్ధశిష్యజనానుషంగ
సిద్ధవిశ్వేశ్వర శ్రీకరులింగ

Colophon:

ఇది పాలకురికిసోమేశ ప్రసాద
విదితాష్టభాషాకవిత్వప్రవీణ
భామిత్రపిడుపర్తి బసవేశపుత్ర
సోమయదేవాఖ్య సుకవీంద్రముఖ్య
ఫణితమైవిలసిల్లు ప్రభులింగలీల
ననుపమంబుగఁ బంచమాశ్వాసమయ్యె ॥

(పి-పి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. ఆదిని 91 కాగితముల మీఁద ఒక్కొక పాద మొక్కొక బంతిగా వ్రాయఁబడినవి. తర్వాత ద్విపద మొక్కొక బంతిగా వ్రాయఁబడెను. అనేక తాళపత్రప్రతుల పాఠములు బంతుల నడుమఁ జేర్పఁబడినవి. విడి కాగితములమీఁదఁగూడఁ గొన్ని పాఠములు వ్రాసి నడుమ నదికింపఁబడినవి. ఈ ప్రతి 1839 వ సం॥ నరసింహాచారి వ్రాసిన ప్రతి ననుసరించి వ్రాయఁబడినదనియు నరసింహాచారి వ్రాసిన ప్రతి యింకొకటిగూడఁగలదనియు దానిలో ననంతరము క్రొత్తగా దొరకిన ప్రతులలోని పాఠములు మాత్రమే చేర్పఁబడిన వనియు బ్రౌను దొరగారు పుస్తకారంభమున వ్రాసిరి.

అల్లమ ప్రభువను శైవాచార్యుని చరిత్రము ప్రధానముగాను నింక నితర శైవాచార్యుల చరిత్రము లనుప్రసక్తములుగాను నిందు వర్ణితము లైనవి. చామరసు అను కన్నడకవి కన్నడభాషలో రచియించిన గ్రంథము ననుసరించి పిడుపర్తి సోమనకవి దీనిని దెలుఁగున ద్విపదగా రచియించెను. కవినిగూర్చి విశేషముల కుదాహృత గ్రంథ భాగములఁ జూచునది.

No. 951. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, paper. Size, 12⅜ × 8⅜ inches. Pages, 354. Lines, 20 in a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. Written on the left side of the pages; on the right side corrections and alterations are noted.

English notes and appendices by C.P. Brown are found at the end of the work.

Complete.

Same work as the above.

The following note in the hand of C. P. Brown is found on the fly-leaf of the MS. :—

"THE

Prabhu Linga Lila.

A new Edition revised, corrected, and illustrated under the directions of Charles Philip Brown,

Madras 1839.

This volume is peculiarly well adapted to the use of those who are beginning the study of Telugu—It was written about A.D. 1600.

The author is greatly venerated as a Teacher or guide of the Zangamas or Dhīra Saivas, a sort of Puritans : who renounce the worship of Vishnu or Krishna, rejecting all the Puranas ; and are in consequence held in abhorrence by the Bramins.

A mystic quietism appears to be the great end of this creed.—

The words interlined in this copy are various readings found in a manuscript lately procured—Oct. 1840."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పు లున్నవి. వ్రాఁత కాగితమున నొక ప్రక్కనే కలదు. వ్రాఁత లేని పుటలందు సంస్కారములు సూచింపఁబడినవి. ఈ శుద్ధప్రతిని తాము 1839 వ సంవత్సరములో వ్రాయించితి మనియును, 1840 వ సంవత్సరము అక్టోబరులో మరొక ప్రతి దొరకుటచే నందలి పాఠ భేదము లిందు బంతుల నడుమఁ జేర్పఁబడినవనియు, నిది 1600 ప్రాంతముల రచింపఁబడి యుండవచ్చుననియు దొరగారు వ్రాసిరి. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

ఈ గ్రంథ విషయసూచిక పుస్తకాంతమం దాంధ్రాంగ్లేయముల లోనిఁ బడియున్నది. తెనుఁగు 34 పుటల గ్రంథము; 179 వ పత్రములో దానియారంభమున్నది. ఆంగ్లేయము 31 పుటల గ్రంథము; 203 వ పత్రములో దానియారంభమున్నది. ఈ రెండిటికిని నడుమ 196 వ పత్రమునందలి టిప్పణిగాక 197 వ పత్రమున నారబ్ధమై యీ గ్రంథ తృతీయాశ్వాసములోని యొక భాగమునకు 6 పుటలు వ్యాపించిన

పద్యాత్మకమగు నాంగ్లేయ భాషాంతరీకరణము వ్రాయఁబడియున్నది. ఈ పద్యములు బ్రౌను దొరగారు వ్రాసియుందురు.

పూర్వమువలె.

No. 952. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, paper. Size, $11\frac{7}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 352. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

The variations in the readings are noted in the margin. English notes by C. P. Brown are also found here and there. It is stated that this edition was prepared in 1839 A.D. by Cilakamarra Narasiṁhācāri at the instance of C. P. Brown. At the end of the MS. there are 38 pages containing the index and analysis of the work, in English language by C. P. Brown.

Complete.

Same work as the above.

In the beginning of the work there are eight eulogistic stanzas in Sanskrit language addressed to god Dakṣiṇāmūrti and attributed to Śaṅkarācāya (?)

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కఁగా నున్నది. తప్పులును గలవు. అకారడకారడ సంస్కారములు, లఘుటిప్పణులుగూడఁ గలవు. కొన్నిచోట్ల బ్రౌను దొరగారి యింగ్లీషు టీక గూడఁగలదు. ఈ ప్రతిని చిలకమర్తి నరసింహాచారి 1839 వ సంవత్సరములో దపు యాజ్ఞానుసారముగా వ్రాసెనని బ్రౌను దొరగారు వ్రాసిరి.

పూర్వమువలె.

ఈ గ్రంథము విషయసూచిక గ్రంథాంతమందు తెనుఁగు, ఇంగ్లీషు భాషలలో వ్రాయఁబడినది. తెనుఁగు 38 పుటలు గలవు. ఇంగ్లీషు 30 పుటలు గలవు. గ్రంథారంభ మందొక పత్రమున దక్షిణామూర్తి స్తుతి శ్లోకములు 8 గలవు.

No. 953. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, paper. Size, $11\frac{3}{8} \times 7$ inches. Pages, 387. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but full of mistakes. The variations in the reading are interlined.

Complete.

Same work as the above.

The following note of C. P. Brown is found on the 1st page of the MS. :—

"The Prabhu Linga Lila.

A Telugu poem useful to beginners in the language.

The present copy contains the various readings found in five manuscripts in my possession.

The author, Piduparti Somaya is believed to have lived about three centuries ago. But there are reasons to believe it still more ancient. For the author names neither Nannaya nor his celebrated assistants—as is customary in modern times. The "Deccan poets" make no mention of this book or its author.

This poet was the pupil of పాలుకురికి సోమనాథ who wrote the ద్విపద బసవ పురాణం and the పండితారాధ్య చరిత్ర ద్విపద and who one would suppose was an ఆరాధ్య Bramin—but Somaya seems to be a Sudra—perhaps a Mudelear—he says his guru was named పండితారాధ్యుడు."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లెక్కువ. పాఠభేదములు బంతులనడుమఁ జేర్పఁబడినవి. అవి కొన్ని వేఱుగా కాగితపుఁదునుకలమీఁద వ్రాయఁబడి నడుమ నడుమ నదికింపఁబడియు నున్నవి. ఈ ప్రతిలో నైదు ప్రతులలోని పాఠభేదము లెక్కింపఁబడినవనియు, 1839 వ సం॥ వ్రాయింపఁబడిన శుద్ధప్రతి కిది మాతృక యనియు బ్రౌను దొరగారు వ్రాసియున్నారు. పుస్తకము పురుగు తినినది. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 954. ప్రభులింగలీల, సటీకము.

PRABHULIṄGALĪLA WITH COMMENTARY.

Substance, paper. Size, $10\frac{3}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 1,133. Lines, 18 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old., Mode of writing, good but contains mistakes.

Complete in two volumes.

Same work as the above, but also contains a commentary.

The following note is found at the end of Vlume II.

"This commentary was completed on 22nd June 1842. C. P. Brown."

(బి-బి.)—

సమగ్రము. రెండు సంపుటములు గలవు. వ్రాంత మంచిది. తప్పులు లేకపోలేదు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఈ వ్యాఖ్యానము 1842 వ సం॥ జూ॥ 22 వ తేది నాంటికి ముగింపంబడినట్లు బ్రౌను దొరగారు వ్రాసిరి.

No. 955. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, paper. Size, $9 \times 7\frac{1}{4}$ inches. Pages, 211. Lines, 22 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 148*a*. The other works herein are Palnāṭivīra caritra 1, Bālunikatha 86, Kommarājuyuddhamu 120.

Complete.

Same work as the above.

(బి-బి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఇందు 1*a*. పల్నాటి వీరచరిత్ర, బాలుని కథ 86*b* డిటో (బాలుని కథ) 120*a* డిటో కొమ్మరాజు యుద్ధము, గలవు.

No. 956. ప్రభులింగలీల.

PRABHULINGALĪLA.

Substance, palm-leaf. Size, $16\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 185. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete, but imperfect.

Same work as the above.

(ఓ-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు, గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దిట్లు గలదు:—

" క్రోధినామ సంవత్సర జ్యేష్ఠ బ ౬ బు॥ ప్రభులింగ లీల కాంజ రామలింగం రావులపట్టిసం ప్రతినున్న క్రమాన వ్రాశ్నిది. ప్రతి నున్న క్రమాన యితని మనమలు యీా వీరమల్లు వ్రాశెను."

No. 957. ప్రభులింగలీల.

PRABHULINGALĪLA.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 128. Lines, 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes and breaks off in some places.

Complete.

Same work as the above.

(ఓ-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము, అక్కడక్కడ చిన్నిచిన్ని గ్రంథపాతములును గలవు.

పూర్వమువోలె.

No. 958. ప్రభులింగలీల.

PRABHULINGALĪLA.

Substance, paper. Size, $10\frac{1}{8} \times 7\frac{1}{4}$ inches. Pages, 132. Lines, 28 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes and breaks off in some places.

Incomplete.
Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి యాఱుగతులు లేవు. వ్రాఁత యొక మాదిరిగా నున్నది. తప్పులున్నవి. శైథిల్య మల్పముగాఁ గలదు. గ్రంథపాతములును అల్పముగాఁ గలవు.

పూర్వమువోలె.

No. 959. ప్రభులింగలీల.

PRABHULINGALĪLA.

Substance, palm-leaf. Size, $17\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 320. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete, but imperfect.
Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే కాని తప్పులెక్కువగా నున్నవి. శైథిల్యమును గ్రంథపాతములును మిక్కిలి యెక్కువగాఁ గలవు.

పూర్వమువోలె.

No. 960. ప్రభులింగలీల.

PRABHULINGALĪLA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8$ inches. Pages, 44. Lines, 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, very good but not free from mistakes.

Incomplete.
Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి తృతీయగతిలోఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁత చక్కనిది. తప్పులును గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 961. ప్రభులింగలీల.

PRABHULIṄGALĪLA.

Substance, palm leaf. Size, $14\frac{1}{4} \times 1\frac{5}{8}$ inches. Pages, 255. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in five Āśvāsas.

Same work as the above.

Date of transcription—Monday, the 2nd day of the dark fortnight of the lunar month Kārttika in the year Raudrin. Name of the scribe—Hanumayya who copied for Ayyanna.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చకటినిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు నల్పముగాఁ గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దిట్లుగలదు :—

" రౌద్రి సంవత్సర కార్త్తిక బ ౨ సో॥ వరుట యీాడరపిల్లి హానుమయ్య గమ్మశి అయ్యన్నకు . . . . వ్రాశియిచ్చెను ॥ "

No. 962. ప్రభులింగలీల, సటీకము.

PRABHULIṄGALĪLA WITH COMMENTARY.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8$ inches. Pages, 650. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes. The variations in reading are interlined here and there.

Same work as that described under No. 954 ante and also contains a commentary by Vīrabhadrayya which was written at the instance of C. P. Brown.

Completed on 19th July 1842.

Beginning:

ద్వి॥ శ్రీవీరశైవ ప్రసిద్ధ సిద్ధాంత.

టీ॥ శ్రీ సంపత్కరమైన । వీర । వికల్పరహితమైన । శైవ । శివ సంబంధమైన మతమందలి । ప్రసిద్ధ । మిక్కిలి రూఢమైనటువంటి । సిద్ధాంత । నిర్ణయించబడిన దాన్ని ఆశాస్త్రిమును ॥

ద్వి॥ కోవిద శ్రీపాలకురికి సోమేశ.

టీ॥ కోవిద। తెలిసినటువంటివన్ను। శ్రీ। శోభాయుక్తమైనటువం టి। పాలకురికి। పాలకురికి అనే గ్రామమందలి నివాసము చేయుచు న్నటువంటి। సోమేశ। సోమేశ్వరుడనే పేరుగలవాడా॥

End :

ద్వి॥ ని (ఇ) రువద్దేనవగతి యీగతిప్ర(ద్ర)భువు.

టీ॥ యిరువదేనువగతి। యిరువై అయిదోగతి। యీగతి। ప్రభువు చరితము। అల్లమ చరితము।

ద్వి॥ చరితమీశుఁడు గిరిజకునానతిచ్చె.

టీ॥ యీశుడు। శివుడు। గిరిజకును। పార్వతికిని। ఆనతిచ్చె। పలెకెను॥

Colophon :

సామాది వేదాది సామరస్యాది
సదమలపదవేది చామరసాదిఁ
పదములు వెయినూట పదనాలుగొండింటఁ
ప్రభులింగలీల యిర్వదియేనుగతుల
నభినవంబుగఁజెప్పినది తెనుంగునను
బిడుపర్తి సోమయాభిధుఁడఁ జెప్పితిని
బుడమి భక్తుల కర్ణములు తేటపడఁగ

*　　*　　*　　*

ఫణితమైవిలసిల్లు ప్రభులింగలీల
ననుపమంబుగఁ బంచమాశ్వాసమయ్యె॥

"This commentary was completed 10th July 1842. This copy was completed 19th July 1842." The above notes in pencil appear at the close of the work. In the original of this copy the commentary is said to have been completed on 22nd June 1842.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చకకనిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. అకకడకకడ సంస్కారములు వ్రాయఁబడినవి.

ఇది 1842 జూలై 19 తేదికి ముగిసినదట.

ఇది నె 954 రున వర్ణితమైనదే. కాని యిందు బ్రౌను దొర గారు వీరభద్రయ్యయను వారిచే వ్రాయించిన టీకయుఁగలదు.

No. **963**. బసవచరిత్ర.

BASAVACARITRA.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 366. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete and imperfect.

Same work as that described under R. No. 556 of the Triennial Catalogue of Telugu MSS., Vol. III, Part III. The author Baccu Siddha Kavi was initiated into the Śaiva religion by Śirupūri Virasaṅgaya and so this work has been dedicated to the above mentioned Virasaṅgaya. For other particulars see the extracts given under R. No. 556. Date of transcription—10th day of the bright fortnight of the lunar month Vaiśākha in the year Śrīmukha. Name of the scribe—Ciṭṭaliṅgaya.

(వి-వి.)—

సమగ్రము. కాని గ్రంథపాతము లమితముగా నుండుటచేతఁ జెక్కు పట్టులు లోపించినవి. ఉన్న యాకులును మిక్కిలి శిథిలములు. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి.

ఇది వీరశైవ మత ప్రవర్తకుఁడయిన బసవేశ్వరుని మాహాత్మ్యమును వర్ణించు గ్రంథము. ఇతర భక్తుల కథలు నిందుఁగలవు. ఇది పాల్కురికి సోమనాథుని బసవపురాణమును బోలినదే. అందలి విషయములు గాక మఱికొన్ని విషయములుగూడఁ జెప్పుటచేఁ గాఁబోలును దీనికి మఱి బసవపురాణమని పేరయ్యెను.

ఇది ఆర్. నె 556 రున వర్ణితమైన గ్రంథమే. విశేషవిషయము లక్కడ చూచునది.

గ్రంథాంతమున నీ వ్రాఁతగలదు :—

"శ్రీముఖనామసంవత్సర వైశాఖ శుద్ధ ౧౦ శేసరకు తాళ భక్తుని శక్కయకు బొల్లా . . . జా చిట్టయలింగ వ్రాశియిచ్చెను."

No. **964.** బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, paper. Size, $12 \times 7\frac{1}{2}$ inches. Pages, 614. Lines, 21 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as that described under R. No. 156 of the Triennial Catalogue of Telugu MSS., Vol. II. By Pālkuriki Sōmanātha.

For other particulars see the extracts given below.

At the end of the work there are 122 pages which contain the narration of the story in prose followed by 161 pages containing the English rendering of the same by C. P. Brown.

Beginning:

ద్విపద॥ శ్రీగురుదేవు నంచితగుణోత్తంసు
యోగీంద్రహృదయ పయోజాత హంసు

* * * *

మన్మనోరమ్ము నిర్మలభావగమ్ముఁ
జిన్మయుసౌమ్ము భజించి కీర్తించి
యుల్లమున మదీయ వల్లభుఁ జెన్న
మల్లికార్జునదేవుఁ బల్లఁగా నిలిపి

* * * *

బసవచరిత్ర యివ్వసుమతిలోనఁ
బసరింతుఁ దత్కథాప్రౌఢి యెట్లనిన

* * * *

సకలతీర్థములకు జనయిత్రి యగుచుఁ
బ్రకటింప నొప్పు శ్రీపర్వతేంద్రంబు
ఉర్విఁ దత్పర్వత సార్వభౌమునకుఁ
బూర్వవక్త్రాంక విస్ఫురణఁ దొలఁగడ
నొలసి కుమార శైలోత్తంసులీలఁ
దిలకించి పెంపారుఁ ద్రిపురాంతకంబు
తత్త్రిపురాంతకస్థాన వాస్తవ్యుఁ
డై త్రిపురాంతకుం డభినుతిఁ బేర్చు

* * * *

విలసితపరమసంవిత్సుఖాంభోధి
నలిఁ గరస్థలి సోమనాథయ్యగారు
బసవనికారుణ్య రససుధావార్ధి
నసదృశలీల నోలాడుచు నిత్య
నియమవ్రతాధికనిరుపమనిష్ఠ
క్రియగొనఁ దత్త్వ నిర్ణయముసంధిల్ల

నతులితగోష్ఠీ సుఖాస్థితిఁ బేర్చు
మతి నియమంబుల మల్లినాథుఁడును

* * * *

అసలారఁగాఁ గుమారాద్రికిం ధూర్పు
దెసనుసోపానము ల్దీర్చి పాల్పారు
మహితసద్భక్తి సమంచితవృత్తి
మహిఁజను రెంటాల మల్లినాథుఁడును

* * * *

ఒక్కనాఁడొక పువ్వు దక్కువర్యైన
గ్రక్కునఁ దననేత్ర కమలమర్పించి
భవునిచే నసదృశాంబకము ద్దైవడసి
ధ్రువకీర్తిఁ బేరొక్కన్న దోచమాంబయును
ధీరుండు మొన్నయ దేవయోగీశు
కూరిమిశిష్యుండు నారయాంకునకుఁ
బుత్రుండు పరమపవిత్రుండు విమల
గాత్రాంచితుఁడు నీలకంఠాగ్రజుండు
జగదభినుతుఁడు ప్రసాదావధాని
నిగమార్థవేత్త గోడగి త్రిపురారి
లోనుగా సకలభక్తానీక మెలమి
మానితభక్తి సామ్రాజ్య సంపదల
జిలిబిలివోవంగఁ జిరతరమహిమ
నలరారుచుండంగ నందొక్కనాఁడు

* * * *

అసదృశంబైయొప్పు బసవపురాణ
మెసకంబుతోఁ జెప్ప నిష్టమయ్యెడిని
వరకథాసూత్రంబు వెర వెఱఁగించి
చరితార్థుఁ జేయరే కరుణతో ననుచు
సన్నుతిసేయుచు సత్ప్రహత్వమున
విన్నవించుడు భక్తవితతి హర్షించి

* * * *

బసవపురాణంబుఁ బచరించుశక్తి
నసలార నొసఁగితి మట్లుగావునను

రచియింపు బసవపురాణంబు నీవు
అచలితభక్తహితార్థంబుగాఁగ
నావుడు భక్తజనావలియాజ్ఞ
ఠావిరిఁ దలమోచి వర్ణింతుఁగవిత
పాటింపఁదగిన కర్ణాటభూమికిని
గోటీరమై యొప్పు గొబ్బూరనంగ
నాయగ్రహార మహాజనోత్తముని
కాయపూజితపాద కమలద్వయుండు

*　　　*　　　*　　　*

అనివినుతింపఁగ నాశ్చర్యమహిమ
మనుచుండుమండెంగమాది రాజనఁగ
నా మహాత్మునిసముద్యత్కృపాపూరి
తామృతహస్త కృతావతారుండు

*　　　*　　　*　　　*

గురుపరతంత్రుండు గొబ్బూరి విభుఁడు
పరమశివాచార పథవర్తనుండు
లింగైక్యనిష్ఠావిలీన మానసుఁడు
సంగనామాత్యుండు జగదుపకారి
యనియిట్లు భక్తసభాభ్యంతరాళ
మున నిన్నుఁజెప్పంగ విని లసత్ప్రీతి

*　　　*　　　*　　　*

అచలితప్రీతి మా కనుగులంబనియు
రచియింతు బసవపురాణసత్కవిత
నవధానవంతుఁడవై నెమ్మి వినుము
సవిశేషభక్తిమై సంగనామాత్య

*　　　*　　　*　　　*

భ్రాజిష్ణుఁడగు విష్ణురామిదేవుండుఁ
దేజిష్ణువగు శ్రియాదేవియమ్మయును
గారవింపఁగ నొప్పుగాదిలిసుతుఁడ
వీరమాహేశ్వరాచారవ్రతుండ

ఖ్యాతసద్భక్తిమైఁ గల గంటగూరి
పోతిదేవుని పదాంబుజ షట్పదుండ
సత్కృత్యుఁడగు కరస్థలముని శ్వేశు
ప్రకట వరప్రసాద కవిత్వయుతుఁ(డ)
వడుగామ రామేశువర శిష్యుఁడనఁగ
బడుచెన్నరాముని ప్రాణసఖురిడ

* * * *

నలిఁబాల్కురికి సోమనాథుఁ డనంగ
వెలసినవాఁడ నిర్మలచరిత్రుండ

* * * *

చర్చింపఁగా సర్వ సామాన్యమగుటఁ
గూర్చెద ద్విపదలుకోర్కి దైవాఱ

* * * *

అల్పాక్షరముల ననల్పార్థరచన
కల్పించుటయెకడా కవివివేకంబు

* * * *

ఆతత బసవపురాతనభక్త
గీతార్థసమితి యె మాతృకగాఁగఁ
బూరితంబైయొప్పు పూసలలోని
దారంబుక్రియఁ బురాతనభక్తవితతి
చరితలలోపల సంధిల్లు బసవ
చరిత మేవర్ణింతు సత్కృతియనఁగ

* * * *

భవనిర్మితంబైన పత్రపుష్పములు
భవునకుఁ దగ సమర్పణసేయునట్లు
గాక కీర్తింతు నాఁగా నాతరంబె
ప్రాకటంబుగభక్తి(క్త ?) బండారిచరిత
మైనను భక్తహితార్థంబుగాఁగ
నానేర్పు భంగి వర్ణనసేయువాఁడ

* * * *

శ్రీకీర్తి నంచితాంచిత వీరభక్తి
సాకార వినమితామాత్యసంగాఖ్య

End:

బసవపురాణంబుఁ బాటించి వినిన
నెసఁగ నెప్పుడుఁ గల్గు నీప్సితార్థములు
బసవపురాణంబు భక్తి వ్రాయించి
వసతిగాఁ జదివెడి వారల కెల్ల
దురితము లాపదల్ ద్రోహములెల్ల
హరియించు నెంతయు హరుకృపం జేసి
యీపురాణం బెవ్వరేఁ దమయింట
నేపార నిడుకొన్న నిహపరసిద్ధి

*   *   *   *

శరణోపకార బసవపురాణార్థ
సరససమంచిత సత్యవాగ్జాల
గొబ్బూరిమాదణ్ణ కూరిమిశిష్య
గొబ్బూరి సంగ సద్గుణ సముత్తుంగ ॥

Colophon:

ఇది యసంఖ్యాత మాహేశ్వరదివ్య
పదపద్మసౌరభ భ్రమరాయమాణ
జంగమలింగ ప్రసాదోపభోగ
సంగత సుఖసుధాశరధినిమగ్న
సుకృతాత్మ పాల్కురికి సోమనాథార్య
సుకవిప్రణీతమై శోభిల్లి తనరి
చరలింగ ఘనకరస్థలి విశ్వనాథ
వరకృపాంచితకవిత్వస్ఫూర్తిఁ బేర్చి
చను బసవపురాణ మను కథయందు
ననుపమంబగు సప్తమాశ్వాస మయ్యె

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. ఇది చిత్తుప్రతులనుజూచి వ్రాయఁబడిన సాఫు ప్రతి. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

వీరశైవమతప్రతిష్ఠాపకుఁ డగు బసవేశ్వరునిచరిత్ర మీ యేడాశ్వాసముల ద్విపద గ్రంథమున వర్ణింపఁబడినది. అనుప్రసక్తముగా

నిం దింక ననేకశివభక్తుల యుపాఖ్యానములు వర్ణితము లయ్యెను. పాల్కురికి సోమనాథుఁ డీగ్రంథమును రచియించెను. పండితారాధ్య చరిత్రాదు లీతని యితర గ్రంథములు. విశేష విషయముల కుదాహృత గ్రంథభాగములఁ జూచునది.

గ్రంథాంతమున 308 పత్రమునుండి గ్రంథము విషయసూచిక తెల్గు వచనమున వ్రాయఁబడియున్నది. ఇది 122 పుటల గ్రంథము.

దీని తరువాత దీనికి బ్రౌనుదొరగారు చేసిన యింగ్లీషు తర్జిమా బ్రౌనుదొరగారి స్వహస్తాక్షరితో వ్రాయఁబడినది. ఈ తర్జిమా 374 పత్రమునుండి 161 పుటలు గలదు.

No. 965. బసవపురాణము.

BASAVAPURĀNAMU.

Substance, paper. Size, 13½ × 9¼ inches. Pages, 184. Lines, 22 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, not bad but full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. కడపటి రెండాశ్వాసములును గలవు. అందును షష్ఠాశ్వాసారంభమందును గొంత గ్రంథభాగము లేదు. వ్రాఁత లేని వైపులం దధిక పాఠములు చేర్పఁబడినవి. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి.

పూర్వమువోలె.

No. 966. బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 54. Lines, 7 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

ఆద్యంతములు లేని కొంత భాగము మాత్రముగలదు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 967. బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 353. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription—Monday, the 11th day of the dark fortnight of the lunar month Puṣya in the year Sarvajit. Name of the scribe—Śrīśailam.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథ పాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున నీవ్రాంతగలదు :—

"సర్వజితునామ సంహ్వత్సర పుష్యబ ౧౧ సోమవారం గోలిశ్రీశైలం స్వహస్తంగా వ్రాసుకున్న బసవపురాణం."

No. 968. బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{3}{4}$ inches. Pages, 627. Lines, 21 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

The following note by C. P. Brown is found at the beginnig of the work :—

"The Basava Puranam in Dwipada.

New Edition—revised and corrected 1840—

with a summary of the Contents written in Telugu and in English."

At the end of the English summary the following note is found :—
"Translated by C. P. Brown—7th November 1839."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మిక్కిలి చక్కఁగానున్నదిగాని, యంత నిర్దుష్టముగాదు. మూల ప్రతి లేఖనము 1839 వ సం॥ అక్టోబరు 5 వ తేది యాప్రాంతముల ముగిసినట్లున్నది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఈ మూలము ముగిసిన తరువాత 315 వ పత్రము మొదటి వైపున నారంభించి గ్రంథ విషయసూచిక యాంధ్రమున వ్రాయఁబడియున్నది ; ఇది 134 పుటల గ్రంథము.

దీనితరువాత దీనికి బ్రౌనుదొరగారు చేసిన యాంగ్లేయ భాషాంతరీకరణము వ్రాయఁబడియున్నది. ఈ భాషాంతరీకరణము 391 వ పత్రము మొదటి వైపున నుండి 160 పుటలు వ్యాపించియున్నది. ఇది 1839 వ సం॥ నవంబరు నెల 7 వ తేది నాటికిది సమాప్తమైనట్లు వ్రాయఁబడియున్నదిగాని యీ తిథి మాతృకకు సంబంధించినదేకాని దీనిదికాదు; మాతృకానుసారమిందు వ్రాయఁబడియున్నది.

No. **969.** బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 9\frac{3}{4}$ inches. Pages, 627. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes. The variations in reading are noted in the margin.

Complete.

Same work as the above.

The following note by C. P. Brown is found at the beginning of the work :—

"The Basava Puranam
or
Collection of Legends
in honor of Basava, the Founder of the Vira Saiva Creed
professed by the Jangams.

A new Edition prepared under the directions of C. P. Brown 1840.

To which is subjoined an English summary of the contents. Vide Essay on the Jangam Literature in the Madras Journal for 1840."

At the end of the text the following note is found :

"This Edition was completed and the fair copy made at Madras 30th September 1839."

At the end of the MS. the date of the MS. is given thus :—

"Translated by C. P. Brown 7th November 1839."

(వి-వి.)—

సమగ్రము. మాతృకలోని పాఠభేదములలో నిర్దుష్టములగు యెంచఁబడినవి మాత్రమిందు గ్రహింపఁబడినవి. ఇందును అనేక సంస్కారము లక్కడక్కడఁ జేయఁబడియున్నవి. ప్రతి పుట పార్శ్వమందును ఆయా పుటలయందలి విషయము సంగ్రహముగా నాంధ్రముననే వ్రాయఁబడియున్నది. వ్రాఁత చక్కఁగా నున్నది. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఈ మూలము ముగిసిన తరువాత 319 పత్రము మొదటి వైపున నారంభించి గ్రంథ విషయసూచిక యాంధ్రమున వ్రాయఁబడియున్నది. ఇది 126 పుటల గ్రంథము. మూలప్రతి పుట పార్శ్వములందలి విషయ సూచికయే దీనికి మూలముగానున్నది.

దీనితరువాత దీనికి బ్రౌనుదొరగారు చేసిన యింగ్లీషు తర్జిమా వ్రాయఁబడియున్నది. ఈ భాషాంతరీకరణము 393 వ పత్రము మొదటి వైపుననుండి 142 పుటలు వ్యాపించియున్నది. ఇది 1839 వ సం॥ నవంబరు 7 వ తేది నాటికి సమాప్తమైనదఁట.

No. 970. బసవపురాణము.

BASAVAPURĀṆAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 7\frac{5}{8}$ inches. Pages, 306. Lines, 16 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but contains a few mistakes. The variations in reading are interlined.

Complete.

Same work as the above.

The following note by C. P. Brown appears on the fly-leaf of the MS. :—

"The Basava Puranam
in Telugu—Dwipada Metre.

వలనొప్పమించు గీర్వాణపురాణ
మెవడ రచియించి తంధ్రభాషణను
రసిక డింభక నగరావళిపేర
న సమానసీతి విఖ్యాతుల పేర

•　　　＊　　　＊　　　•

శంకరపాదాబ్జ సేవకు పేర
నంకితం బొనరించి తనఘులు మెచ్చ
నిది పుణ్యకథ మర్త్యు లెవ్వరు వినినఁ
జదివిన వ్రాసినఁ జారుసంపదల
నలరుచుఁ బుత్రపౌత్రాభివృద్ధిగను
వెలయుదు రెప్పుడు విశ్వంబులోన . . . .

No. **1012.** శివరహస్యఖండము.

ŚIVARAHASYAKHAṆḌAMU.

Substance, paper. Size, 12¾ × 8 inches. Pages, 893. Lines, 20 in a page. Character, Telugu. Condition, fair. Appearance, very old. Mode of writing, good but full of mistakes. Breaks off in many places.

Incomplete.

Similar to the work described under Nos. 322 and 323 *ante*; by Aubaḷakavi, son of Siddhana.]

Beginning:

శ్రీమించు కాంచీపురి ప్రదేశమునఁ
బ్రేమదైవాజివారిజ సంభవుండు

•　　　＊　　　＊　　　•

మునులార మీతపంబున కర్హమైన
వనము నైమిశ మని వలనుగాఁ దెలుప

* * * *

అందువారలు సహస్రాబ్ద సంజ్ఞకముఁ
జెందిన యజ్ఞంబు సేయుచున్నంత
వ్యాసశిష్యుఁడు సూతుఁడను తపోధనుఁడు
ఘనత నాయజ్ఞంబు గనుఁగొనుమమత

* * * *

. . . తదాశ్రమ వాసమాని
వరభాగ్య మనయజ్ఞవాటికఁ జేర

* * * *

తగుప్రేమ గుహుచరిత్రము సమస్తంబు
నెఱిఁదెల్పిమమ్ము ధన్యులఁజేయుము

* * * *

అని విన్నవించిన నాశౌనకాది
మునులకు సూతుఁడింపుగనిట్టులనియె.

* * * *

. . సప్తకాండల కాధారమగుచుఁ
దనరినయట్టి స్కాందపురాణమందు
మునుపు వేద వ్యాసమునివరుచేత
గుహుచరిత్రమును దగ్గురువిక్రమములు
విహితవైఖరులచే వివరింపఁబడియె
నది మీకుఁదెలిపెద నతి వేడ్కననుచు
సదయుఁడైరో(రా !)మహర్షణి యిట్టులనియె.

End :

మోదంబుతో నంత ముచికుందు ననిచి
యాదరమున గుహుఁ డఖిలలోకములు
పాలించె నంచును బరమసంతోష
శీలుఁడై సూతుండు చెప్పెనటంచు
మునులంద రానందమునఁ జెందిరంత.

Colophon :

అని జానకీహృదయాధీశ పాద
వనజమరంద సేవనవరభృంగ
మగువింటిసిద్ధన యాత్మసంభవుఁడు
సుగుణాఢ్యుఁడౌబళసుకవి శేఖరుఁడు
నైమిశారణ్య పుణ్యస్థలిమునుల
తో ముదంబునను సూతుఁడు చెప్పినట్టి
స్కాందపురాణశంకర సంహిత నెడు
అందును శివరహస్యాఖ్యఖండమున
దేవకాండముఁ జెప్పె ధీయుక్తిచేత
భావించిబుధజనుల్ప్రస్తుతి సేయ.

* * * *

ఎందాఁక గుహుకీర్తి యొసఁగుచునుండు
నందాఁక నీకథ యవనిఁ బెంపొందు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లెక్కువ గాఁగలవు. గ్రంథపాఠము లధికముగాఁగలవు. సంభవాసుర వీర మాహేంద్ర యుద్ధదేవ కాండములు గలవు. అందును గొన్నింటి కాద్యంతములు లేవు. కృత్యవతరణిక లేదు.

స్కాంద పురాణమందలి శివరహస్య ఖండమున కిది తెలుఁగుచేఁత. వింటిసిద్ధన కుమారుఁడగు నౌబళ కవి దీనికిఁ గర్త. డి 322, 323 నెం. వర్ణితములగు గ్రంథములకును దీనికిని రచనమున మాత్రమే భేదము.

No. 1013. శ్రీభాగవతము.

ŚRĪBHĀGAVATAMU.

Substance, paper. Size, $13\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 322. Lines, 22. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, bad, contains mistakes and breaks off in some places.

Contains the Skandhas 1—6 only.

A poem in the Dvipada metre describing the story of the Śrībhāgavata. The authoress Vēṅgamāmba of Tarigoṇḍa belonged to the Nandavarīka sect of Telugu Brāhmaṇas and was the daughter of

Krṣṇārya and Maṅgamāmba of Vasiṣṭhagōtra. She was a disciple of Subrahmaṇyaguru. It is stated at the end of the work that she wrote this work after praying the feet of one Vēṅkaṭācalapati, son of Timmayya of Śrīvatsagōtra. It is presumed that she became a widow in her girlhood and the abovementioned Vēṅkaṭācalapati was her husband. Prior to this work, she has written (1) Narasiṁhaśatakamu, (2) Narasiṁhavilāsamu, (3) Śivanāṭakamu, (4) Rājayōgasāramu (Dvipada), (5) Krṣṇanāṭakamu, (6) Pārijātāpaharaṇamu, (7) Ramāpariṇayamu, (8) Ceñcunāṭakamu, (9) Rukmiṇīnāṭakamu and (10) Gōpikānāṭakamu For other particulars see the Telugu extracts given below.

Beginning :

శ్రీ గణపతిని శ్రీ క్షేత్రపాలకుని
బాగొప్ప . . .
. . . (నంద) వరకులంబిలను
సారంబుగాఁ బ్రోచు చౌడాంబదలఁచి
వరుససూర్యాది నవగ్రహంబులకు

* * * *

నాయిష్టదైవమైనన్ను సంతతముఁ
బాయకున్నటువంటి పట్టాభిరాము
విగ్రహంబాత్మలో వీక్షించివిద్య
కగ్రేసరుండైన హాయముఖుఁ బొగడి

* * * *

తరిగొండ పురధాముఁదారకనాము
నాది నారాయణు నాత్మయందుంచి

* * * *

పరిపూర్ణ నిర్గుణ బ్రహ్మమైనిలిచి
ధరణిపైఁ బండితోత్తముఁడన వెలసి
వరకృపతోడ మద్వరదుఁడైనన్నుఁ
బాలించుచున్న సుబ్రహ్మణ్యగురుని
శ్రీలలితాంఘ్రి రాజీవయుగ్మమును
హృదయ పద్మంబునం దిరవుగానుంచి
ముదము దీపింప స న్మోక్షచింతనము
చేయఁగ భూసుర శ్రేష్ఠునిమాడ్కి
నాయంబుజోదరుఁ దాదరంబెసఁగ

ఘనతరంబైనభా గవతంబునందు
మొనసినతత్వార్థములను పామరులు
తెలియ లే రటుగాన తేటగాఁ దత్వ
ముల నెల్ల సంక్షేపముగ రచియించి
హరిపరాక్రమములు హరివిహారములు
హరియవతారముల్ హరిమహాత్వంబు
పొలుపొంద విస్తరింపుము నీవటంచు
పలికినంతన(నంద న) నిట్టి భాగ్యంబు నాకు
కలిగించు మనుచు వెంకటగిరీశ్వరుని
తలఁపగాతటికొండ ధాముఁడైయతఁడు
నీలాభ్రవర్ణుఁడై నిరుపమహేమ
చేలుఁడైమోముపై చిరునవ్వు మెఱయ
కరుణాకటాక్షవీక్షణముదీపింప
సరసుఁడైమధ్యాహ్న సమయంబునందు
చిన్నికృష్ణునిరీతి చెంతకువచ్చిఁ
పన్నుగాఁదెచ్చిశ్రీ భాగవతంబు
నన్నుచేకొమ్మని నాచేతికిచ్చి
సన్నసైఁగలనిది సారంబుగాను

* * * *

నాచిన్ననాఁట నోనామాలనైన
నాచార్యులెవరునా కానతీలేదు
ఇఁక నేమిచెప్పుదు నెట్టులోవాణి
నకలంకుఁడైజిహ్వ యందుంచెగురుఁడు
అటుగాననారసింహాంకిత శతక
మటమీఁదనారసింహ విలాసకథయు
నటశివనాటకం బదియునుగాక
నటరాజయోగసా రాఖ్యమౌద్విపద
నటకృష్ణనాటకం బదియును గాక
యటపారిజాతా పహరణసత్కృతియు
నటరమాపరిణయంబను పెండ్లిపాట
యటచెంచునాటకం బనునొక్కకథయు
మఱియును శ్రీకృష్ణమంజరి యవల

నిరుపమ శ్రీరుక్మిణీ నాటకంబు
కర మొప్పు నలగోపికానాటకంబు
విరచించి భక్తితో వేంకటశైల
వరమందుఁ దరిగొండ వాసుఁడైనన్ను

* * * *

సరసవిజ్ఞాన లక్ష్యమునిచ్చినట్టి
శ్రీనివాసస్వామి శ్రీ పాదములకు
పూనియర్పించితిప్పుడు సంతసమున
ఫలితార్థమైన శ్రీ భాగవతంబు

* * * *

జగతినీయమరుల జన్మప్రకార
మగణితభక్తితో ననవరతంబు

End:

వినునట్టివారు వివేకులై ముక్తి
ననఘులై పొందుదు రని శుకయోగి
చిరకృపతోఁ బరీక్షితునకు వేడ
నరుదుగా నెఱిఁగించె ననుచు సూతుండు
సంతోష మొదవగ శౌనకాదులకు
వింతగాఁ జెప్పె నీవృత్తాంత మెల్ల
నని యిట్లు శేషాచలాధీశుఁ డగుచు
తను నేలు తఱిగొండ ధాముని పేర
ధరపైని వెలయు నందవరాన్వయుండు
గురుతర సువసిష్ఠ గోత్రసంభవుఁడు
కానాలివంశసాగర హిమాంశుండు
నైన కృష్ణార్యున కతిభక్తితోడ
నంగనయగు మంగమాంబగర్భమున
సంగతి కృష్ణుండు సైదోడుగాగ
వెంగమాంబిక ప్రభవించి లింగాంగ
భంగంబు కొఱకు సుబ్రహ్మణ్యగురుని
చరణాబ్జయుగళి హృజ్జలజమందుంచి
యరసి పూజించి త దనుమతి వడిసి
వరుస గానుం జేటి వంశభూషణుఁడు

గురుతర శ్రీవత్స గోత్రసంభవుఁడు
ఘనుఁడైన తిమ్మయాగ్రణిపుత్త్రుఁడనఁగ
జనులెన్ను వేంకటాచలపతి పాద
వనజయుగ్మంబు భావంబునందుంచి
యనుపమంబైన మోక్షాసక్తితోడ
వలనొప్ప శ్రీభాగవతమునందొనర
నిలను షష్ఠస్కంధ మిరవుగా ద్విపద
గావిరచించి వేంకటగిరీశ్వరుని
పావనశ్రీపాద పంకజంబులకు
శరణని మ్రొక్కి సజ్జనులు మోదింప
వరమభక్తిని సమర్పణముగావించె
నిది వేదసారార్థ మిది సుఖప్రదము
నిది మోక్షదాయక మిరవైన భక్తి
నిది వ్రాయువారలు నెల్లకాలంబు
చదువుచుండెడివారు సారజ్ఞులగుచు
విదితార్థసూక్తులు వినుచున్నవారు
సదమలచిత్తులై శాంతివహించిఁ
యనఘులై సౌఖ్యంబు లనుభవింపుచును
ఘనయోగయుక్తులై గాంతురు ముక్తి
కులగిరు లెందాక కొమరొప్పఁ జంద్ర
జలజాప్తు లెందాక సంచరింపుదురు
వననిధు లెందాక వర్ధిల్లుచుండు
ఘనదీశు లెందాక కరమొప్పుచుండు
నందాక నీకృతి యతిరమ్యమగుచు
నందనందనున కానందంబుగాన
అరుదుగాఁ దరిగొండ హరియైన శేష
ధరణీధ రేశ్వరు దయచేతఁ దనరి
పసమీఱ మత్పుణ్య ఫలసాలమగుచు
వసుధాతలంబున వర్ధిల్లుఁగాత ॥

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి యాఱు స్కంధములు మాత్ర మిందు గలవు. వ్రాఁత రెండు మూఁడు తెఱఁగులది. మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. కొద్దిగా గ్రంథపాతములు గలవు.

శ్రీవిష్ణు భాగవత మహాపురాణమునకిది ద్విపదరూపమగు తెలుఁగు సేఁత. నందవరీక బ్రాహ్మణియగు తరిగొండ వెంగమాంబ దీనికిఁ గర్త్రి. వసిష్ఠగోత్రుఁడు, కానాలవంశ్యుఁడు, నగు కృష్ణార్యునకీమెకుమార్తె. ఈమె తల్లిపేరు మంగమాంబ. సుబ్రహ్మణ్యగురున కీమె శిష్యురాలు. శ్రీవత్సగోత్రుఁడును, ముంజేటివంశ్యుఁడును, నగు తిమ్మయకుఁ గుమారుఁడయిన వెంకటాచలపతి పాదములను భావమున నుంచుకొని తానీ గ్రంథము రచించినట్లీమె గ్రంథాంతమునఁ జెప్పుకొన్నది. బాల్యముననే యీమెకు వైధవ్యముగల్గెనని ప్రతీతి. మీఁదఁ బేర్కొనఁబడిన వెంకటాచలపతి చిన్ననాఁడే చనిపోయిన పెనిమిటి యేమో! ఈమె యీగ్రంథ రచనకుఁ బూర్వము, నరసింహ శతకము, నరసింహ విలాసము, శివనాటకము, రాజయోగసార ద్విపద, కృష్ణనాటకము, పారిజాతాపహరణము, రమాపరిణయ మను పెండ్లిపాట, చెంచునాటకము, శ్రీకృష్ణమంజరి, రుక్మిణీనాటకము, గోపికానాటకము, నను కృతుల రచించినట్లిందుఁ బేర్కొనెను. అందులో రాజయోగసార మిక్కడ ఆర్ నె 31 రున వర్ణితమైనది ఈ భాగవతరచనానంతరమునుగాఁ బోలు నీమె, వేంకటాచలమాహాత్మ్యము, వాసిష్ఠరామాయణము, నను కృతులఁగూడ రచియించెను. ఈ గ్రంథము వేంకటాచల శ్రీనివాసస్వామికి సమర్పితము.

విష్ణుభాగవతము నీమెగాక, యీమెకంటెఁ బ్రాచనులు, దోనేరి కోనేరి నాథుఁడు, తేకుమళ్ల రంగశాయి, యను కవులుగూడఁ ద్విపదరచనతోఁ దెలిఁగించిరి. ఆర్ నె 637 రు రంగశాయి కృతియు డి॥ నె 972 రు కోనేరినాథుని కృతియు వర్ణితములయినవి.

No. 1014. శ్రీనివాసవిలాససేవధి.

ŚRĪNIVĀSAVILĀSASĒVADHI.

Substance, paper. Size, 12¼ × 8½ inches. Pages, 463. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete but imperfect. Mr. C. P. Brown's English notes on lose sheets are found here and there.

A poem in the Dvipada metre in six chapters describing the sanctity of the mountain at Tirupati and the greatness of God Śrīnivāsa orswhipped therein. It is stated that this work has been written after

going through the Vēṅkaṭācalamāhātmya contained in the Vāraha, Vāmana Brahmāṇḍa, Pādma, Gāruḍa, Skānda, Mārkaṇḍēya and other purāṇas The author Śrēṣṭhalūri Vēṅkaṭārya was the son of Kṛṣṇayārya and Lakṣmi of Bhāradvājagōtra and was a pupil of Appalācārya of Vādhūla family. The work is dedicated to God Śrīnivāsa. It is stat ed that the author knew eight languages and composed works in Sanskrit, Prākṛta, Tamil and Telugu languages and used to perform Aṣṭāvadhāna.

Beginning:

శ్రీకాంతకిరవుగాఁ జెలఁగు పేరురము
వైకుంఠ మిదె యంచు వంచినకరము
మలసి నిగ్గులుగులుకు మకరకుండలము
లలరుకౌస్తుభశోభిహారమండలము
కంతుసంకునకు నగ్గలమైనగళము
వింతదర్పణము నవ్వెడు గండతలము
కరుణఁ జిలుకు వెడంద కన్నులతీవి
చిఱునవ్వు తేటన్మోరంజిల్లు కెన్మోవి.

* * * *

వరలంగ వాధూలవంశావతంసు
వాచాతిగజ్ఞానవైభవు నస్మ
దాచార్యు నన్నావి నప్పలాచార్యు
భజియించి వాల్మీకి బాదరాయణుని

* * * *

ఒక కావ్యమొనరించ నూహఁదలంచి
యకలంక సత్కథ లరయుచుండంగ

* * * *

ధర సంస్కృత ప్రాకృతముఖభాషలను
ద్రవిడాంధ్రములఁ బ్రబంధము లెన్నియైన
సవరించితివి మాకు సంతసం బెసఁగ
నొక కృతి శేషాచలేశు వైభవము
ప్రకటితాలంక్రియాస్పద వర్ణనలను
వినువక శృంగార వీరాద్భుతాది
రసములు భావముల్ రంజిల్లునట్లు
ద్విపద లోకుల కెల్లఁ జెలివిడిగాఁగ

ద్విపదగాఁ దెనుఁగునఁ దేటగావించు
వారాహవామన బ్రహ్మాండపాద్మ
గారుడస్కాంద మార్కండేయముఖ్య
బహుపురాణోక్తి సంబాధంబువలన
గహనమై పెనఁగొన్నకథ చిక్కుదీర్చి

* * * *

వెలయఁ దెనుంగున ద్విపదకావ్యముగ
నలవేంకటాద్రి మాహాత్మ్య మింపొంద
శ్రీనివాసవిలాస సేవధియనఁగ
భూనుతవిఖ్యాతి పొసఁగ సల్పెదను

* * * *

అతిమహోదార్యభాగ్యమరభూజునకు
వితతతేజునకు గోవింద రాజునకు
పూని సమర్పితంబుగ నే నొనర్చు
శ్రీనివాస విలాస సేవధియందు
భువనపావన గుణాద్భుత తెచు మహిమఁ
గవినుతంబగు కథాక్రమ మెట్టి దనిన.

End :

ఎల్లవారలు విని యిం పొందునట్లు
తెల్లమిగాఁ దేర్చి తెనుఁగున ద్విపద
లూరపొంద రసభావయుక్తి సంగతుల
వరలియష్టాదశవర్ణనల్ మెఱయ
శ్రీనివాస విలాస సేవధియనఁగ
పూని మహాకావ్య పూర్ణలక్షణము

* * * *

పావనభక్తాప్తబంధుని పేర
గోవింద రాజున్ముకుందుని పేర
శ్రేష్ఠలూర్యాన్వయ శ్రేష్ఠ శీలుండు
శ్రేష్ఠమహాశయ శ్రీధురీణుఁడు
గోత్ర భారద్వాజ గోత్రవర్ధనుఁడు
సూత్రదాప స్తంభ సూత్రానువర్తి
అష్టభాషాకవి త్వార్జితప్రోద్య

దష్టావధానవిఖ్యాతబైరుదుఁడు
శ్రీకృష్ణయార్యలక్ష్మీగర్భవార్ధి
రాకాసుధానిధి రాజపూజితుఁడు
వివిధ విద్యాశాలి వేంకటార్యుండు
సవరించు శ్రీనివాస విలాసమునను
వారు పొందు నిదియె షష్ఠాశ్వాసే మగుచు
ధరఁ బొల్చు నాచంద్ర తారకంబుగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథి ల్యము లేదు. కాని కాగితములు నిస్సారములుగా నున్నవి. గ్రంథ పాతము ద్వితీయాశ్వాసాంతమునఁ గలదు. బ్రౌను దొరగారి యాం గ్లోపోద్ఘాతము విడి కాగితములమీఁదఁ గలదు. అది గ్రంథము నడుమఁ జేర్పఁబడినది.

వారాహవామనపాద్మ గరుడ పురాణములందుఁగల వేంకటాచల మాహాత్మ్య కథలను వరుసఁగాఁ గూర్చి పూర్వాపర విరోధము కల్గకుండ సరిపఱిచి, శ్రేష్ఠలూరి వేంకటార్యుఁడను కవి యాఱాశ్వాసముల యీ ప్రశస్త ద్విపద ప్రబంధమును రచియించెను. కవి దీనికి శ్రీనివాస విలాససేవధి యని పేరుంచెను. తిరుపతి శ్రీనివాసమూర్తికే యిది సమర్పితము. ఈ కవి సంస్కృత ప్రాకృత ద్రావిడ భాషలలోఁ గూడఁ గృతులు రచియించి నాఁడట. విశేషముల కుదాహృత గ్రంథ భాగములఁ జూచునది.

No. 1015. శ్రీనివాసవిలాససేవధి.

ŚRĪNIVĀSAVILĀSASĒVADHI.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{3}{4}$ inches. Pages, 423. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good and free from mistakes.

Complete.

Same work as the above which was transcribed from this MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్య మత్యధికము. గ్రంథపాతములు గలవు.

ఇది నె 1014 రు వర్ణితమైనదాని మాతృకయే.

No. 1016. శ్రీరంగమాహాత్మ్యము.

ŚRĪRAṄGAMĀHĀTMYAMU.

Substance, palm-leaf. Size, 16 × $1\frac{3}{8}$ inches. Pages, 118. Lines, 4 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

The first six Adhyāyas (Foll. 1—35) are wanting.

Incomplete.

Similar to the work described under R No. 247. The name of the author is not given.

Beginning :

. . . .
. . . . మహీపాలుఁడితఁడె
యూర యందరి కిట్టులాతిథ్యమితఁడు
సారవిరక్తుఁడై సలిపె నేమనఁగ
మనకు నసాధ్యుఁడై మన కోఁకతఁడు
తనరంగఁజెందు నుదారవైఖరిని.

End :

ఇది రంగమ్మాహాత్మ్య మింత మాత్రంబు
పదపడి తెలిపితిఁబరమమౌనీంద్ర
. . . .
అనిన నారదుఁ డను నాశివుతోడ
ననఘునమస్కృతు లర్థిఁ జేసెదను
. . . . . .

Colophon :

అని యిట్లు దీనదయాళుఁడై మిగులఁ
దనరిన శ్రీరంగధాముని పేర
. . . . . .
మహితమా శ్రీరంగమహాత్మ్యమరర
మహిచంద్రచిరవృత్తి మాన్యమై వెలయు.

(వి-వి.)—

ఆదినుండి యాఆధ్యాయములును నేడవ యధ్యాయమునఁ గొంత యు నుండవలసిన గ్రంథము 35 పత్రములు పోయినవి. వ్రాఁత క ఘుఁజకరనిదిగాని శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు. తప్పులున్నవి.

దీని రచయిత యెవ్వరో యెఱుఁగరాదు.

No. 1017. శ్రీరంగమాహాత్మ్యము.

ŚRĪRAṄGAMĀHĀTMYAMU.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 143. Lines, 4 on a page. Character, Telugu. Condition, much injured. Appearance very old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A rendering in Telugu in the Dvipada metre describing the sanctity of the Vaiṣṇava shrine at Śrīraṅgam near Trichinopoly. This rendering is based on the Sanskrit portion contained in the Brahmāṇḍapurāṇa. The author Mukundayōgi of Kāśyapagōtra was a disciple of Kandāḍai Appalācārya whose genealogy is given in the colophon of the work.

Beginning:

శ్రీకరగాత్ర విచిత్రచారిత్ర
రాకేందురవినేత్ర రఘువరస్తోత్ర

* * * *

చోళాత్మజాసంగ సురుచిరాపాంగ
కాళియమదభంగ కస్తూరిరంగ
అనుచు ననంతంబులైన దండంబు
లొనర సమర్పించి యుల్లంబునందు

* * * *

ఘనుఁడైన కోవిలకందాళయణ్ణ
ననిశంబుఁ బ్రణమిల్లి యాచిక్రమొక్కి

* * * *

ధాత్రిఁగస్యపుఁ డనఁదనరుసన్మౌని
గోత్రంబువాఁడ ముకుందాహ్వయుఁడను
మదినుబ్బ శ్రీరంగమాహాత్మ్య మేను
బదరకవినెడు శ్రీపరమవైష్ణవులు
దీవిపఁ దెలుఁగున ద్విపదకావ్యంబు
గావింతుఁ దత్కథాక్రమ మెట్టిదనిన.

End:

శ్రీరంగనాథుని సేవించునట్టి
వారువో వైకుంఠవాసులు దలఁప

* * * *

ధారుణిలో దశాధ్యాయంబనంగ
శ్రీరంగమహిమ సంక్షేపమార్గమున

* * * *

ఈ మహత్త్వము సదాయెవ్వరు విందు
రామహాత్ముల కాయురారోగ్యములును
నైశ్వర్యపుత్ర పౌత్రాభివృద్ధియును
శాశ్వతంబుగ రంగశాయి దా నొసఁగు.

Colophon:

అని చంద్రశేఖరుం డానారదునకు
వినుపింపఁగా మున్ను విన్నమార్గమునఁ
గోమరొప్పఁ గాశ్యపగోత్రపవిత్రుఁ
డమరంగ కోవిలకందాడయణ్ణ
గారిసత్పుత్రులు గాంభీర్యధనులు
సూరిసన్నుతులు భాసురకీర్తులనఁగ
నందగ్రజుండగు నానాయనయ్య
కనుజుండు ఘనుఁడప్పలాచార్యవర్య
గురుకృపాసాంద్ర ముకుందయోగీంద్ర
విరచితంబగు రంగవిభు చరిత్రంబు
కవిరాజు లక్కడక్కడ విని పొగడ
నవని నాచంద్రార్కమై యొప్పవలయు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులు మిక్కిలిగా నున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు హెచ్చుగాఁగలవు.

బ్రహ్మాండపురాణమునఁగల శ్రీరంగమాహాత్మ్యమున కిది తెలుఁగు సేఁత. ముకుందయోగి దీని రచియించెను. ఆతఁడు కాశ్యపగోత్రుఁడు. కందాళప్పలాచార్యుని శిష్యుఁడు. ఆ యప్పలాచార్యుల వంశమునఁ బూర్వులు కొందఱుగూడ నందుఁ బేర్కొనఁబడిరి.

No. 1018. సోమవారమాహాత్మ్యము (మంజరి).
SŌMAVĀRAMĀHATMYAMU (MAÑJARI).

Substance, palm-leaf. Size, 7½ × 1¼ inches. Pages, 130. Lines, 5 on a page Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but contains mistakes and breaks off in many places.

Complete pages 83—120 are but wanting in the middle.

Same work as the above.

At the end of the work, there is a note containing the following information :—

The transcription was completed on Sunday, the ninth day of the bright fortnight of the lunar month Kārttika in the year Vijaya by the grace of God Nāgēśvarasvāmi of Cilkulūripāḍu and of God Narasimhasvāmi of Komarōlipāḍu. Name of the scribe : Naulūri Subbarāju who copied from a MS. of Jaggaya, son of Vīranāgulu of Eṇḍlūru.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే కాని తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వమువోలె.

గ్రంథాంతమం దిట్లు గలదు :—

"శ్రీ చిలగ్గ లూరిపాటి నాగేశ్వరస్వామి కృపను శ్రీ కోమరోలిపాటి లక్ష్మీనరసింహాస్వామి కృపచు, విజయనామ సంహ్వత్సర కార్త్తీక శు ౯ ఆదివారం వరుగ యెండ్లూరి వీరనాగులు కొమారుడు జగ్గయ సోమవారపు మహత్తు నౌలూరి సుబ్బరాజు సంపూర్న్నగాంగ్గాను వ్రాశియిచ్చాడు."

No. 1019. సోమవారమాహాత్మ్యము (మంజరి).
SŌMAVĀRAMĀHĀTMYAMU (MAÑJARI).

Substance, paper. Size, 12 × 7¾ inches. Pages 100. Lines, 20 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes. Begins on Fol. 49. The other works herein are Vaijayantīvilāsamu 1-*a* and Sāraṅgadhara caritra (Dvipada) 109-*a*.

Complete.

Similar to the work described under R. Nos. 242-(u) and 422 of the Triennial Catalogue, of Telugu MSS. Vols. II and III respectively. The work under notice is written in a peculiar metre called Mañjari, in the Telugu prosody: by Śrīgirimallikārjunasvāmi.

Beginning:

శ్రీసోమనాథుని శ్రీసదాశివుని
శ్రీమహాదేవుని శ్రీధరప్రియుని

* * * *

పంచాక్షరీమంత్ర ఫలమిచ్చుశివుని
పదివేలభంగులఁ బ్రస్తుతిచేసి
అని సూతమునిఋషులకుఁ దెయునేను
తేటతెల్లంబుగా తెలిపెద వినుము
ఘనసోమవారంబు ఘనతవర్ణింతు
వేదశాస్త్రములందు వెలసినవ్రతము
అది సంస్కృతమాట మంతయునేను
తెలియంగలెన్నగాఁ దెలుఁగుచేసెదను
ఫాలాక్షుభక్తులు పాటించివినుఁడి
కర్ణామృతంబైన కథలుచెప్పెదను
ఆకథాసూత్రంబు నదివెట్టిదనిన.

End:

తల్లియుఁ దండ్రియు నయలన్నయపుడు
శివునిసాలోక్యంబుఁ జేరితారండ్రి
అని నందినాథుండు నాపసిష్ఠునకు
వినిపించె నయలన్న వృత్తాంతమంత
ఘనసోమవారంబు కథవిన్నవారు
ధరణిఁగృతార్థులై ధరయేలుచుఁదియు

* * * *

అని సూతమహాముని యాద్యులకెల్ల
వినిపించె సోమవారవిఖ్యాతచరిత
మరియు శ్రీగిరిమల్లికార్జునస్వామి
వెలయంగఁజెప్పెను విఖ్యాతచరిత
ధరణిలో నాచంద్రతారార్కముఁగను

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

శైవులకు ముఖ్యమగు సోమవారవ్రతముమాహాత్మ్య మిందు వర్ణింపఁబడినది. అన్ని సోమవారములకంటె మాఘ సోమవారము లధిక మాహాత్మ్యముగలవని యిందుఁగలదు. శ్రీ గిరి మల్లికార్జునస్వామి మంజరిగా దీనిని రచియించెను. పెక్కుచోట్ల నిది ద్విపద, మంజరీ వికారమనఁదగు గేయరచనముగాఁ గానవచ్చుచున్నది. లేఖనమునఁగూడ గాన ఫణితినిబట్టి చరణాంతములందు దీర్ఘ స్వరములు వ్రాయఁబడినవి. ఇందే యితర గ్రంథములుగలవు. 1-a వైజయంతీ విలాసము. 109-a సారంగధర చరిత్ర (ద్విపద).

No. 1020. సోమవారమాహాత్మ్యము (మంజరి).

SŌMAVĀRAMĀHĀTMYAMU (MAÑJARI).

Substance, palm-leaf. Size, $17\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 60. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

At the end of the work it is stated that the transcription was completed on the third day of the bright fortnight of the lunar month Mārgaśira in the year Sādhāraṇa. Name of the scribe: Śivabhaktula Liṅgayya, disciple of Purāṇam Parvatālayya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదేకాని తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమం దిట్లుగలదు :—

“ సాధారణనామ సంవ్వత్సర మార్గశిర శు 3 శె. వరకు పురాణం పర్వతాలయ్యగారి శిష్యుఁడు శివభక్తుల లింగయ్య సోమవార మహాత్మ్యం సంపూర్ణ్ణంగా వ్రాశెను ”.

No. 1021. సోమవారమాహాత్మ్యము.

SŌMAVĀRAMĀHĀTMYAMU.

Substance, palm-leaf. Size, 10½ × 1⅜ inches. Pages, 106. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే కాని తప్పులెక్కు-వ. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1022. అభిమన్యుకల్యాణము

ABHIMANYUKALYĀṆAMU.

Substance, paper. Size, 10 × 7¼ inches. Pages, 325. Lines, 20 on page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes

Complete in five Āśvāsas.

A poem in the Dvipada metre describing the story of the marriage of Abhimanyu, son of Arjuna, with Śaśirēkhā daughter of Balarāma. The author Sēṣamu Cennubhaṭṭāraka was the son of Vēṅkaṭārya and Lakṣmamma of Kauṇḍinya gōtra. For other particulars see the extracts given below.

Date of transcription :—Second May 1847.

Beginning :

శ్రీజానకీనాథ జితదైత్యయూథ
రాజీవదళనేత్ర రమణీయగాత్ర

*   *   *   *

విన్నపం బొకటి విన నవధరింపు
మన్న నీదాసుఁడనగు నే నొసంగు
స్థిరకావ్యకన్యపై దేవరవారి
కరుణాకటాక్షవీక్షణములఁ బఱపి
నెఱవేర్చుకొనుటకు నీయది భార
మగవిందభవభవాద్యభినంద్యవిభవ

యనియిట్లు రఘువీరు నభినుతి సేసి
జనకేంద్ర సంభూత సద్గుణవ్రాత
వినయోక్తి సంభూత విభవవిఖ్యాత

* * * *

సీత సస్నాతఁ జిత్తాంబుజాత
దళమధ్యమున నిల్పి దగఁబూజ చేసి
యలువుసఁ బన్నిద్దరాళ్వార్లఁ గొల్చి

* * * *

కవితఁ జెప్పఁగఁబూని ఘనుల మద్వంశ
భవులఁ దత్త్వార్థానుభవుల వచించి
శ్రీవత్సచిహ్న దేశిక సార్వభౌము
పావనాశ్రయణానుభావంబు గలిగి
కౌండిన్యగోత్రవిఖ్యాతిఁ జెన్నొంది
నిండినహారితత్త్వనిర్వాహబుద్ధిఁ
గర మొప్ప నిజశిష్యగణము హర్షింప
వరుస శేషాన్వయ వర్ధనుండగుచు
విలసితసచ్ఛ్రీవిష్ణువిద్యానిరూఢి
నలయహోబలగురుం డలరి పెంపొందు
సంపద్ఘనుం డాత్మసతియందు దకెందు
సొంపుమీఱఁగఁ గాంచె సుతపంచకంబు
వారిలోపలఁ గీర్తివర్ధనుం డగుచు
వారిజేక్షణభక్తివైఖరి మించి
మహనీయవైష్ణవ మతవృద్ధిఁ గూర్చి
మహిఁ బెంపుగనియె రామానుజగురుండు
అమ్మహాత్ముండు సీతమదేవి వలన
నెమ్మిఁ గాంచినకళానిధి పుణ్యతముఁడు
సౌశీల్యవాత్సల్య శమదమజ్ఞాన
భాసురుం డనొప్పు భట్టరార్యుండు
పరగ రాగమ సత్యభామయు ననఁగ
నిరుపురుతరుణుల నెలమిఁ బెండ్లాడి
నమ్మహాగుణికి రాగమవధూమణికి
సమ్మదం బెసగంగ జననంబునొందె

* * * *

ననుపమచరమనిష్ఠాన్వితుండైన
యనఘచిత్తుఁడు వేంకటార్యవర్యుండు
లక్ష్మీసమానతలక్షింపఁదగిన
లక్ష్మమ్మయనువధూరత్నంబుతోడ
సిరియుఁగీర్తియుఁ బెంపుఁ జెన్నువహింపఁ
బరమవైష్ణవధర్మపరతఁ బెంపొందె
అద్దేవివలన నయ్యాచార్యమౌళి
తద్దయు ముప్వురఁదనయులఁ గాంచె
అం దగ్రజుఁడు సద్గుణాభిరాముండు
నందనందనకథానందచిత్తుండు

* * * *

అమలవైష్ణవ రహస్యార్థసంవేది
రమణీయశుభకీర్తి రఘునాథగురుఁడు
తదనుజుఁ డనఘుం డుదారగుణుండు
సదమలగురుపాద జలజప్రియుండు
పరిప్రాప్తసౌఖ్యుండు పరమార్థవేది
హరిభక్తిరతుఁడు రామానుజార్యుండు
అమ్మహాత్ముల కూర్మియనుజుండ నేను
నమ్మితిజానకీనాథు నామదివి
పరగుచుండుదుఁ జెన్నభట్టారకాఖ్య
నిరుపమహరిదాస్య నియతిఁ బాటించి
కలఁదోఁచురఘుపతి కరుణను నాకుఁ
గలిగెఁ జిన్నప్పుడె కవితాకలాప
సరసులు మెచ్చంగ సభలఁగీర్తింప
విరచింతుఁ గృతి రఘువీరాంకితముగ

* * * *

పావనరఘువరార్పణముగా నేను
గావించునభిమన్యుకళ్యాణమందు
బంధురద్విపదప్రబంధంబునందు
గ్రంథకథారంభగతి యెట్టిదనిన.

End:

జలజాక్షి తనకన్నుసైగల మెలఁగ
నెలమిబంధులు మెచ్చ నింద్రపౌత్రుండు

చెలువొంది ధర్మార్థ సిద్ధులుగలిగి
విలసిల్లెఁ జిరకీర్తి విభవంబు లెసఁగ
నని చెప్పి వెండియు నమ్మునీంద్రుండు
జననాథ యభిమన్యు చరితంబు దెలియ
వినిన వ్రాసినఁ జదివిన శౌరికరుణ
జనుల కాయుఃకీర్తి సౌఖ్యముల్ గలుగు
ననుచు వైశంపాయ నాఖ్యమునీంద్రుఁ
డొనరఁగ జనమేజయున కెఱింగింప
నతఁడు సంతోషించి యమ్మునిచంద్రు
నతులితభక్తి నెయ్యమునఁ బూజించె

Colophon:

అని యిట్లు దశరథేంద్రాత్మజు పేరఁ
గనకాంబరుని పేరఁ గాకుత్స్థు పేర

* * * *

నంకితం బమర శేషాన్వయోద్భవుఁడు
వేంకటార్యసుతుండు విమలగుణుండు
సరసరామపదాబ్జ సక్తచిత్తుండు
పరమవైష్ణవదాస్య పరతంత్రబుద్ధి
పాపనంబుగఁ జెన్నభట్టారకుండు
గావించు నభిమన్యు కళ్యాణమనెడు
జయ మొప్పుకృతిలోన సర్వంబునిదియె
యయిదవయుల్లాసమగుచు శోభిల్లి
సరసులమది మెచ్చఁ జనువంగనొప్పు
ధరణిలో నాచంద్రతారకముగను.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు. ఈ ప్రతి 1847 సం॥ మే నెల **2** వ తేదికి ముగిసినదని పుస్తకాద్యంతములందు బ్రౌను దొరగారు పెన్సిలుతో వ్రాసిరి.

No. 1024. అభిమన్యు కళ్యాణము.
ABHIMANYU KAḶYĀṆAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 216. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair but slightly injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

Date of the manuscript—17—3—1843.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే కాని తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. 1025. అభిమన్యు కళ్యాణము.
ABHIMANYU KAḶYĀṆAMU.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8$ inches. Pages, 339. Lines, 19 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes. The variations in reading are interlined throughout the Manuscript.

Same work as the above.

The Manuscript is dated 24—4—43. At the end of the Manuscript English notes are found in the handwriting of Mr. C. P. Brown.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. పాఠభేదములు బంతుల నడుమఁ జేర్పఁబడినవి. నిర్దుష్టపాఠములు పెన్సిలుతో ప్రకరను వ్రాయఁబడినవి. కడముట్ట నిందు బ్రౌను దొరగారి యాంగ్లటిప్పణములు గలవు.

నెం 1022 రున వర్ణితమైనదే. ఇది నెం 1024 రు ప్రతికి మాతృకగా వచ్చును.

No. 1026. అభిమన్యు కళ్యాణము.
ABHIMANYU KAḶYĀṆAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{3}{8}$ inches. Pages, 175. Lines, 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above.

Date of transcription :—Monday the sixth day of the bright fortnight of the lunar month Śrāvaṇa in the year Krōdbin. Nam of the scribe :—Vīrāsāmi.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె

గ్రంథాంతమం దిట్లుగలదు. "క్రోధినామ సంవత్సరం శ్రావణ శుద్ధ ౬ యిందువాసరం వరకు చీకిరాల వీరాస్వామి వ్రాశిన అభిమన్యుడి వివాహం చరిత్ర".

No. 1027. అభిమన్యుకళ్యాణము.

ABHIMANYUKALYĀṆAMU.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 12. Lines, 28 on a page. Character, Telugu. Condition, almost injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 134*a*. The other works herein are Paṇḍitā rādhya caritra 1 (*a*), Jaṅgamakālajñāna. 31 (*a*), Ēgaṇṭivārivacanālu 56 (*a*), Bhallāṇacaritra 76 (*a*), Śakuntalāpariṇayamu 121 (*b*), Madanamōhinīvilāsamu 146 (*a*), Cāṭuviṣayamulu 160 (*a*).

Incomplete (contains 1—160 stanzas only).

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొలి 160 ద్విపదలు మాత్రము గలవు. వ్రాంత చకరనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతము లేవు.

పూర్వమువోలె.

ఇతర గ్రంథములు :—

1*a* పండితారాధ్యచరిత్ర, 31*a* జంగమకాల జ్ఞానము, 56*a* ఏగంటి వారి వచనాలు, 76*a* భల్లాణ చరిత్ర, 121*b* శకుంతలా పరిణయము, 146*a* మదన మోహినీ విలాసము, 160*a* చాటు విషయములు.

No. 1028. ఉత్తర హరిశ్చంద్ర చరిత్ర.

UTTARAHARIŚCANDRACARITRA.

Substance, paper. Size, 10⅝ × 7¼ inches. Pages, 135 Lines, 16 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good and free from mistakes

Complete without the introductory portion.

Similar to the work described under No. 425 *ante*. The author Candraśēkharakavi, son of Gadde Vīraśarabhācārya of Sānagagōtra, was a Vīraśaiva poet and dedicated this work to God Caṅgalvarāya (Kumārasvāmi).

Beginning :

ద్వి. శ్రీకంఠుకృపచేతఁ జెలువనుగూడి
ప్రాకటరాజ్యంబు పాలించెననుచుఁ
బూర్వహరిశ్చంద్ర పుణ్యచరిత్ర
సర్వంబు విని మహైశ్వర్యంబు నొంది
యచలధైర్యుఁడుపాండు వాగ్రజుఁడంత
నుచితమార్గంబున నూహించితాను
మ్రొక్కి మార్కండేయముని కిట్లుపలికె
మొకరింటియెదుర నిమ్మలహరిశ్చంద్ర
నరనాథునకు గాధి నందనుఁడవనిఁ
గర మరుదారంగఁ గ్రందున నిచ్చి
దేవతలెఱుఁగంగ దీవు లారొకటి
యేవిధంబునఁబూని యేలించె ననినఁ
గాంతేయుఁజూచి మార్కండేయమౌని
యెంతయు ముదమంది యిట్లని పలికె.

End:

ధరణీశుఁ డపుడేసి తనకుఁ గాకున్న
హరిచేతిచక్రంబు ప్రార్థించునంత
వచ్చి నిల్చుటయును వలనొప్పఁ బూజ
లచ్చుగాఁ గావించి యది పంపినంత
వాని నచ్చోటనె వడి వధియించుఁ
గాన భూపాలుఁ డెకరుడ్డనైన నెవ్వ
రెదురు లేకుండ వాహిని కెక్కియవని
సదయతఁబాలించు సార్వకాలంబు

నీచరిత్రము భువి నెవరేని చదువ
నాచరింపుచు విన్న నలరి వ్రాసినను
జనులకు ఫలియించు సర్వయత్నములు
జనియించు నురుతర సంతానవృద్ధి
* * * *
అనుచు మార్కండేయుఁ డానతి యిచ్చె
ఘనలీలఁ బాండవాగ్రణికి మోదమున.

Colophon :

అని యిది దివిజ సేనాధీశు పేర
దనుజశాత్రవగోత్ర దంభోళి పేర
* * * *
రామణీయకౌదార్య రతసద్గుణాభి
రాముఁడు చెంగల్వ రాయని పేర
నంకితంబుగఁ గాళహస్తీశచరణ
పంకజసౌరభ భ్రమరాయమాన
వీరశైవాచార విశ్రుతశ్రద్ధ
వీరభద్రాచార్య విభుతనూజాత
ధీజనస్తోత్రవాగ్దేవీకటాక్ష
రాజితసాహిత్య రసపోషణాంక
సావధానానేక శాస్త్రవిజ్ఞాన
కోవిదసానగ గోత్రాబ్ధి(చంద్ర)
చంద్రశేఖరకవీశ్వర కృతంబగుచు
సాంద్రానుమోద ప్రశస్తమై మిగుల
జగతి నుత్తర హరిశ్చంద్రచరిత్ర
తగనొప్పు నాచంద్రతారార్కముగను.

(వి-వి.)—

సమగ్రము. కృత్యవతరణిక మాత్రము లేదు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు.

ఇది డి. 425 రున వర్ణితమగు గ్రంథమును బోలినదే. అది పద్యకృతి. ఇది ద్విపదకృతి. ఈ రెండిటిలో నొక రచనమున కింకొక రచనము మాతృకయైయుండును. కథావిషయముననే కాక భాషాపద ప్రయోగములందుఁగూడ రెండిటికిని సాజాత్యముగలదు.

దీనికర్త చంద్రశేఖరకవి. వీరశైవుఁడు. సాసగగోత్రుఁడగు గద్దె వీరశరభాచార్యుని కుమారుఁడు ఈ కృతి చెంగల్వరాయునికి (కుమారస్వామికి) అంకితము చేయఁబడినది

No. **1029.** ఉత్తర హరిశ్చంద్ర చరిత్ర.

UTTARAHARIŚCANDRACARITRA.

Substance, palm-leaf. Size, 13¾ × 1¼ inches. Pages, 66. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete without the introductory portion.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రమే కాని అవతారిక లేదు. గ్రంథాంతమునను గొన్ని ద్విపదలు లేవు. వ్రాఁత తిన్ననిదే. తప్పు లెకుడ్వ.

పూర్వమువోలె.

No. **1030.** ఉషాకళ్యాణము.

UṢĀKALYĀṆAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1½ inches. Pages, 70. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Complete.

A poem in the Dvipada metre narrating the story of the marriage of Uṣā, daughter of Bāṇāsura, with Aniruddha, grandson of Lord Kṛṣṇa. The author Tāḷḷapāka Tiruvēṅgaḷanātha, son of Annayamantri of Bhāradvāja gōtra and Āśvalāyana sūtra, belonged to Nandavarika sect of Smārta Brāhmans. For other particulars regarding the author and his genealogy—vide R. No. 595 *ante*.

Beginning :

* * * *

అలమేలుమంగఁ గృపావిరాపాంగ
నలకనిర్జితభృంగ నమితకమ్రాంగ

* * * *

ఆత్మ భావించి సాష్టాంగంబు నెఱఁగి
యాత్మీయగురుని సంయమినాథుఁ బొగడి
శారదఁ బ్రార్థించి శక్తిఁ గీర్తించి
గౌరిఁ బూజించి శంకరుని భజించి
శ్రీవధూవరలబ్ధ సిద్ధవాక్ప్రౌఢి
యా విశ్వవస్మృతి . . . దనరుచు
ధరణిసంస్తుతభార ద్వాజసగోత్ర
హరిణాంకవిమలాశ్వ లాయనసూత్ర
వరనందవరచారు వంశపవిత్ర
హరిభక్త తాళ్ల పాకాన్నయపుత్ర
తిరుమలార్యాత్మజ ధీశుకాచార్య
విరచితోపమ తిరువెంగళనాథ
హితనామకుండ నైన యేను మత్కృతికి
నతులిత హేమాంగ నలమేలుమంగ
నింపు సొంపార నధీశ్వరిఁ జేసి
సంపన్న కాంక్షికి సకలరక్షకును

* * * *

జలజకంధరకు సజ్జనధురంధరకుఁ
బొలుపొందఁ నంకితంబుగ నాయొనర్చు
హరివంశమార్గోక్త మగు నుషాకన్య
కర మొప్పుపరిణయ క్రమ మెట్టిదనిన :—
జనమేజయుండు వైశంపాయనాఖ్య
మునిఁ జూచిపలికె నోమునిచంద్ర నాకు
హరిబాణుఁ గెలిచిన యాతెఱంగెల్ల
నరుదండఁ జెప్పవె యన మౌని పలికె
సకలవిశ్వంభరా చక్రంబునడుమ
నకలంకమై మేరు వమరుచందమున
ధారుణి దోష విదారణంబైన
ద్వారకానగరంబు ధరణిఁ జెన్నొందు.

End:

ఆరుక్మిణీకాంతుఁ డన్నయుఁ దాను
ద్వారకాపురిని యాదవు లెల్లఁ గొలువ

ఆత్మ భావించి సాష్టాంగంబు నెఱఁగి
యాత్మీయగురుని సంయమినాథుఁ బొగడి
శారదఁ బ్రార్థించి శక్తిఁ గీర్తించి
గౌరిఁ బూజించి శంకరుని భజించి
శ్రీవధూవరలబ్ధ సిద్ధవాక్ప్రౌఢి
యా విశ్వవస్మృతి . . . డనగుచు
ధరణిసంస్తుతభార ద్వాజసగోత్ర
హరిణాంకవిమలాశ్వ లాయనసూత్ర
వరనందవరచారు వంశపవిత్ర
హరిభక్త తాళ్ల పాకాన్నయపుత్ర
తిరుమలార్యాత్మజ ధీశుకాచార్య
విరచితోపమ తిరువెంగళనాథ
హితనామకుండనైన యేను మత్కృతికి
నతులితహేమాంగ నలమేలుమంగ
నింపు సొంపార నధీశ్వరిఁ జేసి
సంపన్నకాంక్షికి సకలరక్షకును

*　　*　　*　　*

జలజకంధరకు సజ్జనధురంధరకుఁ
బొలుపొంద నంకితంబుగ నా యొనర్చు
హరివంశమార్గోక్త మగు నుషాకన్య
కర మొప్పుపరిణయ క్రమ మెట్టిదనిన :—
జనమేజయుండు వైశంపాయనాఖ్య
మునిఁ జూచి పలికె నో మునిచంద్ర నాకు
హరి బాణు గెలిచిన యా తెఱంగెల్ల
నరుదందఁ జెప్పవె యన మౌని పలికె
సకలవిశ్వంభరా చక్రంబు నడుమ
నకలంకమై మేరు వమరు చందమున
ధారుణి దోష విదారణంబైన
ద్వారకానగరంబు ధరణిఁ జెన్నొందు.

End:

ఆరుక్మిణీకాంతుఁ డన్నయుఁ దాను
ద్వారకాపురిని యాదవులెల్లఁ గొలువ

శ్రీదేవి తనయింటఁ జెలఁగి మెలంగ
నాదరం జెసఁగ రాజ్యము సేయుచుండె.

Colophon:

అనియిట్లు జనమేజయక్షోణిపతికి
జనలోకవిభుఁడు వైశంపాయనుండు
ఘనమోదమున నుషా కళ్యాణలీల
విన విస్తరంబుగ వినిపించె ననుచు

* * * *

మించినశ్రీయలమేల్మంగ పేర
నంచితవైభవోల్లాసిని పేర
ననువొందఁ దాళ్లపాకాన్నయాచార్య
తనయుఁడౌ తిమ్మార్య తనుజన్ముఁ డగుచు
వినుతికెక్కినతిరు వేంగళనాథ
ఘనుఁడు చెప్పినయుషా కళ్యాణమనెడి
కృతియిందిరాదేవి కీర్తి యెన్నాళ్లు
క్షితి నుండు నన్నాళ్లుఁ జెలువొందుఁగాక.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది గాదు. కన్నడమోడి గలది. అస్పష్టమైనది. తప్పులు పెక్కులు. శైథిల్యము గ్రంథపాతములుఁ గలవు.

ఉషానిరుద్ధుల వివాహ కథను జెప్పు నీరసవత్ప్రబంధమునందవర బ్రాహ్మణుఁడు, భారద్వాజగోత్రుఁడు, ఆశ్వలాయన సూత్రుఁడునగు తాళ్లపాక తిరువేంగళనాథునిచే రచింపఁబడినది. అన్నయమంత్రి పుత్రుఁడగు తిరుమలార్యుఁడీ తిరువేంగళనాథుని తండ్రి. ఈ తాళ్లపాక వంశమువారినిగూర్చి ఆర్. నె ౬95 రున చూచునది.

No. 1031. ఎఱ్ఱగడ్డపాటిపోట్లాట.
ERRAGAḌḌAPĀṬIPŌṬLĀṬA.

Substance, paper. Size, 12½ × 8 inches. Pages, 130. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

The other work herein is 1a. Kātamarāju Katha.

Incomplete.

A poem in the Dvipada metre describing the battle which took place between Kāṭamarāju and Nallasiddhacōḷa of Nellore, at Erragaḍḍapāḍu. It is stated that the battle took place on Tuesday, the fifteenth day of the dark fortnight of the lunar month Māgha in the year Citrabhānu. The author Pina-Ellaya, was the son of Gaṅgula Ellaya of Kōmanāla gōtra. The work is in colloquial language and has been written on the model of a prior work by Śrīnātha. A full sketch of this story is to be found in the 18th volume of Brown's Local Records.

The M.S. is dated 30th August 1842.

Beginning:

శ్రీరంగధామునిఁ జెలువొప్పఁదలఁచి
కారుణ్యమునను శ్రీ కమలజుఁదలఁచి

* * * *

లోకలోకములెల్ల లోలత మెఱయఁ
జేకొనుగుండాల శాంభవిఁదలఁచి

* * * *

సమ్మత మొనరించు సర్వజనములకు
నెమ్మది బోయపాట నెలకొన్నగంగ
కంజలియొనరించి కడువేడ్కతోను
సంజీవరాయని సతతంబుఁదలఁచి
కనకసంపదలొసఁగు గంగాభవాని
నెలమంచిగంగను సంతయుఁ దలఁచి
తనమదినిలిపి తాత్పర్యంబుతోను
ప్రకటించు నెఱగడ్డ పాటిపోట్లాట
సకలభూజనులకుఁ జెవులపండువుగ
వివరింతునీకథ యిదియెట్టి దనిన.
అవనిపై యాదవ వంశంబులోన
భువనవిక్రముఁడును భుజబలోన్నతుఁడు
వసుధపై పెదిరాజు వరతనూజుండు
అసమానధీరుండు అమితవిక్రముఁడు
పశుపతియిలనున్న పట్టభద్రుండు
దేశదేశములెల్ల ధేనువు ల్మేపి
వడ్డెదేశము లేలు వసుధపాలకుని
దండించికోవరాల్ లండవిడిపించు
మరలి దక్షిణభూమి మఱివేగ వచ్చి
బిరుదులుచేకొన్న భీకరోన్నతుఁడు

కరిమధునియాజ్ఞ కాట భూపాలు
పరగదక్షిణ భూమిఁ బశువులు మేపి
మొనఁగంగ జన్నవాఁడ కేతెంచియ్యచటఁ
బొనఁగంగ గొబ్బిదేవరకు బెట్టియను
రంతుకు నెల్లూర రాయి నరికించి
పంతగించిన క్రియఁ బగయేరుపడను
వెలిపొప్పఁ జిలుకను వేయించిరాజు
పగచెనికి తనమరఁది పద్మనాయఁడును
దగుబంధు జనులును దమ్ములుబలము
లెద్దు లావులు కోడె లేపార మిగుల
సందడింపుచుఁ బంజనములతోడ
కడిభూమి లోపలఁ గయ్యంబు చెనకి
నడిభూమికిని దిరిగె నతివేగమునను.

End :

అందరు నల్లన్న ఆ(యా)వలివలెను
బొందుగాఁ గూర్చుండి ప్రొద్దుచూచును
గద్దులే దనకుండ దనశాసల్లెల్ల
ఆ రాత్రి పెండ్లి ఆలోచనరీతి
రఘుపతి నల్లన్న రాచకార్యములు
పగపాడి ప తమల్ప్రాపించుచుండె.

(ఖి-ఖి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే కాని, తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు ఈ ప్రతి 1842 వ సం॥ ఆగస్టు 30 వ నాటికి ముగిసినదట :

ఇది నె 1040 రున వర్ణ్యమగు కాటమరాజు చరిత్ర బోలినదే. అదే కథ కాని, రచనము వేఱు. దీని రచయిత పేరెఱుఁగరాదు.

1 *a*. కాటమరాజు కథ, ఇందుఁగలదు.

No. **1032**. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట.

ERRAGADDAPĀṬIPŌṬLĀṬA.

Substance, paper. Size, $13\frac{1}{8} \times 1$ inches. Pages, 45. Lines, 33 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol 47*a*.

The other works herein are :—

Maṭlarājula cāṭupadyamulu 1, Ṣaṭcakravartulapraśaṁsa 2 (*a*), Ṣōḍaśarājulacaritra 3 (*b*), Tikkadanḍanāthapraśaṁsa 6 (*a*), Nellūrirājyapraśaṁsa 6 (*b*), Kāṭamaājucaritra 8 (*a*), Baṭṭurāyabāramu.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే, తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వము వ్రోలె

ఇది నె 1031 రు ప్రతికి మాతృకయై యుండును. ఇందీ యితర గ్రంథము లున్నవి :—

1. మట్లరాజులమీఁది చాటుధారలు, 2*a* షట్చక్రవర్తుల ప్రశంస, 3*b* షోడశరాజుల ప్రశంస, 6*a* తిక్కన దండనాథ ప్రశంస, 6*b* నెల్లూరు రాజ్య ప్రశంస, 8*a* కాటమరాజు చరిత్ర (బట్టు రాయభారము).

No. **1033.** ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట.

ERRAGADDAPĀṬIPŌṬLĀṬA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 115. Lines, 20 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol 236*a*.

The other works herein are :—

Rādhāmādhavasamāgama 1 (*a*), Bobbilikatha 60 (*a*), Kumārarāmunikatha 122 (*a*), Kāmamma katha 198 (*a*), Sītānta Grāmadēvālaya caritramu 226 (*a*).

Similar to the work described under No. 1031 *ante*.

The M.S. is dated 15th June 1840.

Beginning :

శ్రీజాహ్నవి గంగఁజిత్తమునఁదలఁచి
రాజితంబుగ విఘ్నరాజుకు మ్రొక్కి

* * * *

ప్రాకటంబుగ నెఱగడ్డపాటి పోట్లాట
ఆ కథా వృత్తాంతమది యెట్టిదనిన

శ్రీకరంబైనట్టి సృష్టిలోపలను
ఆకాట భూపాలుఁడగు మహాఘనుఁడు

* * * * *

పశుపతి సింహాసనానకుఁబట్టాభిషేకుండు
వసుధఁబెద్దిరాజుకు వరతనూభవుఁడు
ఎల్లదేశము లేలుఁగంగ నెరగెడ్డ పాటును నిలిచి
పల్లవాధిరాజుతోఁబగ నిశ్చయించి

* * * *

సాగటాలనాడుచు సొంపుతోడుతను
పగకు నెదురుచూచుచు నటువలెనుండంగ
నంతట నెల్లూరనా సిద్ధరాజు
పంతముగల వీర పరివారము గొల్వ
నాయకులుదానును నల్లమేడలోను
ఆ యవసరంబున నపుడు కూర్చుండంగ
పశుల మందలోనుండి రాయభారము నాడిమగుడి
వసుధేశు కొల్వుకు వచ్చి యా భట్టు
అప్పుడు గొల్లరా జాడిన మాట
తప్పక చెప్పిన ధరణీశ్వరుండు
కన్నుల రోషాగ్ని కణములు దొరుగ
మన్నియల దొరల మంత్రులఁబిలిచి

End:

వారిని వెంటఁబెట్టుక వల్లవుల(లు) గురువు
పుష్ప రథములు ఎక్కిపోయిరి దివికి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిదే, తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు. ఈ ప్రతి 1840 వ సం॥ జూలై 15 వ తేదికి ముగిసినదట.

ఇందు కాటమ రాజుతో సంబంధించిన కథ క్లుప్తముగా నున్నది. భట్టు రాయబారము, తర్వాత నల్లసిద్ధిచోళుఁడు యుద్ధ సన్నద్ధుఁడగుట, ఎఱగడ్డపాటి పోరాటము నిందు విపులముగా వర్ణితములయినవి. నె 1031 రున వర్ణితమగు గ్రంథము వేఱు. ఇది వేఱు.

ఇంఁడీ యితర గ్రంథములు గలవు. రాధామాధవ సమాగమము, 1*a* బొబ్బిలి కథ, 60*a* కుమారరాముని కథ, 22*a* కామమ్మ కథ, 198*a* సీతాంత గ్రామ దేవాలగు చరిత్ర 226*a*.

No. 1034. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట.

ERRAGADDAPĀṬIPŌṬLĀṬA.

Substance, paper. Size, 13½ × 8 inches. Pages, 55. Lines, 35 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

(ఖి-ఖి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులు చాల గలవు. శైథిల్యము గ్రంథ పాతములు హెచ్చు.

పూర్వము వోలె.

No. 1035. కపోతవాక్యము.

KAPŌṬAVĀKYAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 60. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Slightly different from the work described under R. No. 141 (b) of the Tril., Cat., of Mss., Vol. II, Part III. The author Obaḷayya was the son of Sarvayya.

Date of transcription:—Saturday the thirteenth day of the lunar month Jyēṣṭha in the year Śukla. Name of the scribe.—Pallayya who copied from a MS. of Vallūri Nāganna for Sarivēśaliṅgam.

Beginning:

ద్విపద. ఆదినారాయణుఁ డర్కకులేశు
పాదంబుమనసులోఁ బాయకనిలిపి

* * * *

వలనొప్పఁ గాపోత వాక్యంబు చెప్ప
జలజాక్షుఁడగు రామచంద్రుని కీర్తి
తప్పులెన్నక మీరు తగనక్షరముఖ
ఒప్పుగాదిద్దుడీ యొనర నేర్పరులు
జాణలు రసికులు జాతికోవిదులు
మానక వినుఁడింక మఱిలంకలోన
అన్నచేఁ దన్నుఁబడి యావిభీషణుఁడు
పన్నగా రఘురాము పాదములకడకుఁ
బోయెదనని . . . .

End :

పొగడంగఁబక్షులు బోయ సహితముగ
నగణిత భోగము లర్థిఁగైకొనుచు
వలనొప్పఁబోయెను వైకుంఠమునకు

* * * *

అసురేశురమ్మని యర్థిఁదోతెమ్ము
వసుధలోఁగీర్తియు వానరోత్తముఁడ
యనియానతిచ్చిన నరవరనందనుఁడు
చనివిభీషణుని సమ్మతిదోడితెచ్చి
రామునిఁ గైకొని రాగిల్లివాఁడు
ప్రేమతో దండ ప్రణామంబుచేసి

* * * *

పరమాత్ముఁ డతనికిఁ బట్టంబు కట్టి
యెలమితో నిను లంక నేలింతు ననియె

* * * *

శ్రీరాముజిహ్వాయుఁ జెప్పినయట్టి
కారణంబైనట్టి కపోతవాక్యంబు
నెవ్వరుచదివిన నెవ్వరువిన్న
నెవ్వరువ్రాసిన నెలమితోడుతను

* * * *

వైకుంఠవాసంబు వలనొప్పఁగలుగు

Colophon :

నీ కపోతవాక్యంబు నిలలోనమిగుల
వ్రాసినకథయొప్పు వసుమతియందు
నాజనవంశంబు పొలుపొందుచుండు
నలవాఁడు సర్వయ ఘనునినందనుఁడు
ఓబళయ్యను పేర వెలసినవాఁడు
ఘనమైన పెద్దలఁ గనితిరుగువాఁడ
ఈకథ వ్రాసిన యినవంశమునను

* * * *

ఆచంద్ర తారార్కమై యొప్పుఁగాత॥

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

భారత శాంతి పర్వగతమగు లుబ్ధకకపోతోపాఖ్యానమునకే యిది పెంపొందిన ద్విపదరచనము. నా (ఆ)? జనవంశ్యుఁడు సర్వయ కుమారుఁడునగు ఓబళయ్య దీనికిఁ గర్త. నె 1036 రు ప్రతి ప్రకారము చూడఁగా నీరచనమునకు ఆర్వేలనియోగియైన వెంకటగిరి యనువాఁడు కర్త యగును.

గ్రంథాంతమం దిట్లు గలదు :—

శుక్ల సంవత్సర జ్యేష్ఠ శు ౧౩ స్థిరవారం సరిరు వల్లూరి నాగన్న గారి ప్రతినిమా జేటి సరివేశలింగ్గంకు పైండిముకుల పల్లయ్య కపోత వాక్యం సంపూర్నంగ్గా వ్రాశియిచ్చెను.

No. **1036.** కపోతవాక్యము.

KAPÔṬAVÂKYAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Pages, 42. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription:—Wednesday the fifth day of the lunar month Māgha in the year Śrīmukha : Name of the scribe :—Vēṅkaṭanarasu of the Paluganṭi village.

On the stray leaves at the close of the work, there are some humorous verses, some verses (in Telugu and Sanskrit) describing certain Yantras etc., and also some Sanskrit verses in praise of various deities

Colophon:

ద్విపద. ఆరామవిభుపేర నఖిలేశుపేర
వార్ధిబంధించిన వసుధేశుపేర

* * * *

తిరుపతి వేంకటాధీశునిపేర
వరమిచ్చు శ్రీకంచి వరదునిపేర
గమలబాంధవ కులాగ్రణియైనరాము
ప్రమదంబులిచ్చు మాపాలినరసింహు
అంకితంబుగఁ జెప్పె నార్వేలవిభుఁడు
వేంకటగిరియను విమలమానసుఁడు
ధరణిలోనిట్టి కపోతవాక్యంబు
ఇరవొందరాముండు ఇనసుతుతోడఁ
జెప్పినకథ నేను జెప్పినా నింతె
తప్పొప్పులెఱుఁగను దయతోడఁ గవులు
తప్పులుదీర్చుడీ తడయక మీరు
ఒప్పిదంబగునట్లు వసుధలోపలను
ఆచంద్రతారార్క మైయొప్పమిగిలి
భూచక్రమున వెలయుఁ బొలుపొందగాను

(వి-వి.) —

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లెక్కువ. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

ఇది 1035 రు వర్ణితమైనదే కాని, గ్రంథాంతమునఁగల రచనాభేదమునుబట్టి కర్తపేరు మాఱుచున్నది. ఇందుఁగల రచనాభేదము తప్పులతడికగానున్నదిగాన, యిది వర్ణితమైనదేయని తలఁపవచ్చును. ఇందున్న రీతినిబట్టి యార్వేల వంశ్యుఁడగు వెంకటగిరి యనువాఁడు దీనికిఁ గర్త యగును.

గ్రంథాంతమం దిట్లు గలదు :—

"శ్రీముఖనామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి బుధవారం పలుగ్గం టిపలెళిోను రాయసం వేంకటనరసు వ్రాసిన కపోతవాక్యము."

గ్రంథాంతమున కొడియాకులమీఁదఁ గొన్ని శృంగార పద్యములు, కొన్ని స్తోత్ర శ్లోకము గలవు.

No. **1037**, కపోతవాక్యము.

KAPŌṬAVĀKYAMU.

Substance, palm-leaf Size, 17 × 1⅝ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Complete but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రమే. తొలియాకు పోయినది. వ్రాఁత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది 1035 రున వర్ణితమైనదే.

No. **1038**. కపోతవాక్యము.

KAPŌṬAVĀKYAMU.

Substance, palm-leaf. Size, 10½ × ¾ inches. Pages, 24. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Incomplete and imperfect.

A poem in the Dvipada metre narrating the main incidents that took place while Vibhīṣaṇa sought the homage and protection of Lord Rāma and Sugrīva objected to the accepting of Vibhīṣaṇa's homage. In the meanwhile a pigeon is said to have come and told Rāma that it was not proper to refuse protection to Vibhīṣaṇa. After this Rāma promised to support him in getting the kingdom of Lankā.

Beginning:

"ఆదినారాయణుం డరిగొకు లేశు
పాదంబు మనసులో పాయక నిల్పి,
అభవుఁడు మొదలైన యమరుల నెల్ల
విభవంబు మీరగ విఘ్నేశు . . . .

* * * *

వ్యాస వాల్మీకుల వర్ణింతు నెలమి
భూసురపాదాబ్జ భృంగమైతనరు
వాసనగల కాళిదాసులఁ దలఁచి
వలనుకపోతవాక్యము . . "

End:

* * * *

మహితాత్మమావవెమనుజనాయకులు
కట్టది యీ ఘోర కానసంబులను
. . . . పతిమ్రోలనిలచి
యమతనూభవుఁడేడ్చె నతి దుఃఖమునను
శమ . . . .
. . తెలియ నిట్లనియె
ధర్మంబులెఱుఁగని ధరణీశుభంగి
ధర్మాత్మ . . . . .
అగ్నిహోత్రములు వారకయ్రవేల్చెదరు
అగ్నిప్రతాప . . . "

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది గాదు. శైథిల్య గ్రంథపాతము లు గలవు. తప్పులున్నవి.

శ్రీమద్రామాయణమునందు విభీషణుఁడు శ్రీరాముని శరణముజొచ్చి నపుడు సుగ్రీవుఁడు రామునితో, "విభీషణుఁడు శత్రుప్రాయుండైనను శరణాగతుఁడైనందున రక్షణీయుఁడ" ని చెప్పుచు, తదర్థబోధముగ "నొక కపోతము, తన భార్య ప్రాణములంగొనిన కిరాతునియందు వైరముంచక, స్వకీయ శరీరమాంసము నా బోయవానికొసఁగి, యతఁని యాత్తుం దీర్చినదని" చెప్పిన యొక కథ యిందు వర్ణింపబడినది. కర్త యెవ్వరో తెలియరాదు.

No. 1039. కపోతవాక్యము.

KAPŌṬAVĀKYAMU.

Substance, palm-leaf. Size, 11 × 1¼ inches. Pages, 90. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

Beginning:

"శ్రీలలనాధీశుఁ జిరకృపావేశు
నీలనీరదగాత్రు నిగమచారిత్రు
శాశ్వలోక . . .
విశ్వత శ్రీవత్సు జలజదళాక్షు
వివిధయోగాసీను, విబుధ విధాను
బహుదైత్యమదభంగు, ప్రణవాంతరంగు
నాశ్రితమునిసేవ్యు నాద్యంతభావ్యు
నాశ్రిత సురముఖ్యు నమృతభావాఖ్యు

* * * *

నిరుపమసుజ్ఞాననియమచాతుర్యు
వరకవికందాళ వరదయాచార్యు
సకలవిద్యాధుర్యు జలధిగాంభీర్యు
నకలంక సౌందర్యు నభినుతిజేసి

* * * *

ఎల్లలోకంబులు నెఱుంగఁగఁబోతి
ఎల్లప్రాణంబులు నెఱుకకు నిచ్చి
యిచ్చమైఁబతిఁగూడి యెగయఁకపోతి
యచ్చెరువునవ్రాలెనై యేకాంత మోము
వెలవెలంబాఱంగ వేగ రుచుకర—
పొలుపొంద ధూర్పునఁ బొడిచి యేతెంచె
బోరిఁబోరి తారకంబుల తెల్విమాసె
మరియుఁ జంద్రుని కాంతిమాసెనాలోన"

* * * *

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు.

ఇది నెం 1038 రున వర్ణితమైనదే. ఇందు గ్రంథకర్త తన యాచార్యుఁడగు కందాళ వరదయాచార్యునిఁ బేర్కొని యున్నాఁడే కాని తన పేరును చెప్ప లేదు.

No. 1040. కాటమరాజు చరిత్ర.

KĀṬAMĀRĀJUCARITRA.

Substance, paper. Size, 12 × 7¾ inches. Pages, 120. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, very old. Mode of writing, good but full of mistakes.

Complete.

Similar to the work described under No. 1031 *ante*.

Beginning ;

శ్రీజాహ్నవీగంగఁ జిత్తమునఁదలచి
రాజితంబుగ విష్ణురాజుకు మ్రొక్కి

*　　　*　　　*　　　*

హరిపాదసేవకుఁ డతి భక్తిపరుఁడు
గురుతైన కొమనాల గోత్రాబ్ధిచంద్రుఁ
డెనయంగ గంగుల యెల్లయమూర్తి
తనయుఁడు, సర్వనతగు సహోదరుఁడు
పినయెల్లయనువాఁడు ప్రియముతో జనుల
వలనొప్ప శ్రీనాథువచనపద్ధతిని
జెప్పెనుయదుశాస్త్రి చరిత యంతయును
వినుపింతు యాదవ వీరుల చరిత
యీ కథ యాదవ వీరపోట్లాట
ఆ కథ వృత్తాంతమది యెట్టిదనిన
శ్రీకరంబైనట్టి సృష్టి లోకమున
నాకాటరాజనుఘనత పుణ్యుండు

*　　　*　　　*　　　*

పగకునై పశువులఁ బాకనాట మేపి
పుల్లరి యియ్యక పొగలుచువచ్చి
వెలయ వైరంబున్న యెఱగడ్డపాటఁ
బల్లివాదిరాజుతోఁ బగదీర్తుననుచు

End :

అల్ల కాశీయాత్ర యటుపోయినట్టు
వల్లవులబత్తికెన్నవచ్చినదనుక
గంగనురణము కాపాడవలెనని రాజువేడంగ

*　　　*　　　*　　　*

సాధించిపగతులఁ జాల సమయించి
యరలేక యొఱగిరి యమరయాదవులు
రణము కాపాడితే నాకు రణభుక్తిగలదు

*　　　*　　　*　　　*

అని తలంచి గంగ యాపోతురాజు
వలదిరిగి యారణము బనరంగఁ జొచ్చి
వల్లవుల తిరుమందులమీఁదనైన నైనాన
శేషగిన్నెలో వీరసేసలు చేఁబట్టి
అందరిపై చిలికించి యపుడు ముద్రించి
యీగెవాలకుండ నీపె పెట్టకుండ

* * * *

కాంతిగలదేహాలు ఈరీతిఁగందువారకుండఁ
గా పాడుచుండెను రణవీరగంగ.

(వి-వి).—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులు మెండు. శైథిల్యము కలదు. దీని మాతృకలోఁ బెక్కులు గ్రంథ పాతములుగలవుగా బోలును. ఇట్టుఁ బెక్కుపట్టుల గ్రంథపాతములు వ్రాయకే విడువఁబడి యున్నవి.

కాటమ రాజు చరిత్రమని పేరుగల యీ ద్విపద వికారరచనమును కొమనాల గోత్రుఁడును గంగుల యెల్లయ కుమారుఁడును నగు పినయెల్లయ యనువాఁడు శ్రీనాథుని రచనము ననుసరించి రచియించెను. శ్రీనాథుని రచనమేదో యెఱుఁగరాదు. ఈ గ్రంథమున బట్టురాయబారపుఁబట్టు మిక్కిలి తక్కువగాను, ఎఱ్ఱగడ్డపాటి పోరాటము విషయము స్పష్టముగాను హెచ్చుగాను గలదు. బట్టు రాయబారము హెచ్చుగాఁగల రచనము వేఱొకటిగలదు. దానికి దీనికి రచనలోనే కాక కథావిషయమునను హెచ్చు తగ్గులుగలవు. ఇది తొలుత సరియయిన ద్విపద రచనములోనుండి పామరపాఠకులవశమై చెడిపోయి యుండును. ఈ కాటమ రాజు కథావిషయము లోకల్ రికార్డు 18 వాల్యంలోఁగలదు. చిత్రభాను సంవత్సర మాఘ బహుళామావాస్యా మంగళవారమునాఁడు ఎఱ్ఱగడ్డపాటి పోరాటమున సిద్ధయ తిక్కనయు రుద్రయయు రణరంగమున నొకరినొకరు నఱికికొని వీరస్వర్గమున కరిగినట్లిందుగలదు. దీనిఁబట్టి యుద్ధకాలము సరిగా నిర్ణయింపవచ్చును. లోకల్ రికార్డు 18 వ వాల్యంలో గల కాటమరాజు కథా వివరణమిది:—

" ఈ నల్లసిద్ధిదేవ చోళమహారాజు నెల్లూరి పట్టణమందు సింహాసనాధి రూఢుండై పృథివీ సామ్రాజ్యము సేయుచుండంగాను వారివద్ద రణతిక్కన అనే బ్రాహ్మణుడు సేనాధిపతి. ఇతనికి ఖడ్గ తిక్కన్న అని పేరుగలదు. అప్పుడు యాదవ వంశోద్భవుండైన కాటమరాజు, ఇతని పినతండ్రి పోలమరాజు, ఈ పోలమరాజు కొమారుడు కరి ఆవులరాజు వీరు లంకమల, పాలకొండ, నల్లమల, మొదలయిన పర్వత ప్రదేశమందు అరణ్యములో పచ్చిక పట్లను తమయొక్క విస్తారమైన గోగణమున సంరక్షణ చేసుకొంటూ నల్లసిద్ధి చోళ మహారాజుకు పుల్లరికిగానున్ను తమ మందలలో పుట్టే కోడెదూడలు కొన్ని యిచ్చేటట్టున్ను, వారి దేశమందలి వుండే పచ్చికపట్లును తమయొక్క విస్తారమైన గోగణమున సంరక్షణ చేసుకొంటూ నల్లసిద్ధి చోళ మహారాజుకు పుల్లరికిగానున్ను తమ మందలలో పుట్టే కోడె దూడలను కొన్ని యిచ్చేటట్టున్నూ వారి దేశమందలి వుండే కసువు పచ్చికపట్లు తమ గోగ్రాసముగా ఇచ్చేటట్టుగాను, నిర్ణయించుకొని కొంత సైన్యం అండలాలు ఏనుగులతో ప్రసిద్ధిగా వుండేవారు. మఱికొన్ని దినములకు క్షామదశవల్లను గోవులు గ్రామములలో యెక్కడెక్కడ ఉన్న సస్యాదులను మనుష్యుల అంకిలో నిలవక మేసేది గనుక ప్రజలు రాజుతో ఈ సంగతి విజ్ఞాపనం చేసుకొన్నయెడల " బీడు పచ్చికపట్లు యావత్తు కాటమరాజు వారి గోవులు మేపుకొనేలాగున మాటయిచ్చినాము. పైర్లు వారు మేపుకోవలసినది కాదు. అయినాగాని మీరు పైర్లు జాగ్రత్తచేసుకొనేది" అని శెలవు ఇచ్చి "మీరు పైరులు మేపవద్దు. బీడు పచ్చిక మేపుటకునేది" అని కాటమరాజుగారికిన్ని వ్రాసిపంపిరి. ఇదిగాక అరణ్య ప్రదేశములందుల కాటమరాజుగారి విస్తారమైన గోగణంతిరిగి మేస్తూవుండేది మొదలుకొని గోరక్షణార్థమై కాటమరాజువారు అగుపడ్డచోట క్రూరమృగములను వారేవధచేస్తూవచ్చేవారు గనుకనున్నూ అరణ్యమందు గోగోపాలకులయొక్క సమ్మర్దము విస్తారమైనందున సాధారణముగా మృగములు అరణ్యమందు నిలవక పోతూవచ్చినందుననున్నూ మృగవధచేసుకొని తత్సామాన్య వృత్తివల్లనుజీవనోపాయంకునివుండే కిరాతకులకు జీవనహాని అయినందుననున్ను ఆకిరాతకులు కాటమరాజుయందు ద్వేషులై ఉండిరి. అదిగాక నల్లసిద్ధి రాజుగారు వుంచుకొన్న భోగము దానివద్ద వక పెంపుడుచిలక వకనాటి కాలమందు పంజరములోనుంచి తప్పించుకొనివచ్చి అరణ్య శుకములనుకూడి కాటమరాజు ఆవుల మందలకు సామీప్యములకు సమూహాముగా వచ్చి ధ్వనులుచేయగా కొన్ని గోవులు బెదరి

ల్యాగలను కలగ తోకుర్కొని పారిపోయినవి. అప్పుడు కాటమరాజు పినతండ్రి అయిన పోలమరాజు చూచి బాణము సంధానంచేసి వేసినందున ఆ బాణం సమూహాములో ఉండే పెంపుడు చిలుకకు తగిలి ప్రాణంవిడిచెను. ఆ చిలుక కాళ్లలో గజ్జెలు, అందెలు వుండేది పోలమరాజు చూచి ఇది పెంపుడు చిలుక అని నిశ్చయంచేసెను. అంతట ఆసామీప్యమందున ఉన్న కిరాతకులు నల్లసిద్ధిరాజు ఉంచుకొని ఉన్న భోగము దానివద్దకు తీసుకొనిపోయి అగపర్చి నీ చిలుక తప్పివచ్చినంతట అన్యాయముగా కాటమరాజు తనతండ్రి అయిన పోలమరాజు బాణ ప్రయోగంచేసి చంపినాడని చెప్పినంతట అది చాలా దుఃఖస్థురాలై అరణ్యములో ఉండే క్రూరమృగాదులను వధచేసేటట్టుగాను వ్యాటలాడుతూ ఉండి కాటమరాజుగారి గోవులనున్ను వధించమని వుపదేశించెను. గనుక ఆ కిరాతకులు కాటమరాజు వద్దకువచ్చి మేము సామాన్య మృగములను వధ చేసుక జీవనం చేస్తున్నామని మనవి చేసినంతట కాటమరాజు అనుకూలించి శెల్వుయిచ్చినందున ఆకిరాతకులు అరణ్య మధ్యమందు మృగాదులను చంపినట్టుగా వుండి కొన్ని గోవులను గుండుతో వధచేసిరి. ఈ సమాచారములు కాటమరాజు విని చాలా ఆక్రోశముతో ఆకిరాతకులను చంపించి తదారభ్యం నల్లసిద్ధి రాజుగారికియిచ్చే పుల్లరి యివ్వకనిలిపెను. అంతట నల్లసిద్ధిరాజుగారు పుల్లరి యివ్వమని అందుకు ఆవుల మందలలో వుండే కోడెదూడలు తమకుతోలి అంపించమని వర్తమానం అంపించగా అందుకు కాటమ రాజుగారు మీ సీమలో మా ఆవుల మందకు నిరోపాదిగా వుండినట్టయితే మీకు పుల్లరి యివ్వవలసిన కర్తవ్యం, అటుగాక మీ దేశములో ఉండే కిరాతకులు మా యావుల మందకు వుపద్రవంచేసి కొన్ని ఆవులను నిష్కారణంగా వధించినారు గనుక మేము పుల్లరి యివ్వవలసిన నిమిత్తం లేదని ఖండనగా వ్రాసి పంపించినందున అదివరకు మందలలో ఉన్న కోడె దూడలను తోలుక రమ్మని కొంత సైన్యమును నల్ల సిద్ధిరాజు పంపించినందున వారువచ్చి కోడెలను తోలుకొని పోవచ్చినంతట కాటమరాజువారు వచ్చిన సైన్యములను లక్ష్యంచేయక తిరుగా కొట్టినారు. గనుక వారు తిరుగా నల్లసిద్ధిరాజు వద్దికిపోయి యా వర్తమానములు ఎఱుక చేసినంతట నల్లసిద్ధి చోళ మహారాజులుంగారు, ముఖ్యసేనాధిపతి అయిన రణ తిక్కన్నతో కూడా కొంత సైన్యమునుకూర్చి కాటమరాజువారు సమాధానముగా కోడెలు ఇచ్చినట్లైతే ఉత్తమం. అటుకాని పక్షమందు వారిమీద కార్య పెట్టితున్న కోడెలు యావత్తు మళ్లించుక రమ్మని పంపించిరి. అదే

ప్రకారం సేనాధిపతి రణతిక్కన్న వచ్చి సమాధానంగానే విహితంతో
యెప్పుడూ వచ్చేప్రకారం మందలలో కోడెలను, ఇప్పించమని కాటమ
రాజువద్ద వర్తమానం అంపించగా వారు అనుకూలించక ప్రతి ఘటించి
ఉత్తరవు ఇచ్చినందున కార్య తిక్కన్న యుద్ధసన్నద్ధుడాయెను. ఈ
యత్నము విని కాటమరాజువారున్ను వారికి విహితులైన వారిని కొంద
రిని సహాయముగా కూర్చుకొని బలిమిగల ఆవులు మేలైన కోడెలు
సహా వెంటకూర్చుకొని యుద్ధసన్నాహమై నిలిచిరి గనుక ఉభయపక్ష
ములవారికి అఘోరమైన యుద్ధమాయెను. ఆ యుద్ధసమయమందు
కాటమరాజు వారి గోవులు యుద్ధభూమిని వచ్చినిలిచి యెదిరి సైన్య
ములో కొంతమందిని హతంచేసినవి. అంతట రణతిక్కన కార్యం
నిర్వహించలేక తిరిగీ స్థళంలోకి లేచిపోయను. ఇంటివద్ద భోజన
సమయమందు తిక్కన్న భార్యను తాను స్నానంచేసే రహస్యస్థళమందు
నాకు నీళ్లు ఉంచిన కారణంయేమి. అని అడిగినంతట తిక్కన భార్య
ప్రత్యుత్తరం ఇచ్చిన క్రమం. ఏ స్థళం అయితే యేమి, రూపభేదంవల్ల
విశేషంలేదు గనుక ఇక్కడనే స్నానం చేయవచ్చును అని చెప్పి
నంతట తాను కార్యంలోనుంచి తిరిగి వచ్చినందున భార్య ఆ మాట చెప్పి
నది అని తెలుసుకొని స్నానాంతరము భోజనసమయమందు తిక్కనకు
తల్లి విరిగినపాలు వడ్డించినందున అతను చూచి విరిగిన పాలు వడ్డించిన
కారణం యేమని అడుగగా, ఈదినమందు మన గోవులున్ను మేతకు
నీవు పోయిన పొలానికే పోయివచ్చినవి అని చెప్పినది గనుక తాను
కార్యక్రమములోనుంచి విరిగి వచ్చినందున యిందుకు దృష్టాంతముగా
తల్లి ఆమాట చెప్పినది అని గ్రహించినవాడై భోజనోత్తరమందు తిరుగా
కొంత సైన్యమునుకూర్చుకొని యుద్ధానికి పొయ్యేటప్పుడు తల్లిని తన
భార్యను పిలిచి పూర్వమున పఖ భట్రాజు నామీద కృతిగా పక పద్యం
చెప్పవలెనని ఉద్దేశించి నాల్గు చరణములు చెప్పినాడు. అది యేదంటే

* * * *

ఈ ప్రకారము భట్రాజు పద్యము పూర్ణంగా నాల్గు యతి గీతలు
రణతిక్కని తల్లివద్దికి పోయి చెప్పగా ఆమె బహు సంతోషురాలైనా
నా గర్భవాసమందున పుట్టిన పుత్రుండు. సుపుత్రుండని భట్రాజు రణ
తిక్కన పూర్వమందు చెప్పిన ప్రకారంగానే నాల్గువేల వరహాలు
భట్రాజుకు ఇచ్చి మరిన్ని తగిన బహుమతులున్నూచేసెను. అంతట
రణతిక్కనయొక్క భార్య తన పతి అయిన రణతిక్కనతో సహగ
మనంచేసే నిమిత్తమై సచేల స్నానముచేసి అనేక దానములున్ను

బ్రాహ్మలకు ఇబ్చి రణభూమిని ప్రదక్షిణ నమస్కారములు చేసి తనపతి యొక్క కళేబరము గురుతు కనపడక ఉన్నందున స్వామిని ప్రార్థించి నేను పతివ్రతనైతే పతియొక్క శిరస్సు కనుపడునని నిశ్చయంచేసుకొని రణ తిక్క అని నంతట

ఆరణ తిక్కన్న శిరస్సు యుద్ధభూమిని పడియున్న కళేబరముల మధ్యనుంచి పైకి యెగిసిపడినది గనుక ఆ శిరస్సు గుర్తుపెట్టి తీసుకువచ్చి అందుతోకూడా అనుగమనం చేసినది. కాటమరాజు వారి సైన్యములో హాత శేషమైన యాదవులు యుద్ధరంగంబునందు తమతోకూడా నిల్చిన శత్రువులను హతంచేసినవారియొక్క రూపము శిలలపైన చెక్కించి వీరులు అనే ప్రతిమలు తాలూకు మజుకూరు నగిలపోయి కట్టుమాజే కుంభగిరి అనే గ్రామములోను ఉన్నవి. ఇదిగాక యుద్ధరంగంబున ప్రాణంబువదలి సద్గతినిపొందిన గోగణములయొక్క శిరస్సులు శృంగములతోకూడా తీసుకవచ్చి వాటికి పసుపురాచి నిత్య సాంబ్రాణిధూపములు ఇచ్చి ఇండ్లలో ఉంచుకుని ఇదిగాక గోవులు ఆకృతిగా శిలలపై చెక్కించి అవిన్ని ఒక స్థళమందువుంచి పూజచేస్తున్నారు. ఆ శిలలు వుంచిన స్థలానకు జనులు ఆవులమాలె అని చెప్పుకుంటున్నారు. ఆ ఆవుల మాలెవద్ద పైనచెప్పిన యాదవులు ప్రతి సంవత్సరమున్ను తాళమేళములు పంబజోళ్లు, వీరతాళ్లు, జమిడికెలు, పురవనమద్దెళలు, ఈ వాద్యములతో సంభ్రమంచేస్తున్నారు. ఈ సంభ్రమానకు వారి సంబంధికులైనవారున్ను వారు కట్టించిన ఆవుల మాలెయందు, అభిమానంగలవారు యెంతదూరంలో ఉన్నాగాని వారిని కాటమరాజుగారి పాంగెస్తులని వాడుతున్నారు. ఆలాగంటి పాంగ్యస్తులు, అయినవారికి పసుపుగుడ్డను అక్షంతలు గట్టి సంభ్రమంచేసేదినం నిర్ణయం చెప్పిపంపించి వారిని పిల్వనంపించి అందరు గుంపుగూడి ఆవుల మాలెవద్ద సంభ్రమము చేసేటప్పుడు పాంగ్యస్తులు అయినవారిలో వారివారికి తానకములు అనే నిర్ణయము కలవు. " . . . . "

No. **1041.*** కాటమరాజుచరిత్ర (భట్టురాయబారము.)

KĀṬAMARĀJUCARITRA (BHAṬṬURĀYABĀRAMU.)

Substance, paper. Size, $10\frac{5}{8} \times 8\frac{3}{8}$ inches. Pages, 63. Lines, 19 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Contains the embassy portion complete.

A romantic poem in the Dvipada metre, on the embassy sent through Bhaṭṭu by Nallasiddhacōla, chieftain of Nellore, to Kāṭamarāju, a shepherd Zamindar, demanding the payment of the taxes due from him for grazing the cattle on the king's land. Kāṭamarāju refused to pay the taxes with the result that a battle took place between them at Erragaḍḍapādu. For other particulars regarding the story, etc., vide No. 1038 *ante*.

Beginning:

బ్రహ్మోయువుర నీకు బహుకుటుంబాధార
రమణతో యాదవ రాజచంద్ర
శుభమస్తురా నీకు సమరనిశ్శంకసా
హసవిక్రమా అసహాయశూర

* * * *

జయమస్తురా నీకు జననాథమఱియును
కరుణింపుయాదవ కార్యఘనుఁడ

* * * *

జయగుణశాలి జయవీరసర్వజ్ఞ
జయ పెద్దిరాజుకు జనపాలతనయ

End:

వేగమెమీసిద్ధిరాజు వెడలిరమ్మనము
పట్టుకొకపాగొట్టుకు పలుపుగా మెలఁచి
నీకుఁబెట్టుట కాదు మీతల్లియెఱుఁగు
సిద్ధిరాజుఁకు దా మెనపలుపు
అనియిల్లుభట్టుతోఁ జెప్పియందఱుఁగూడ
వినయమునకట్నాలు ఇప్పించిభట్టు
పంపించెపశుపతి ప్రజలెల్లమెచ్చ॥
అప్పుడుసంతోష అతివైభవముల
వచ్చెను నెల్లూరు వడివేగభట్టు
ఇచ్చెనుశంభుండు ఇహపరసుఖము॥

Colophon:

ఇదివిన్నవ్రాసిన నిష్టభోగములు
సదయుఁడైయిచ్చును సర్వేశ్వరుండు
కాటభూపాలుని కథ యెవ్వరైన
వాటంబుగా విన్న వసుధేశ్వరులకు
రాయబారం బని రంజిల్లుజగతి

ఆయురారోగ్యసౌ భాగ్యంబుగల్గి
పూజ్యమైయాకథ పూర్ణంబునందె.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథి ల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

నెల్లూరిప్రభువగు నల్లసిద్ధిచోళుని బీళ్లలోఁ బసువులమేపుకొని పుల్లరి యియ్యక తగవాడుచున్న యాదవ రాజగు కాటమరాజుదగ్గఱకు నల్లసిద్ధి చోళుఁడుఁ రాయబారినిగా నొకభట్టును బంపుటయు, నాభట్టును గాటమరాజు గర్వించి వెడల నడుచుటయు నిందలికథ. ఇది కాటమ రాజు కథలోనిభాగము. దీని తర్వాతిభాగమునకు 'ఎఱగడ్డపాటి పోరాట' మనిపేరు. ఇది మంజరిగానో ద్విపద వికారమగు నొక పాటగానో తొలుత రచితమైయుండును. పామరులనోళ్లనుండి మాఱుచుమాఱుచు వికారమును బొందిపొంది లిఖితమైనదిగాన తొల్లిటి రచనమిందుఁ జాలఁగాఁ దాగ్గి రయినది. దీని రచయితపే రెందు గాన రాదు.

No. 1042. కాటమరాజుచరిత్ర.

KĀṬAMARĀJUCARITRA.

Substance, paper. Size, $13\frac{1}{8} \times 8$ inches. Pages, 32. Lines, 34 on a page. Character, Telugu. Condition, much injured. Appearance very old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతమంచిదేకాని తప్పులు మెండు. శైథిల్యము గ్రంథపాతములు అధికముగాఁ గలవు.

ఇది నెం 1041 రున వర్ణితమైనదే. ఇందీ యితరగ్రంథము లున్నవి :—1*a*. చాటుపద్యములు, 24*a*, ఎఱగడ్డపాటి పోరాటము.

No. 1043. కాటమరాజుచరిత్ర (భట్టురాయబారము.)

KĀṬAMARĀJUCARITRA (BHAṬṬURĀYABĀRAMU).

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8$ inches. Pages, 92. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as the above.

The MS. is dated 10th August 1842. English notes by Mr. C. P. Brown are found throughout the MS.

The following note is found in the beginning of the MS. :—

"The occurrences described in this poem took place at the time when Bhuja Bala Vīra Nalla Siddha Dēva Chola Maharaz (a little baron with a long name *) ruled Neloor. And it has been ascertained that this was in the year 1081 of Śālivāhana or A.D. 1157.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఈ ప్రతి 1842 వ సం॥ ఆగస్టు 10 వ తేదికి వ్రాయింపఁబడినదట! బ్రౌను దొరగారి యింగ్లీషు టిప్పణి యిం దక్కడక్కడ గలదు. భుజబలవీరనల్లసిద్ధిదేవచోళమహారాజు నెల్లూరి నేలుచుండగా శా.శ. 1081. క్రీ. 1157 ఈ గ్రంథ కథార్థము జరిగినదని, ఈగంత ప్రభువు "ఏనుగంత పేరు"గా పై మహారాజు విషయమున్నదని, మేకంజీ[?]లైబ్రరిలోని మాతృకనుబట్టి యిది వ్రాయఁబడినదని దీనికి మఱొక ప్రతి కలదని, రెండును భిన్నములని, ఇందలి కథయెల్ల లోకల్ రికార్డ్సు 18 వ వాల్యూంలో గలవని బ్రౌను దొరగారు వ్రాసిరి.

ఇది నె 1041 రున వర్ణితమే. 48*a*. ఎఱగడ్డపాటి పోరటము ఇందుఁగలదు.

No. 1044. కాటమరాజు చరిత్ర.

KĀṬAMARĀJUCARITRA.

Substance, palm-leaf. Size, 15⅓ × 1¼ inches. Pages, 142. Lines, 7 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete but breaks off in many places.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రమే. కాని గ్రంథపాతము లెక్కువ. వ్రాంత తిన్ననిదే. తప్పులు హెచ్చు.

ఇది నె 1040 రున వర్ణితమైనదే.

---

* "ఈగంత ప్రభువు, ఏనుగంత పేరు".

"ఇందుకు మాతృక—Mackenzie నెం 2 రు".

No. 1045. కామేశ్వరీ చరిత్రము.
KĀMĒŚVARĪCARITRAMU.

Substance, paper. Size, 12 × 7¼ inches. Pages, 115. Lines, 17 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete.

A poem in the Dvipada metre narrating the story of the marriage of Kāmēśvarī also known as Ādilakṣmī with Lord Kṛṣṇa. A full sketch of the story in English is given in the description of the work "Ādilakṣmīvilāsamu" described under No. 388 *ante*: The author Rēṭūri Bhāvanāmātya a disciple of Addaṅki Śiṅgarācārya, was the son of Nācārama and Rāmadhīmaṇi, who was the son of Pregaḍayāmātya of Śrīvatsagōtra.

Beginning:

శ్రీకామినీకాంతు శ్రితగుణవంతు
లోకైకసంస్తుత్యు లోకైకనిత్యు

*　　　*　　　*　　　*

నయకీర్తి రెట్టూరి నరసింహమూర్తి
ప్రియమొప్పనుతియించి పేర్మిఁదలంచి

*　　　*　　　*　　　*

హద్దు (?) గామద్గురుండైె దనరునట్టి
యద్దంకి శ్రీసింగరాచార్యుఁదలఁచి

ద్విపదగా నొకకథ తెనిఁగింపఁబూని
యపరిమితానంద మందియున్నంత
శ్రీమహాలక్ష్మి యాశ్రితకల్పవల్లి
ప్రేమతో మమ్ముఁబ్రోవఁ బేర్మిఁదలంచి
కలలోనఁ తనరూపు కరుణించిచూపి
పలుమారు పలికె తాత్పర్యంబుమీఱ
నేమించివినుమన్న నెఱ్రగుంటిచెఱువు
కామేశ్వరినసంగఁ గలమహావేల్ప
శ్రీరామచంద్రుని చేతిశాపమున
ధారుణిఁ బుట్టితిఁ దప్ప దీమాట
శ్రీకృష్ణదేవుని చెలిమిగోరుచును
నాకుఁదోడైన కన్యలుమఱిఁ గలరు

*　　　*　　　*　　　*

కరమొప్ప రేటూరి గంగమంత్రీంద్ర
యురవొప్పననుఁగొల్తు రెల్లకాలంబు
నీకవిత్వప్రౌఢి నెలకొననిపుడు
నాకథయెల్ల మన్ననలారఁ జెప్పు
మనువొంద నీకు నిష్టార్థంబు గలుగు
ఘనతతో నిచ్చితిఁ గైకొమ్ము వేగ
నిరువొందనిందున కెఱుకమీతల్లి
కురులపైనిల్చితిఁ గొలువుమీ నన్ను
అని ప్రసన్నతఁ బలికి యాజాడఁ దెల్ప
నొనరంగ సాష్టాంగమొరగినవాఁడ
తెలిసి మేల్కొని మహో దృఢచిత్తమలర
విలసితంబైనట్టి వేడ్క రచింప
రీతిగాఁ గామేశ్వరీ చరిత్రంబు
బ్రాతిఁ జెప్పెద సమర్పణ సేయఁగోరి
శ్రీవత్సగోత్రుండఁ జెలువంబుగాను
భావయామాత్యుఁడ భవ్యమానసుఁడ
బ్రహ్మాండమన్వయ ప్రభునిసత్కవిని
బ్రహ్మకటాక్షంబుఁ బడసినవారు
మహిలోనఁ బ్రెగడయ మంత్రిపౌత్రుండ
మహికెక్కు రామార్థిమని పుత్రుండ
ననువొంద నాంచారమాంబకు సుతుఁడ
నొనర రెట్టూరిపురి నెప్పునవాఁడ
సాంద్రమై మద్వంశ చంద్రలక్ష్మీప
తీంద్రకీర్తుల మెఱుంగెక్కినవాఁడ

* * * *

ఆముక గుంటచె ర్వంమున్న కుంచ
కామేశ్వరికి నియ్యఁగా వేడ్కఁ బూని
సరసత రచియింప సమకట్టినట్టి
కరమొప్పుతత్కథా క్రమ మెట్టిదనిన.

End:

అనియిట్లు సూతుఁ డయ్యఖిలమౌనులకు
వినుపించి యీకామవల్లిచరిత్ర

ఆమహాశ్రీపేర నబ్జాక్షిపేరఁ
గామారిసుతపేర ఘనశక్తిపేర

*   *   *   *

ఆరూఢినిలువేల్పై తమ కెపుడు
ప్రేమమిచ్చినగుంట చెరువునఁ గుంచ
కామేశ్వరను పేరు గలవేల్పుపేర
నంకితం బొనరించి యఖిలకవీంద్రు
లంకించి మేలుమేలౌనని పొగడ

Colophon:

పావనచరితుండు పరగ రేటూరి
భావయామాత్యుండు ప్రస్తుతి కెక్క
భూచక్రమందు నీపుణ్యచరిత్ర
మాచంద్రతారాకర్కమై యొప్పఁ జేసె

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే కాని తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

'ఆదిలక్ష్మి కామేశ్వరి' యని 'కామవల్లి' యని 'అకర్కలు' అని బ్రాహ్మణాదివర్ణములవారిచే నిలువేల్పుగా నారాధింపఁబడు కామేశ్వరీదేవి యొక్క యవతారాది చరిత్ర మిందు వర్ణింపఁబడినది. శ్రీరామచంద్ర మూర్తిని, ఆదిలక్ష్మి మోహించి యిష్టార్థసిద్ధి లేమిచేఁ గోపించి కృష్ణావతారమందునట్లు శపించి, కామేశ్వరిగాఁ దానవతరించునట్లు శపింపఁబడి, యల్లే సప్తకన్యలుగా నవతరించి శ్రీకృష్ణావతారమందిన తన ప్రియుని బొందఁజాలక లోకమున ననేకుల కిలువేల్పుగా నర్చింపఁబడుచు వారి కిష్టార్థములిచ్చుచు, విరహ వ్యథ నోర్చుచు వెలయుచున్న కథా విధ మిందు వర్ణితమయ్యెను. ఆదిలక్ష్మి విలాసమను పేర నె 388 రున వర్ణితమయిన గ్రంథములోని కథయు నిదియే. అది పద్య కృతి.

దీనిని శ్రీవత్సగోత్రుఁడు పెగడయామాత్యుని పౌత్రుఁడు, నాంచారమా రామధీమణుల పుత్రుడు, అద్దంకి సింగరాచార్యుని శిష్యుఁడు నగు రేటూరి భావనామాత్యుఁడు రచియించెను.

గుంటుచెఱువు నుంచె కామేశ్వరీదేవి కీకృతి సమర్పింపఁబడినది. గుంటచెఱువు గ్రామ నామము గావచ్చును. కామేశ్వరీదేవి డెబ్బది రెండు స్థానకములందు వెలసినట్లిందుఁ గలదు.

No. 1046. కుశలవోపాఖ్యానము.
KUŚALAVŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, 8 × 6¼ inches. Pages, 310. Lines, 12 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A poem in Dvipada metre describing the story of Kuśa and Lava as found in the Jaimiuibhārata. The author Lāvanūri Rāmanārya was the son of Aulalamantri and belonged to Nandavarika sect of Brahmans. For other particulars see the extracts given below.

Beginning:

ద్విపద. ప్రాచీన వేదమార్గ ప్రతిష్ఠాప
నాచార్యు శ్రీసింగరాచార్య పౌత్రు
* * * *
నిరుపమ సత్కృపానిధి వింజమూరి
తిరుమలాచార్యుఁ గీర్తిం . . . .
అనఘుఁ డౌబళమంత్రి యఖిలనియోగి
జనసేవ్యుఁ డెవ్వని జనకుఁడై వెలయు
అరయు నెవ్వనిమామ యనదంగ . . .
* * * *
ధాత్రిలో నెవ్వఁడుత్తముఁడు వసిష్ఠ
గోత్రుఁడై యున్నతిఁ గొమరుదీపింప
భూతలంబున నందపురవంశఘనుఁడు
ఆలోకసుతునకు నతిపుణ్యునైన
* * * *
అనఘుబ్రహ్మశిష్ట నామాత్యవరుల
యనుజుని దుర్గాంకు నగ్రసంభవుని
మండితగుణశాలి సూచయప్రోలి
నరసుత చిలుకల నారయపుత్రి
చిరకీర్తినికురుంబ సిరియమాంబకును
నెమ్మి రెట్టింప జనించె నయ్యె . . .
విను తాకళంకుఁడై విలసిల్లునట్టి
మనుతండ్రి నౌబళామాత్యు భావింతు
* * * *

మూర్తురఁ గెలిచి రామాయణచక్ర
వర్తినాఁ గీర్తిపై వర్తించువాఁడ
కవిరామనార్య విఖ్యాతాహ్వయుండ

*　　　*　　　*　　　*

తన కథకంటె నందనుల చరిత్ర
వినుటతండ్రికిఁ గడు వేడుక గాన
దశరథసుతునకుఁ దనకథకంటెఁ
గుశలవ మీకథ కూర్మిఘటించు
ననుచు నంతర్యామి యగు నీశ్వరుండు
ననుఁ బ్రబోధించిన నంచితభక్తి
శ్రీయురంబునఁ గల్గి చెన్నొందు హరికి

*　　　*　　　*　　　*

మేఘనీలద్యుతి మెయి విలసిల్లు
రాఘవునకును మార్గణ లాఘవునకు
వెలయ విన్నపముగా ద్విపదరూపమునఁ
బలికెదఁ గుశలవోపాఖ్యాన మెలమి.

End :

జనకజతో ననుజన్ములతోడ
ననురాగమును బొంది యారామవిభుఁడు
క్రతువిశేషంబులు గావించి విప్ర
తతులకు దక్షిణల్తనియంగ నిచ్చి
తనకీర్తిచంద్రిక ధరయెల్ల నిండ
జనలోకచంద్రుండు జగ మేలుచుండె

*　　　*　　　*　　　*

ఎప్పుడు నీకథ నేనరోత్తములు
చెప్పిన వినిన వ్రాసినఁ బేరుకొనిన

*　　　*　　　*　　　*

దురితవిముక్తులై తోయజనయను
కరుణఁ గాంతురు నిత్యకైవల్యపదము

ననుచు సూతుఁడు చెప్ప నాశౌనకాది
మును లందఱును డెందముల మెచ్చి రనుచుఁ

Colophon :

గృతులకు నెక్కు సంగీత సాహిత్య
చతురుండఁ దిరుమలాచార్య శిష్యుండ
నతలోకుఁ డగునంద నగరాగ్రహార
పతి లావనూరి యాబళమంత్రిసుతుఁడ
రామకథా విశారదుఁడైన సుకవి
రామనార్యుఁడఁ గవిరాజ మిత్రుండ
నీకుఁ బ్రియంబుగా నృపసార్వభౌమ
కాకుత్స్థకులరామ కల్యాణనామ
సమధురరీతిమై జైమినిభార
తమున విస్తరమునఁ దనరు వైఖరుల
నలవడఁ గుశలవోపాఖ్యానకమునఁ
బలికితి నుత్తర భాగంబు వినుము
ఆచంద్రతారార్క మాచక్రవాళ
మాచంద్రశేఖర మైయొప్పుఁగాక.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు పెక్కులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు. అవతారిక యసంపూర్ణముగా నున్నది.

సీతారాముల కుమారులగు కుశలవుల చరిత్ర మిందు జైమినిభారత ప్రోక్తమగు తీరున వర్ణితమైనది. నందవరిక బ్రాహ్మణుఁడగు లావనూరి రామనార్యుఁడు దీనికిఁ గర్త. ఈతని తండ్రి యాబళమంత్రి. విశేషముల కుదాహృత గ్రంథభాగములఁ జూచునది.

No. 1047. కుశలవోపాఖ్యానము.

KUŚALAVŌPĀKHYĀNAMU.

Substance, paper. Size, $8\frac{5}{8} \times 6\frac{4}{8}$ inches. **Pages**, 38. **Lines**, 14 on a **page**. Character, Telugu. Condition, slightly injured. Appearance, fair. Mode of writing, very good but not free from **mistakes**.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. **1048.** కుశలవోపాఖ్యానము.

KUŚALAVŌPĀKHYĀNAMU.

ubstance, palm-leaf. Size, 13¾ × 1¼ inches. Pages, 223. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అస్రమగము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు. గ్రంథాది నించుమించుగా నిర్వది పత్రములు లేవు.

పూర్వమువలె.

No. **1049**. గంగావివాహము.

GAṄGĀVIVĀHAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 43. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, very bad and full of mistakes.

Complete.

A poem in Dvipada metre describing the marriage of Gaṅgā, born as the daughter of a fisherman, with God Śīva. The author Citāru Gaṅgādhara was the son of Vīrayya and Mallamāmba and grandson of Nāgaliṅgayya and Sōmāmba of Jaṅgama sect. The work is dedicated to God Rāmēśvara worshipped at Ciricakōḍūru.

Date of transcription—Thursday, the thirteenth day of the dark fortnight of the lunar month Āśvayuja in the year Saumya. Name of the scribe—Pandiri Nandayaliṅgam who copied from a MS. of Enugapilli Vēṅkaṭarāmuḍu. The MS. under notice was transcribed from the MS. of Nandayaliṅgam by Śivaliṅgam who was a disciple of Parvatāla Mallēśvara.

Beginning :

శ్రీకరసత్సూత్ర శంభుకరపుత్త్ర
కాకోదరస్తోత్ర కాళికాపుత్త్ర
సోమార్కశశినేత్ర సుస్థిరగాత్ర
బ్రహ్మాండచారిత్ర పరమపవిత్ర
కామితఫలదాక్ష కరుణాకటాక్ష
దక్షగర్వితశిక్ష ధర్మసంరక్ష

* * * *

విద్యల మొదలైన విఘ్నేశ్వరునికి
కడియపుటట్లను గమ్మచంద్రాలు
పచ్చితేనియ మంచి పంచదారయును

* * * *

శైవమార్గము లన్ని చేకొని తెలిసి
గంగావివాహంబు గలదు సంస్కృతుల
తెలుఁగున ద్విపదగాఁ దెల్లమిపఱచి
శాస్త్రియుక్తముగాను జాణత తనర
చిరిచకోడూర్పురీ క్షేత్రనివాసు
రామేశ్వరునిఁ గృతిరాజుఁగాఁ జేసి
వినిపింతు మద్వంశ విధ మెట్టిదనిన
జంగమరాయండు సద్గుణోన్నతుఁడు
నగధైర్యుఁ డైనట్టి నాగలింగయ్య
తరుణిమణిసోమాంబ తనయుఁడై వీర
యకువాణి నిజరాణి యగు మల్లమాంబ
పెక్కునోములు నోఁచి ప్రియమర్థిఁగనిన
చక్కనితనయులు సద్ధర్మపరులు
మల్లయ్య వీరయ్య మహనీయఘనులు
అతిశాంతు లీముద్దు లనుజులతోడ
బుట్టిన శ్రేష్ఠుండు పురుషరత్నంబు
సరసప్రవీణుండు సద్గోష్ఠితోను
ఘనుఁడైన చిత్తారు గంగాధరుండు
విరచితంబుగ నార్య వేదోక్తమైన
యీగంగకల్యాణ మిదియెట్టిదనిన
వినిపింతు నీకథ వీరశైవులకు.

End:

కరమొప్ప చిత్తారు గంగాధరయ్యా
విరచితంబుగ సర్వవేదోక్తమైన
స్కాందపురాణాది కథల నున్నట్టి
యీగంగకళ్యాణ మెవ్వరు నైన
చదివిన విన్నను సర్వేశుకృపను
సిరియు నాయువు గల్గి చెన్నుమీఱుచును
కరితురగభట సంఘములు సేవింప
పుత్రపౌత్రులతోను భూచక్రమందు

* * * *

శ్రీగంగ యెన్నాళ్లు సృష్టి యెన్నాళ్లు
భూచక్రమునను నీ పుణ్యచారిత్ర
ఆచంద్రతారార్కమై యుండు నెలమి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది గాదు. తప్పులు గలవు. శైథిల్య మించుక కలదు. గ్రంథపాతములు లేవు.

పంబారిలో జాలరికన్యయై వెలసిన గంగాదేవిని శివుఁడు పెండ్లాడుట యిందలి కథ. ఈ కథావిషయము కొంత పౌరాణికముగాను కొంత దేశీయముగాను గలదు. చిత్తారు గంగాధరుఁడు దీని రచియించెను. చిరిచ కోడూరిపురమున వెలసిన రామేశ్వరస్వామి కిది సమర్పితము. విశేషముల కుదాహృత గ్రంథభాగములఁ జూచునది.

గ్రంథాంతమం దిట్లు గలదు:

"సౌమ్యనామ సం॥ ఆశ్వీజ బహుళ ౧౩ గు॥ వరకు పసగపిల్లి వెంకట్రాముడు పౌస్తకంలోవున్న క్రమానను పందిరి నందయలింగం వ్రాశెను. ఈ నందయలింగం పౌస్తకంలోఉన్న క్రమానను పురాణం పర్వతాల మల్లేశ్వరస్వామి శిష్యుఁడు, శివభక్తుల శివలింగం గంగావివాహం సంపూర్ణంగా వ్రాశెను."

No. 1050. గంగావివాహము.

GAṄGĀVIVĀHAMU.

Substance, palm-leaf. Size, 18 × 1¼ inches. Pages, 30. **Lines**, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Begins or fol 1*a*. The other works herein are : Caturvēdasāramu 17*a*, Cāṭupadyamulu 58*a*, Ghanaśivarājayōgamu 60*a*, Bhavānīśaṅkaravacanamulu 68.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఈ పుస్తకమున నీక్రింది గ్రంథములును గలవు : 17*a* చతుర్వేదసారము, 58*a* చాటుపద్యములు, 60*a* ఘనశివరాజయోగము,68 భవానీశంకరవచనములు.

No. **1051.** చొక్కనాథచరిత్ర.

COKKANĀTHACARITRA.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 7\frac{7}{8}$ inches. Pages, 644. Lines, 18 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

A poem in Dvipada metre describing the sixty-four wonderful and miraculous sports of God Cokkanātha, otherwise known as Sundarēśvara, worshipped at Madura. This poem consists of nine Āśvāsas and is based upon the Madhurākhaṇḍa of the Hālāsyamāhātmya.

The author Paccakappurapu Tiruvēṅgaḷakavi was the son of Tipparāju and belonged to Baṭṭu caste. Timmarāju, grand-father of the author, and Ayyalarāju, younger brother of Timmarāju, were appreciated by the Kannaḍa king Prauḍharāya and got the title " Paccakappurapuvāru". The work is dedicated to Pedarāmanṛpāla, elder brother of Cinarāmanṛpāla, at the instance of the latter. For other particulars see the Telugu extracts given below.

The following note of Mr. C. P. Brown is found at the beginning of the manuscript :—

"This is a collection of 64 Tales or Legends (లీలలు) intended to describe the miracles or pranks of the god Śiva—It pretends to be translated from Sanskrit. It is also met with in Tamil. The Telugu style is low and easy enough."

Beginning:

ద్విపద. శ్రీగణనాథుఁ బూజితలోకనాథుఁ
ప్రాగల్భ్యబుద్ధిసం ప్రాప్తసంసిద్ధి

. . . .

దంతవక్త్రుని నేకదంతుని మదిని
జింతించి యిష్టార్థ సిద్ధిగాఁ గొల్చి

. . . .

బిరుదు వేములవాడభీము నన్నయను
అరయఁ దిక్కన నెఱ్ఱనార్యు శ్రీనాథు
నిలఁ గల్గు కవులనునెల్ల సద్భక్తి
విలసితసద్వాక్య వితతి నుతించి
యే కృతిఁజెప్పిన నిష్టార్థసిద్ధి
యాకృతి రచియింప నతిభక్తిఁబూని
శ్రీకరంబైయొప్పు చెయ్యేటిదరిని
వె(ఒ?)రవా(పా?)ండువారి యందోరుగంటమ్మఁ
బరమకళ్యాణి శాంభవి నేకపర
నాదిపరంజ్యోతి నఖిలైకమాత
నాదరంబుగ భక్తి నాత్మ భావించి
యేఁ జేయు కృతికిని నినుఁడైనవాఁడు
రాజపూజితుఁడును రణవిజయుండు

. . . .

వినయవివేక సద్వినుత సుస్థిరుఁడు
మనుజేంద్రుఁ డఖిలసామ్రాజ్య వైభవుఁడు
నిబిడశౌర్యౌదార్య నిజకీర్తులందుఁ
బ్రబలిన చినరామ పార్థివేశ్వరుఁడు
ఒకనాఁడు నాత్మనుద్యోగంబు కల్మిఁ
బ్రకటితవైభవ పారీణుఁ డగుచు

. . . .

నిటలాక్షుపదభక్తి నియతిఁ బెంపొందు
భటవంశమున మెచ్చు పచ్చకప్పురము
తిప్పరాజ సుతుండు తిరువెంగళుండు
చెప్పంగ నేర్చుఁ బ్రసిద్ధంబుగాఁగ

నని విన్నవించిన నా చిన్నరామ
మనుజేంద్రుఁ డధిక సమ్మదముతో నపుడు
ననుఁ బిలిపించి మన్నన గారవించి.
వినుతించి కర్పూర విడియంబు లిచ్చి
యనఘుండు మీతాత యగు తిమ్మరాజు
తన తమ్ముఁ డయ్యలుఁ దాను నిమ్మహిని
బ్రౌఢుఁడై చదువులఁ బరగ మెప్పించె
ప్రౌఢరాయలచేతఁ బచ్చకప్పురము
రా జనంగాఁ దిమ్మరాజుకుఁ దిప్ప
రా జుదయించె విరాజితమ్ముగను
రాజుల మెప్పించె రసికుఁ డాతని త
నూజుఁడ వార్యసన్నుత కవీంద్రుఁడవు
ప్రావీణ్య మతివి శోభనకవి వీవ
కావున నీవొకట కావ్యంబు మాకు
ద్విపదభావంబునఁ జెలివొంది మిగుల
నుపమగా సత్కావ్య ముల్లంబు లలర
మధురవాక్యంబుల మదిఁ గొనియాడ
మధురాపురేశు నిర్మలపుణ్య చరిత
చౌషష్టిలీలావిలాసంబు లాంధ్ర
భాషను బెదరామ పార్థివు పేర
సుచరిత్ర వైభవ సుత్రాము పేర
రచియించి విఖ్యాతి రాఁజేయు ముర్వి
నని యానతిచ్చిన నా మహారాజు
ననుపమ మధురవాక్యములకు మెచ్చి

. . . .

చెలఁగుచు నుపమా(సూ)?రి సింహంబు పేరఁ
బురుషోత్తమధ్యానపూర్ణాత్ము పేరఁ
దగు గొల్ల బసవేంద్రు తనయుని పేర
సుగుణాఢ్య పరసతీ సోదరు పేర
ఘనత స్వామిద్రోహగండని పేరఁ
జినరామవిభునికి జ్యేష్ఠుని పేర
దీపించు నచ్యుత దేవరాయ ప్ర

తాపదక్షిణబాహు దండాంకు పేరఁ
జతురత నీకావ్య సారంబునకును
బతియైన పెదరామ పార్థివు పేగ
. . . .
గల్పాంతరస్థాయి గావించి వెలయఁ
గల్పింతు నా కథాక్రమ మెట్ట దనిన

End:

. . . . యమ్మహాదేవు
చరితంబునకు మహాశ్చర్యంబు నొంది
మఱియుఁ గుంభజునిచే మన్నన గ్గాంచి
నారదవ్యాససన్మౌని సంఘముల
కారీతిఁ జేరి సాష్టాంగము ల్చేసి
మఱియును మఱియు నమ్మహనీయచరిత
మరసి పేర్కొని మెత్తు రమ్మౌను లెపుడు
అరుణాచలేంద్ర పూజామోదవిభవ
ధరమించునన్నందలి పురాధ్యక్ష
ప్రియబంధు వనచైత్ర పిప్పాలగోత్ర
దయాసత్య దాక్షిణ్య ధర్మస్వరూప
తగమించు వ్యాసతీర్థ ప్రియశిష్య
సుగుణాఢ్య పరసతీసోదరచరిత
ఆయతోన్నత శౌర్యుఁ డచ్యుతదేవ
రాయప్రతాపకార్యధురంధరుండ
అంచితకోదండ నా యంకరగండ
మించి వర్తించు స్వామిద్రోహగండ
చేకొన్న సుపనూరిసింహధ్వజాంక
వాకిటి చిన్న భూవరసహితుండ
. . . .
బసవభూవరతపఃఫలసత్కుమార
వసుధఁ గల్గిన కమ్మవంశవర్ధనుఁడ
ఖాగొప్పఁ దిప్పమాంబాదేవిగర్భ
సాగరసంభవ సంపూర్ణచంద్ర

చిరకీర్తియుతుఁడైన చిన్నరామప్ప
పురుషరత్నంబనఁ బొగడంగ మించి
లలితకీర్త్యభిరామ లావణ్యసోమ
విలసిల్లు పెదరామవిభవసుత్రాము
నరనాథ శ్రీచొక్కనాథు సత్కృపను
ధర యేలు మాచంద్రతారార్కముగను.

Colophon:

ఇది సర్వఘనసత్కవీంద్రపాదాబ్జ
విదితపూజామోద విమలుండు పచ్చ
కప్పురసౌరభ్యకలితనామాంక
తిప్పరాజసుపుత్ర తిరువెంగళేంద్ర
విరచితంబుగ లోకవిఖ్యాతమైన
సగసలక్షణకావ్య సత్కవీంద్రాభి
నందిత శ్రీచొక్కనాథచరిత్ర
మందును నిది నవమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

హాలాస్య మాహాత్మ్యమని, మధురాఖండమని, నామాంతరములుగల సంస్కృత పురాణగ్రంథము ననుసరించి రచింపఁబడిన తొమ్మిది యాశ్వాసముల యీ హృద్య ప్రబంధమున దక్షిణ దేశమందలి మధురాక్షేత్రమున వెలసిన చొక్కనాథ (సుందరేశ్వర) స్వామివారి లీలలు అఱువదినాలుగు వర్ణితము లయినవి; ఈ కృతిని భటకులమువాఁడయిన (భట్రాజు?) పచ్చకప్పురపు తిరువేంగళకవి రచియించెను. ఈతని తండ్రి పేరు తిప్పరాజు. ఈతని తాతయుఁ బిన్నతాతయు నగు తిమ్మరాజును, అయ్యలును, కర్ణాటాధీశ్వరుఁడగు ప్రౌఢరాయలచే సత్కృతులై పచ్చకప్పురమువారని బిరుదుపేరందిరి. ఈ కృతి కమ్మవంశ్యుఁడును, నన్ననందలి (?) పురాధ్యక్షుఁడును, ఉపనూరి (?) సింహ, బిరుదాంకుఁడును, అచ్యుత దేవరాయలవారికి దక్షిణబాహువై తనరినవాఁడును, వ్యాసతీర్థులవారికి శిష్యుఁడును, అగు గోళ్ల చినరామన్నపాలుని యానతిచే నాతని యన్న

యగు పెద రామనృపాలుని కంకితము సేయఁబడినది. ఇది శేషముల కుదాహృత గ్రంథభాగములఁ జూచునది.

No. 1052. చొక్కనాథ చరిత్ర.

COKKANĀTHACA RITRA.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 425. **Lines, 6 on a page.** Character, Telugu. Condition, much injured. **Appearance,** old. Mode of writing, fair but full of **mistakes.**

Complete.

Same work as the above.

Date of transcription—12th day of the solar **month Kārttiki in** the year **Āṅgīrasa.** Name of the scribe—**Māmiḷḷapalle Perumāḷayya** who copied for Ayyalaseṭṭi, son of Tirupati Muddiseṭṭi.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. **శైథిల్యము** లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమందిట్లు గలదు:—

" ఆంగీరసనామసంవత్సరం కార్తీకకి నెల ౧౨ తేది వరకు తిరుపతి ముద్దిసెట్టి కొమారుడికి అయ్యాలశెట్టి పుత్రపౌత్ర పారంపర్యం తరం చదువుకునేటట్టుగాను, మామిళ్లపల్లె పెరుమాళ్లయ్య వ్రాసియిచ్చిన మధుర చొక్కనాథలీల తొమ్మిది ఆశ్వాసాలు సంపూర్ణం."

No. 1053. చొక్కనాథ చరిత్ర.

COKKANĀTHA CARITRA.

Substance, palm-leaf. Size, 15½ × 1⅜ inches. Pages, 509. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Complete, but imperfect.

Same work as the above.

Date of transcription—13th day of the dark fortnight of the lunar month Śrāvaṇa in the year Kīlaka.

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున నీవ్రాఁత గలదు :—

"పరువడి శ్రీపైఁడిపాటి వంశాబ్ధి
గరిమలసంపూర్ణ కాంతి సోముండు
వీరార్యతనయుండు వితరణఘనుఁడు
ధీరుఁడు రాచయ్య ధీగసన్నుతుఁడు
అతని కులాంగన . . .

. . . .

తనరు విశాలాక్షి దాక్షిణ్యశీల

. . . . . .

అరయ నెన్నఁగఁ జిన్నమాంబయునంగ
నిరువురు సతులకు నెలమి ధవుఁడు
రాచమేంద్రుఁడు మది రమణ రంజిల్లి

. . . .

శరభేశుకృపగల సత్కవీంద్రుండ
గురుతింప నారాధ్యకుల శేఖరుండ
పేరైన యేగంటి పెదసోమసూను
ఆరూఢి శ్రీసోమనాహ్వయచంద్ర
నరులెంచ శ్రీచౌకనాథుని లీల
లఱువదినాల్గును నైనట్టి చరిత
వరుసగా మాకును వ్రాసియిమ్మనిన

* * * *

సరసకీలకనామసంవత్సరమున
. . . ణ మాసంబునందు
బహుళ త్రయోదశివలకును నేను
విలసితంబుగఁ జాల వెలయ వ్రాసితిని."

No. 1054. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 12¼ × 8¼ inches. Pages, 121. Lines, 21 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete, but imperfect. The variations in readings are interlined only up to the 18th page.

A poem in Dvipada metre describing the story of Dharmāṅgada and his wife Satyavati, who gave birth to a serpent which, by virtue of her chastity, was transformed into a child, when it was bathed in the Brahmakuṇḍa. The author Bommakaṇṭi Narasimhamu of Kauṇḍinyagōtra was the son of Mādhava and Narasamma. The work is dedicated to God Gōpāla. From the concluding portion of the work it is presumed that the author lived near Mārkāpūr.

Beginning :

ద్విపద. శ్రీరుక్మిణీశ రాజిత కీర్తిసార
సారసదళనేత్ర సజ్జనాధార

* * * *

భార్గవకులరామ పాలితస్వర్గ
స్వర్గామ గోపాలచాలనుతించి

* * * *

చేసెద ధర్మాంగ చరితంబు నేను
వ్రాసిగాఁ గవులెల్ల వర్ణనసేయఁ
జారుమదీయవంశం బెట్టిదనిన
సారసంబగు యజుశ్శాఖియనంగ
గురుతైన కౌండిన్యగోత్రంబునందుఁ
గగమర్థి శ్రీబొమ్మకంటివంశాబ్ధి
వరచంద్రుఁడగు మాధవాఖ్యుఁడనంగ
పరమవైష్ణవమూర్తి భవ్యసద్భక్తి
సరససాహిత్యుఁ డాచరితసత్యుండు
డతని పత్నియు నర్సమాంబయనంగఁ
బలిభక్తిగలయట్టి భాగ్యగంభీర
పుడమి నాథునులకుఁ బుత్రుండ నేను

దడయక జనులెల్ల దయచాలఁగూర్చి
యరయంగ నరసింహుఁ డందురు నన్ను
హరుషించి శ్రీహరి కర్పితంబుగను
గోమరొప్ప నేను నీకృతియొనర్చెదను
గమనీయ తత్కథాక్రమ మెట్టిదనిన.

End:

అని గౌతముఁడు చెప్పె హల్యతో నపుడు
విని తాను నాశ్చర్యవివశాత్మయగుచుఁ
జెలఁగుచు ధంతో పశరథినుప్పొంగె
అని యిట్లు శ్రీరాము . . పేర
స్థిర మొప్పఁగాను శ్రీ . . ప్పని పేర
మారకాపురి చెన్న కేశవు పేర

* * * *

యీ కథ యెల్లకాలంబును భువిని
నెందాఁకఁ జంద్రుఁడు . . . .

* * * *

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లక్కడక్కడ గలవు.

13 వ పుట వఱకు పాఠభేదములు చేర్పఁబడినవి. అవి అత్యధికముగా నుండుటచేఁ గాఁబోలు నంతకుమీఁద నట్లు చేర్పఁబడ లేదు.

ధర్మాంగద మహారాజునకు సర్పాకారముతో కుమారుడు జన్మించుటయు నాతఁడు దన్నుఁ బెండ్లాడిన సత్యవతీ కన్య పాతివ్రత్య ప్రభావముచే మానవాకారమును బడయుటయు నాదిగాఁగల కథావృత్తాంత మిందు వర్ణితమైనది. దీనికి "పాముకథ" "పాముపాట" యనియు వాడుక పేళ్లు. మంచి తెలుఁగు పలుకు బళ్లుగల యీ ద్విపదకృతికిఁ గర్త బొమ్మగంటి నరసింహకవి. కౌండిన్యగోత్రుఁడు. నరసమాంబా మాధవాఖ్యులకుఁ గుమారుఁడు. గ్రంథాంత్యభాగమునుబట్టి యీ కవి మారకాపుర ప్రాంత వాస్తవ్యుఁడుగానుండు ననుకొననగును.

No. 1055. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{1}{8}$ inches. Pages, 107. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Complete.

Same work as the above. With good readings in many places.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదేకాని తప్పు లున్నవి. పూర్వవర్ణిత ములగు ప్రతులకంటె నిది మంచి పాఠములు గలది. శైథిల్యము గ్రంథ పాతములు నల్పముగాఁ గలవు.

పూర్వమువలెనె.

గ్రంథాంతమం దిట్లు గలదు:

"ప్రమోదూతనామ సంవత్సర మార్గశిర శు॥ ౧౫ వ్రాశిన ధర్మాంగద చరిత్ర."

No. 1056. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, $17 \times 1\frac{3}{8}$ inches. Pages, 55. Lines, 9 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete, but imperfect.

Same work as the above.

Date of transcription—Thursday, the 3rd day of the dark fortnight of the lunar month Jyēṣṭha in the year Parīdhāvin. Name of the scribe.—Śṛṅgārakavi Cinavenkanna who copied from a Ms. which belonged to Ulapā Bhāvanna and completed the copying by the grace of gods Kēśavasvāmin and Sōmēśvarasvāmin worshipped at Śri Kōlaṅka.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము, గంథపాతములు గలవు.

పూర్వమువ్రాసినది.

గ్రంథాంతమందీ వ్రాత గలదు :—

"శ్రీ మురుముళ్లపతి శృంగారకవి వెంకన్నను రక్షించుము వి సంవత్సర జ్యేష్ఠ బ॥ 3 గురువారం రోజ్ను వులపా భావన్నగారి యింట్లో వ్రతినున్న క్రమానను శృంగారకవి చినవెంకు ధర్మాంగ చరిత్ర శ్రీ కోలంక కేశవస్వామి సోమేశ్వరస్వామి అనుగ్రహమువల్ల వ్రాసుకొనెను."

No. 1057. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 13¾ × 1⅛ inches. Pages, 182. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Complete, but very imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పు లెక్కువ. శైథిల్యము గ్రంథపాతములు చాల హెచ్చు.

పూర్వమువ్రాసినది.

No. 1058. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, paper. Size, 9⅜ × 7⅝ inches. Pages, 56. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete, but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వము వ్రాసినది.

ఈ పుస్తకమున నితర గ్రంథము లివికూడఁ గలవు. 1*a* అభిషిక్త రాఘవము (అవతారిక మాత్రము) 9*a* పట్లవారిమీఁది చాటుధారలు, 12*b* నరసింహశతకము, 13*b* కొన్ని శ్లోకములు పద్యములు.

No. 1059. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 17⅛ × 1¼ inches. Pages, 75. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి.-వి.)—

సమగ్రము. వ్రాఁత యంతమంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 1060. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 14¼ × 1¾ inches. Pages, 200. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not bad but full of mistakes.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథాంత్య భాగము లేదు. వ్రాఁత తిన్ననిదే కాని తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు చాలఁగాఁ గలవు.

పూర్వము వోలె.

No. 1061. ధర్మాంగద చరిత్ర.

DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 13¾ × 1½ inches. Pages, 70. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete and imperfect.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ధర్మాంగదుఁడు తనతప్పిదము నొప్పుకొనుట గలి ఘట్టము వఱకుఁగలదు. వ్రాఁత మంచిదికాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు అల్పముగాఁ గలవు.

పూర్వము వోలె.

No. 1062. ధర్మాంగద చరిత్ర.
DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 16¼ × 1 inches. Pages, 106. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

No. 1063. ధర్మాంగద చరిత్ర.
DHARMĀṄGADA CARITRA.

Substance, palm-leaf. Size, 13½ × 1½ inches. Pages, 91. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

Date of transcription :—Monday the fifth day of the dark fortnight of the lunar month Mārgaśira in the year Siddhārthi. Name of the scribe :—Bayyaparāju who copied from a MS. of Cintā Mallaparāju.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమం దిట్లు గలదు.

"సిద్ధార్థి నామసంవత్సర మార్గశిర బ ౫ సో॥ వరకు చింతా మల్లపరాజు వ్రతినున్న క్రమానను చిట్టాప్రగడ బయ్యపరాజు ధర్మాంగద చరిత్ర సంపూర్ణంగా వ్రాసెను."

No. 1064. నలచక్రవర్తి చరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, paper. Size, 8⅞ × 6 inches. Pages, 487. Lines, 12 on a page. Character, Telugu. Condition, good. Appearance, not old. Mode of writing, very good and free from mistakes.

Complete in two parts. But Mr. Brown designed to divide it into five parts. The errata list of the printed edition is copied at the end of the work; and it occupies about four pages.

Similar to the work described under R. No. 145 and 315, of the Triennial Catalogue of Telugu MSS. Vol. II. The author Cakrapuri Rāghavācārya was the son of Tiruvēṅgaḷācārya and grandson of Doḍḍayācārya and has dedicated this work to God Nṛsimhasvāmin worshipped at Ghaṭikācalakṣētra.

Beginning:

ద్విపద. శ్రీసతీహృదయేశుఁ జిరకృపావేశు
వాసవనుతవేషు వరభక్తపోషు
. . . .
నిరుపమజయబాణు నిత్యకళ్యాణుఁ
గరుణారసముల్లాసు ఘటికాద్రివాసు
దేవాదిదేవు సందీప్తప్రభావు
గోవిందు నిత్యంబుఁ గొలిచివేడుకను
. . . .
అమితగుణోపేత యఖిలైకమాత
యస్మితవల్లమ్మ మాయమ్మ పూఁగోమ్మ
చరణారవిందము లన్నుతిచేసి
యురవంద భూతపురీశు యతీశు
. . . .
సరసచారిత్రుఁ గేశవగురుపుత్రుఁ
జిరకీర్తిగంభీరు శ్రీభాష్యకారు

నతిభక్తిఁ బెంపెసఁగ యర్థించి మ్రొక్కి
శ్రితజనాధారు సంచితకీర్తిహారుఁ
గందర్పసంకాశుఁ గరుణానివేశుఁ
గందాళగురుచంద్రు ఘనదయాసాంద్రు

. . . .

వరపుణ్యచారిత్రు వాధూలగోత్రు
దురితఖండనశౌర్యు దొడ్డయాచార్యు
మఱువక సేవించి మదిఁ బ్రస్తుతించి

. . . .

నలువైన ఘటికాద్రి నారసింహునకు
వెలయ నంకితముగా ద్విపదరూపమున
సలలితసారాంధ్ర శబ్దసంగతుల
వలనొప్ప నలచక్రవర్తిచరిత్ర
విరచింతు నానేర్పు విధమెల్లఁ దెలియఁ
గరమొప్పఁ దత్కథాక్రమ మెట్టిదనిన.

End:

పొందుగాఁ దమతమ పురవరంబులకు
నందఱుఁ జని రంత నారాజవిభుఁడు
దమయంతిఁ దాను మోదంబున మించి
సుమబాణుకేళిలోఁ సొంపుదీపింప
నాచంద్రధగసురేంద్రాదులు పొగడ
భూచక్రమెల్ల నేర్పున నేలుచుండె
ననియిట్లు బృహదశ్వుఁ డాధర్మజునకుఁ
బెనుపొంద మున్నుదా విన్నమార్గమున
వడసతో నలచక్రవర్తి చరిత్ర
సరసత గ్రంథ విస్తారంబుగాఁగ
వినుత వాక్యంబుల వెలయంగఁ జెప్పె.

Colophon:

అనుచు వాధూలగోత్రాబ్ధిచంద్రుండు
చిరకీర్తిమంతుఁ డాశ్రితహితోదయుఁడు
కరుణాపయోనిధి కందాళదొడ్డ
యాచార్యునకు శిష్యుఁడైనట్టి వైష్ణ
వాచారమూర్తి సత్యదయాపరుండు

పొలుపుమీఱిన చక్రపురిదొడ్డ ఘనుఁడు
వలనొప్ప నతనికి వరకూర్మితనయుఁ
డకలంకమానసుం డతిసత్త్వధనుఁడు
సకల కవిత్వవాచావిశారదుఁడు
తనరును సకలవిద్యాప్రవీణుండు
జనలోకనుతుఁడు సజ్జనలోకహితుఁడు
తిరువెంగళాచార్యుండు ధీరాగ్రగణ్యుఁ
డరయ నాతనికి నే నాత్మసంభవుఁడ
నమలమానసుఁడ విద్యావిశారదుఁడ
రమణ నే వరకవి రాఘవాహ్వయుఁడ
నరహరి ఘటికాద్రి నాథుని పేరఁ
బరువడి నే నంధ్రభాషలో నెలమి
నవనిలోఁ గవిరాజులై నట్టి సరస
కవులసతత్కృప నాకుఁ గల్గుటఁ జేసి
యలరార నీనలాహ్వయుని చరిత్రఁ
దలఁచి చెప్పితిని నుత్తరభాగ మెలమి
వలనొప్పఁ జదివిన వ్రాసిన వినిన
జనుల కాయుర్భాగ్య సంతతుల్గలిగి
ఘనులనఁ దనరి ప్రఖ్యాతిని గాంతు
రీచక్రవర్తి నలేంద్రుచారిత్ర
మాచంద్రతారార్కమై యొప్పఁగాత.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మిక్కిలి చక్కఁగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వభాగమని ఉత్తరభాగమని ద్విధావిభాగముగల యీ నల చరిత్ర ప్రబంధము చక్రపురి రాఘవాచార్యునిచే రచితమయ్యెను. ఈ కవికి తిరువెంగళాచార్యుఁడు తండ్రి, దొడ్డయాచార్యుఁడు తాత. ఈ తఁడు కందాళ దొడ్డయాచార్యుని శిష్యుఁడు. ఈ గ్రంథము ఘటికాచలేశ్వరుఁడగు నృసింహస్వామి కంకితముచేయఁబడినది.

ఈ గ్రంథరచనము క్రీ. 1620 అయియుండుననని బ్రౌను దొరగారు వ్రాసినారు.

ఆర్. నె 145, 315 రుల వర్ణితమైనదే యిది.

No. 1065. నలచక్రవర్తి చరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, paper. Size, 12¼ × 8⅜ inches. Pages, 278. Lines, 22 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, very good but not free from mistakes. The different readings are interlined.

Complete.

Same work as that described under previous No. which was transcribed from this MS.

The following note of C. P. Brown is found at the beginning of the MS. :—

"This is the original of the Edition printed by me at Madras in 1841. The various readings of several Manuscripts are preserved in the present volume prepared in 1828.

C. P. BROWN".

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. బ్రౌను దొర గారు 1828 వ సం॥ అనేక పుస్తకాంతరములనుండి పాఠభేదముల ననేకముల సేకరింపించి యిందు పంక్తుల నడుమను, ప్రక్కలను జేర్పించిరి. 1841 వ సం॥ బ్రౌను దొరగా రచ్చు వేయించిన ప్రతి కిది మాతృకయట.

పూర్వమువలె, పూర్వపు దాని కిది మాతృక.

No. 1066. నలచక్రవర్తి చరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, palm leaf. Size, 17½ × 1⅝ inches. Pages, 185. Lines, 8 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Complete, but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు చాల హెచ్చుగాఁ గలవు.

పూర్వమువలె.

గ్రంథాంతమున నీవ్రాంత గలదు. "జానసాల గురువైయ్యగారి పుస్తకం".

No. 1067. నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, $13\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 320. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు నమితముగఁ గలవు.

పూర్వమువలె.

No. 1068. నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, palm-leaf. Size, $13\frac{5}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 184. Lines, 6 on a page. Character, Telugu. Condition, Slightly injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete, but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. కాని ద్వితీయభాగపు తుది నించుక కొఱంత. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

No. 1069. నలచక్రవర్తి చరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, palm-leaf. Size, $14\frac{7}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 130. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete and very imperfect.

Same work as the above

(వి-వి.)—

అసమగ్రము. పూర్వభాగాంతమున 12 ఆకులు కొఱఁత. ద్వితీయభాగమునను లోపములు గలవు. వ్రాఁత మంచిదే. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు హెచ్చుగా గలవు.

పూర్వము వోలె.

No. 1070. నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTI CARITRA.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 7\frac{7}{8}$ inches. Pages, 143. Lines, 19 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

The other work herein is :—Navanāthacaritra, 1a.

Begins on fol. 237a.

Complete in three cantos, but imperfect.

Same work as that described under R. No. 166(b).

Beginning :

ద్విపద. శ్రీరామరఘురామ సీతాభిరామ
ధారుణీపతిరామ దశరథరామ
కాకుత్థ్సకులసోమ కళ్యాణనామ
నీకర్పితంబుగా నే రచియింతు
భారతకథలోనఁ బంచమవేద
సారంబు కీర్తిగా సాధించెఁగాన
వార్తగా నలచక్రవర్తి చరిత్ర
కీర్తింప హరికి నంకితముగా ద్విపదఁ
గావింతు . . . . . .

Colophon :

ఇదిసదాశివభక్త హితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభ సూరిసత్పుత్ర
మతిసుద్విధేయ తిమ్మన నామధేయ
విరచిత నలచక్ర విభుసుచరిత్ర
నరుదుమీఱఁగ ద్వితీయాశ్వాసమయ్యె

End :

గారవింపుచు మహీకాంతులు దన్నుఁ
జేరి కొల్వంగ రాజేంద్రుఁడు మించి

ధర్మమార్గమ్మున ధరణి పాలించె
ధర్మజ యని బృహదశ్వుండు చెప్పె
శ్రీరంగరాజ యాశ్రితకల్పభూజ
నీరజదళనేత్ర నిత్యచారిత్ర

*　　　*　　　*　　　*

రంగుచెలంగు భారతపురాణమునఁ
బన్నగా నారణ్య పర్వంబునందు
వన్నెగా నలచక్రవర్తి చరిత్ర
వినిన వ్రాసినఁ జదివినఁ బేరుకొనిన
జనుల నెవ్వరి కలి చేరంగ వెఱచు

*　　　*　　　*　　　*

తలకొని యాచంద్ర తారార్కముగను
వెలయు కీర్తుల నభివృద్ధిఁ బొందుదురు.

(వి.-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లల్పముగాఁ గలవు. ఈ ప్రతివిలేఖనము 1841 మే 21 తేది ప్రాంతముల ముగిసినది.

వల్లభసూరికుమారుఁ డగున తిమ్మయకవి రచియించిన ద్విపదభారతము నరణ్యపర్వైకదేశ మిది కాఁదగును. ఇది మూఁడాశ్వాసములు గలది. ద్విపదభారతము నెం 974 చూచునది. ఆర్ నె 145, 315 రున వర్ణితమైన నలచరిత్రము వేఱు ఇది వేఱు. ఆర్ నె 166-*b* రున వర్ణితమైనదియు నిదియు నొక్కటే.

ఈ పుస్తకమున 1-*a* నవనాథ చరిత్ర గలదు.

No. 1071. నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 116. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete and imperfect.

Same work as that described under R. No. 166 (b), but contains many different readings.

(వి-వి.)—

అసమగ్రము. దమయంతీ స్వయంవరఘట్టముదాఁకఁ గలదు. వ్రాఁత మంచిది గాదు. తప్పు లెక్కువ. శైథిల్యము, గ్రంథపాతములు చాలఁ గలవు.

డి. నె 1070 రు, ఇదియు నొక్కటే కాని పాఠభేదములు పెక్కు లున్నవి.

No. 1072 నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, $17\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 140. Lines, 6 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Almost complete but imperfect. Leaves 14 to 27 are missing.

Slightly different from the work described under No. 1070 *ante*.

Beginning:

ద్విపద. శ్రీరమణీనాథు శృంగారనాథు
భూరికృపాలోలు భువనాలవాలు

* * * *

చారణసిద్ధఖేచర శుభాకారుఁ
గారుణ్యగుణధాము ఘను రంగధాము
నిష్కళంకోన్నతి నెఱినొప్పు చంద్ర
పుష్కరిణీతటంబున మహోన్నతిని
విలసిల్లు నుభయ కావేరిమధ్యమునఁ
జెలువొందు గోవిందుఁ జిరతరానందు
పరమయోగిజవేల్పు ఫణిరాజతల్పు
మఱవక భావించి మదిని సేవించి

* * * *

పరమవిష్వక్సేనపతిఁ గొనియాడి
గరుడాదినిత్యులఁ గణఁక వర్ణించి
ధీరుల బుణ్యమందిరు లయి వెలయు
వారల నయ్యాళువారులఁ దలఁచి

రామానుజుల పాద రాజీవయుగము
నామనంబున నెంచి నమ్మి సేవించి
సారెకుఁ దిరుమలాచార్యుల పాద
నీరజయుగళంబు నెమ్మి సేవించి

* * * *

భారతకథలోనఁ బంచమవేద
సారంబనఁగఁ గీర్తి సాధించె గాన (సాంగంబుగాఁగ)
వార్తగా నలచక్రవర్తి చరిత్ర
కీర్తింప హరికి నంకితముగా ద్విపద
గావింతు నారాజ కరిగిరీంద్రునకుఁ
దావేడ్క నాచంద్రతారార్కముగను
ఘనులెల్ల సలపదకములనియెన్న

* * * *

వినుతత త్వజ్ఞు పృథ్వీపతియనఁగఁ
దనరిన వాక్యంబుఁ దలఁచి యీ చరిత
మనువొప్ప రంగనాథుని కటాక్షమున
విరచింతుఁ దత్కథావిధ మెట్టి దనిన.

(వి-వి.)—

అసమగ్రము. తుదిపట్టు కొంచెము కొఱఁత. వ్రాఁత తిన్నని దేకాని తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు మిక్కిలి యెక్కువ యున్నవి.

ఇది నె 1070 రుక వర్ణితమైనదే. కాని పాఠభేదములు పెక్కు లున్నవి

No. 1073. నలచక్రవర్తిచరిత్ర.

NAḶACAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, 12¾ × 12 inches. Pages, 84. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

*Incomplete.

Similar to the work described under No. 1070 *ante*. The story herein is based on the version contained in the Rāmāyaṇa, as narratek by Agastya to Rāma. It is dedicated to God Rāma. The name of the author is not given.

Beginning:

ద్విపద. శ్రీరామచంద్రుడు రాజీవదళాక్షుఁ
కారుణ్యవారిధిఁ గమనీయగాత్రు

* * * *

మనమునఁ దలఁచి తామరచూలిఁ గొలిచి
యనువొందఁగా శారదాంబను బొగడి

* * * *

సరసులు బుధులు మెచ్చఁగ నలచరిత
తెరగొప్పఁ దెనుఁగున ద్విపద చేసెదను
అరుదారఁ గుంభజుం డారాఘవునకుఁ
గరమొప్పఁ జెప్పె నకథ యెట్టిదనిన॥

End:

కదనంబు సదనంబు గాఁ జేసి మఱియు
మదము నేనుఁగుల నుత్తులై కొలిపి
చెక్కును ముక్కును శిరమును నురముఁ
బ్రక్కయుఁ బిక్కయు బరులును గురులుఁ
గాలును గీలును గరమును . . . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే కాని తప్పులు గలవు. శైథిల్య మించుక కలదు. గ్రంథపాతములు గలవు.

ఇది నె 1070 లున వర్ణితమైన గ్రంథమును బోలినదే కాని యది గాదు. ఇందు కథానుసారి యగస్త్యుఁడు శ్రీరామచంద్రమూర్తికిఁ జెప్పినట్లున్నది. ఈ గ్రంథము శ్రీరామాంకితము, కర్త పేరెఱుఁగ రాదు.

No. 1074. నలచక్రవర్తిచరిత్ర.

NALACAKRAVARTICARITRA.

Substance, palm-leaf. Size, 13⅜ × 10 inches. Pages, 52. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete and imperfect.

Slightly different from the work described under No. 1070 *ante*.

(వి-వి.)—

అసమగ్రము. ఉత్తరభాగము కొంతనుండి గ్రంథముతుదిదాఁకఁ గలదు. వ్రాఁత మంచిదే. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

నె 1070 రున వర్ణితమైనదే. అయినను నిందుఁ జెకుర- భిన్న పాఠము లున్నవి.

No. **1075**. నలచక్రవర్తిచరిత్రము.

NALACAKRAVARTICARITRAMU.

Substance, palm-leaf. Size, 15⅛ × 1½ inches. Pages, 16. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

Same work as that described under No. 1070 *ante*.

(వి-వి.)—

అసమగ్రము, వ్రాఁత చకర్రనిది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఈ సంపుటమున 9^{a} ప్రబంధరాజశిరోభూషణవిజయవేంకట విలాసము గలదు.

No. **1076**. నలచక్రవర్తిచరిత్రము.

NALACAKRAVARTICARITRAMU.

Substance, palm-leaf. Size, 14 × ⅞ inches. Pages, 220. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as that described under No. 1070 *ante*.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథాంత్య భాగము లేదు. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 1077. నవచోళచరిత్ర.

NAVACŌḶACARITRA.

Substance, paper. Size, 13⅜ × 8 inches. Pages, 179. Lines, 25 on a **page**. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode **of writing**, bad and full of mistakes.

Begins on fol. 205*a*. The other works herein are 1*a* Pāvulūrigaṇitamu, Nalarājacaritramu 47*a*, Nigamārthatattvamu 85*a*, Śālihōtrīyamu 105*a*, Hayalakṣaṇavilāsamu 111*a*, Vaidyaviṣayamu 131, Nandavaracaritramu 137*a*, Dēvamallucaritra 163*a*.

Complete.

A poem in the Dvipada metre describing the story of nine Cōḷa kings such as Karikālacōḷa, Vikramacōḷa, etc. The author Pōlisetti Liṅganakavi has dedicated this work to God Mṛtyuñjayēśvara of Bagirāmapalli. The work was written at the instance of Cakilāla Liṅgayya. The author has also written Śaṅkaradāsamayyacaritramu, Vīrasaṅgayyadēvacaritramu, Malhaṇacaritramu, and Śiṣyaprabōdhamu.

Beginning :

శ్రీగిరిమూర్త్తి భ్రాజితయశస్స్ఫూర్త్తి
నాగమార్గవిచారు నఖిలోపకారు

* * * *

వరకరస్థలపద్మవాసు మహేశుఁ
బరమేశు నాత్మలోఁ బ్రస్తుతిసేసి

* * * *

అభినవమల్లేశు నఖిలైకగురుని
నభిమతసిద్ధిగా నాత్మలో నిల్పి

* * * *

గురుమూర్త్తి శ్రీపాలకురికి సోమేశు

* * * *

చరణంబులకుఁ జక్కఁ జాఁగిలి మ్రొక్కి
వీరభద్రేశ్వరు విజయసాహసము
వీరరసంబున విరచించి తాను

* * * *

(పా)టలసద్భక్తిపరులు నుతింప
ఖ్యాటి కెక్కిన గార్లపాటి లక్ష్మణుని
వెలయఁగా వినుతించి విజ్ఞానమున నను

గలుగు నాదిమశివకవుల భజించి
విమలశివాచార విభవసంప్రీతి
రమణతో నవచోళరాజుల మహిమ
నిర్ణయంబుగఁ జేసి నిపుణత మెఱసి
వర్ణించునట్టినా వంశ మెట్లనిన

* * * *

శంకరదాసయ్య శరణవంశజుఁడ
శంకరదాసయ్య శరణగోత్రజుఁడ
మూలమా శ్రీగురుఁ బూజించు శ్రీల
లీలమై పో(ల్?) పెట్టె లింగ నామమునఁ
బరగినవాఁడ సద్భక్తుల కరుణ
స్థిరభక్తిమహిమలఁ జెందినవాఁడఁ
బ్రాకటవరబుద్ధిఁ బరగనేఁ బూను
నీ కథావృత్తాంత మిది యెట్టిదనిన

* * * *

[భక్తి
పరులు శ్రీగుండయ్య బ్రహ్మయ్యగారు
దురితమదేభసందోహపంచాస్యు
లమితులు వారి నిజాంశంబునందుఁ
బ్రమథపదధ్యానభావసంధాను

* * * *

పరమాత్ముఁ డుద్దాను బగిరాముపల్లి
గురుపదధ్యానుండు గురుపూజరతుఁడు
సంగతభక్తిభాషణుఁడు చకిలాల
లింగప్ప సద్భావలీలలనొప్ప
నన్నరావించి మన్ననగారవించి
మున్నుగా భూతితాంబూలంబు లొసఁగి
విగివొప్పనీవులు వేడ్కతో నొసఁగి
యరుసంబుతోడుత నప్పు డిట్లనియె
నిరవొందమునిముక్తి యీశు రామేశు
వరలబ్ధమున భక్తవరు లవు ననఁగఁ
గిరమర్థివెలయ శంకరదాసమయ్య
చరితంబు నవ్వీర సంగయ్యదేవు

చరితంబు మల్హణచరితంబు మఱియు
నరుసంబు దనర శిష్యప్రబోధనము
నచలితప్రీతిఁ బరానురాగమున
రచియించి వరభక్తి రచనలిష్టాప్తి
కావునవట్టి సంసారివిగాన
భావజ్ఞులగు భక్తిపరులు కారణుబు
రసికులు నవచోళరాజులు మున్న
అసలారఁ బూజించి యాఢ్యత మించి
వలనొప్ప మోక్షంబు వడసిన మహిమ
ములకన్నడముచేసి రాధ్యులు మున్న
వెలయఁగా నీవుసు విజ్ఞానమానను
దెనుఁగున ద్విపదగాఁ దేటతెల్లమిగ
ఘనకీర్తిప్రియపూర్వకంబున మెఱసి
శ్రీగురుమూర్తిదేశికచక్రవర్తి
పరమాత్మ శ్రీ(బగి)రాముపల్లి నివాస
ధ్రువయశస్కరుఁడు మృత్యుంజయేశ్వరుఁడు
అవిరళభక్తిసామ్రాజ్యపూజ్యుండు
సద్గుణనిధి సత్యసంధుండు మహాయశుఁడు(?)
సద్గురునాథుండు మన్మనోహరుఁడు
అనురక్తినట్టి మహాత్ముని పేరఁ
దనరారఁగా నంకితము సేయవలయు
అని యానతిచ్చిన నమ్మహామాని
వినయోక్తులకును . . . లట్ట(ంటి)

* * * *

కరుణాత్మ మిమునుండి గలిగెఁగా మాకు
శరణులఁ గొనియాడు సచ్చరిత్రంబు
శివపదాంబుజభృంగశీలాంతరంగ
అవధరింపుము లింగ యార్యప్రసంగ

End:

ఆ మహాభైరవుఁ డతని పత్నియును
క్షేమస్థులైయుండి శివుని సన్నిధిని

* * * *

ఈ మహాత్ముని చరిత మెవ్వ రేనియును

ప్రేమతోఁ జదివిన . . .
. . . . కెల్ల
నీశానుఁ డొసఁగు మహేష్టసంపదలు.

Colophon:

ఇది పరవీరమాహేశ్వరదివ్య
పదపద్మమకరందపానమధూక
భవ్యజంగమలింగభక్తినిష్ఠైక
దివ్యసదానంద ధీయుతయుక్తి
కన్నరమఠసదాగారగురుశిష్య
చన్నబస్వన్నప్రసాదసతాఽవ్య
వరలబ్ధభాసురవాక్ప్రౌఢిదనర
నిరతమై శోభిల్లు నిత్యసౌభాగ్య
సాగశంకరజాత సద్వంశజాత
వీరవ్రతాచార వినయప్రచార
మూలమా శ్రీగురుఁ బూజించు శ్రీల
లీలఁ బోశెట్టి లింగాఖ్యసుకవి
రచితమౌ నవచోళరాజుల చరిత
మచలితంబుగఁ బంచమాశ్వాసమయ్యె.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతే మంచిది గాదు. తప్పులు మెండు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

నవచోళ చరిత్రమని పేరుగల యీ ద్విపద ప్రబంధమున కరికాల చోళ, విక్రమ చోళాదులగు తొమ్మండ్రు చోళరాజుల చరిత్రము వర్ణితమైనది. పోలిసెట్టి లింగనకవి దీనికిఁ గర్త. బగిరాముపల్లి మృత్యుంజయేశ్వరున కంకితముగా చకిలాల లింగప్ప ప్రేరణమున నీ కృతి రచియింపఁబడినది. ఈ కవి యింతకుముందు శంకరదాసమయ్యచరితము, వీరసంగయ్యదేవచరిత్రము, మల్హణచరిత్రము, శిష్యప్రబోధము అను గ్రంథములు రచియించినట్లిందు గలదు. గార్లపాటి లక్ష్మణుఁడను కవీశ్వరుఁడు భక్తిపరులు నుతించునట్లు పాటలను రచించి ప్రఖ్యాతి కెక్కెనని యీ కవి స్తుతించినాఁడు.

ఇందీ యితర గ్రంథములు గలవు: 1a పావులూరిగణితము, 47a

నలరాజచరిత్రము, 85*a*, సిగమార్థతత్త్వము, 105*a* శాలిహోత్రీయము, 111*a*, హంసలక్షణ విలాసము, 134 వైద్యవిషయము, 137*a* నందవరచరిత్ర, 163*a* దేవమల్లుచరిత్ర.

No. 1078. నవచోళచరిత్ర.

NAVACŌLACARITRA.

Substance, paper. Size, $11\frac{5}{8} \times 8\frac{3}{8}$ inches. Pages, 145. Lines, 20 to 35 on a page. Character, Telugu. Condition, much injured. Appearance very old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above, which was transcribed from the MS. desoribed under this No.

(వి-వి)—

సమగ్రమే. వ్రాంత మంచిదిగాదు. తప్పులకుప్ప శైథిల్యము లేదుగాని గ్రంథపాతములు పెక్కులు.

నె 1077 రున వ్రాతమైన గ్రంథమే. ఆ పుస్తకమున కిది మాతృక.

No. 1079. నవనాథచరిత్ర.

NAVANĀTHACARITRA.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 7\frac{1}{8}$ inches. Pages, 463. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on for—*a*. The other work herein is Nalacakravarticaritra 237*a*

Complete.

A poem in Dvipada metre describing the story of the well-known Rasasiddhas who are nine in number, i. ., (1) Śiva, (2) Mīnanātha, (3) Caurangi (Sārangadhara), (4) Gōrakṣanātha, (5) Mēghanātha, (6) Nāgārjuna, (7) Siddhabuddha, (8) Virūpākṣa and (9) Kaṇika. It is stated that the last six Siddhas went all over the world preaching the Siddhakriyā. The author Gauranāmātya, son of Ayyalumantri of Gautama gōtra, has based this work on a prior Telugu work by Śrīgiri and has dedicated this work to Muktiśāntabhikṣāvṛttirāyuḍu who was the agent of the temple of Śrī mallikārjuna at Śrīśailam.

The author was the son of Ayyalu mantri, who was the younger brother of Potarāju the minister of Siṅgayamādhava Kṣitipāla.

Beginning:

శ్రీసర్వమంగళాంచిత వామభాగు
భాసురభక్తానుపాలనోద్యోగు

* * * *

రుచిరాంగు మల్లికార్జునమహాదేవు
నచలితభక్తి మదాత్మలో నిలిపి

* * * *

సురుచిరమద్వచస్స్ఫురణ శోభిల్ల
విరచింతు నొకకథావృత్తాంత మనుచు
నకలంకముగఁ గోరుక లడరుచున్నంత
నొకనాఁడు మద్భాగ్య యోగంబు కతన
శ్రీమహనీయ ప్రసిద్ధిఁ బెంపెసఁగ
శ్రీమల్లికార్జున శ్రీమహాలింగ
సర్వలోకోత్తమ సామ్రాజ్యభార
నిర్వాహకప్రౌఢి నీతికోవిదుఁడు
కుహనాబిం దజైనకోలాహలుండు
మహిత బిజ్జలరాయ మానమర్దనుఁడు
సన్నుతశైవదీక్షాగురుం డసమ
సన్నాహగజపతి సప్తాంగహరుడు
శ్వేతాంబర ప్రాణవిహతజీమూత
జాతమహావాదగ్రజంఘానిలంబు
పరసమయాంభోధి బడబానలుండు
వరశరణాగతవజ్రపంజరుఁడు
విపులవిశ్వంభరావిశ్రుతాశేష
నృపసరసీకృతనిజశాసనుండు
బంధురసజతపోబలవిశేషాను
సంధానరక్షిత సకలకర్ణాట
మండలాధీశరమా విలాసనుఁడు
చండవిరోధితుషారభాస్కరుఁడు

* * * *

అవిరళయోగవిద్యానిధి యపర
శివమూర్తి సంతతాశ్రితకల్పతరువు
ఘనముక్తిశాంతభిక్షావృత్తిరాయఁ

డనుపమంబైన మహోవైభవంబు

* * * *

సరిలేనినటనటీజనులు పాఠకులు . .
దొరలు భృత్యులు నమాత్యులు పురోహితులు
పరిచారకులు రాయబారులు వైద్య
వరులు దైవజ్ఞులు వరుసతోఁ గొలువఁ
గొలువుండి బహుకథాగోష్ఠులు వినుచు
నవిరళయోగవిద్యాధికులైన
నవనాథవరుల పుణ్యావర్తనములు
పరగ శ్రీగిరికవిపద్యబంధముల
విరచించినాఁ డది ద్విపదకావ్యమునఁ
జెప్పింపవలయుఁ బ్రసిద్ధి పెంపలర
నిప్పుడుగల సుకవీంద్రులలోన
సరససాహిత్యలక్షణవివేకముల
సురుచిరమధురవచోవిలాసములఁ
గులశీలములను సద్గుణకలాపముల
నలవడువాఁ డెవ్వఁ డని విచారించి
సింగయమాధవక్షితిపాలమంత్రి
పుంగవుఁ డైయొప్పు పోతరాజునకు
ననుజాతుఁడగుచు నయ్యలమంత్రిమూర్తి
తనయుఁ డుత్తముఁడు గౌతమగోత్రజుండు
భ్రమరాంబికావరప్రాప్తవిచిత్ర
విమలసాహిత్యప్రవీణాధికుండు
ననఘచిత్తుఁడు గౌరనాహ్వయఖ్యాతుఁ
డన సముఖమునకుఁ దగఁ బిలిపించి
కరుణామృతము నిండఁ గడలొత్తు మాపుఁ
బరగించి యుచితసంభావన నెఱియ
మన్నించి మాకోర్కె మధురమై వెలయు
సున్నత నవనాథచరితంబు ద్విపద
కావ్యంబుగాఁ జెప్పి కమలజవిష్ణు
సేవ్యమానునకును శ్రీశైలపతికి
శంకరునకు బాలశశిశేఖరునకు
సంకితం బొనరింపు మనుచుఁ గర్పూర

పూరితంబైన తాంబూలంబు లొసఁగి
గారవించుటయు దిగ్గనఁ బ్రమోదంబు
దలకొని మత్కవితావిలాసంబు
వెలయు మీవంపు గావింప భాగ్యంబు
గలిగి ధన్యుఁడనైతిఁ గామితార్థములు
ఫలియించె ననుచు సద్భక్తి దదాజ్ఞఁ
దలమీఁద నిలిపి డెందపుఁదమ్మిలోన
నెలకొన భ్రమరాంబ నిలిపి పూజించి

* * * *

పావనునకు సర్వభాషావిశేష
కోవిదునకు రాయగురుశిఖామణికి
దుర్వారజైనసింధురమృగేంద్రునకు
సర్వజ్ఞునకు ముక్తిశాంతరాయనికి
ననవరతాభ్యుదయాభివృద్ధియును
ఘనతపోరాజ్యసౌఖ్యప్రసిద్ధియును
గృపమీఱ నొసఁగు శ్రీగిరిభర్తపేరఁ
త్రిపురదానవమదద్విపసింహు పేర

* * * *

వామదేవుని పేర వరదుని పేర
శ్రీ మల్లికార్జున శ్రీ మహాదేవు
పేర నే నొనరించు ప్రియకథాసూత్ర
మే రీతి ననిన—ము న్నెల్లకాలమును . . .

End:

ఆ సిద్ధవటుని మహానుభావంబు
భాసురంబగు నా కృపాలు భాగ్యంబు
ఘనమైన యా తటాకము విశేషంబు
వినుత . . . వేలు చందముల
నడర భూవిభుఁడు నిష్టాన్నసువర్ణ

* * * *

దంతితురంగగోధనధాన్యదాన
వస్త్రభూషణభూమి వరదానములను

. . . . .

. . . . గె సంపూర్ణ భోగముల
జెలలీల రాజ్యంబు సేయుచునుండె

Colophon :

అని చతుర్దశ భువనాధీశు పేర
వినుత వేదాగమ వేద్యుని పేర
ఘనముక్తి శాంతి భిక్షావృత్తి హృదయ
వనజ ప్రభాత దివాకరు పేర
నారవితారాశ శాంక మై మెఱయ
గౌరనామాత్యపుంగవకృతం బగుచు
ననువొందు నీ నవనాథచరిత్ర
మను కావ్యమునఁ బంచమాశ్వాస మయ్యె
నయ మొప్ప నీ నవనాథచరిత్ర
రయమునఁ జదివిన వ్రాసినవార
లవిరళ భోగభాగ్యము లెల్ల గలిగి
భువిలోన నత్యంత పుణ్యు లగుదురు.

౧౮౪౧ వ సం॥ మే నెల ౭ వ తారీకున యీ గ్రంథము తిరుమల నాయడు బ్రహ్మయ్యా వీర్ల చేత శ్రీశైలమునుంచి వచ్చిన మాతృకతో మఃఖాంబిలా చేయబడ్డది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు చిన్నచిన్న గ్రంథపాతములు పెక్కులు గలవు. శైథిల్యము లేదు.

(1) శివుఁడు, (2) మీననాథుఁడు, (3) చౌరంగి, సారంగధరుఁడు, (4) గోరక్షనాథుఁడు, (5) మేఘనాథుఁడు, (6) నాగార్జునుఁడు, (7) సిద్ధబుద్ధుఁడు, (8) విరూపాక్షుఁడు, (9) కణికుడు అను తొమ్మండ్రు రసయోగసిద్ధుల చరిత్రము లిందు వర్ణితములయినవి. ఇందు గడపటి యార్వురు దేశాటనమొనర్చి శిష్యుల ననుగ్రహించి వారికిఁ దమ విద్యల నేర్పుట మొదలగు విషయములు నిందుఁ గలవు. విరూపాక్షుఁడో ఆతని శిష్యులో "అమృతఘుటిసిద్ధి" "అమృతము" అను గ్రంథముల రచించిరట!

శ్రీగిరి యను కవీశ్వరుఁడు రచియించిన యాంధ్రపద్య ప్రబంధము ననుసరించి గౌరనామాత్యుఁడను ప్రశస్తకవి యీ ద్విపద కృతిని

రచియించెను. శ్రీగిరికవిపద్యకృతి యుప్పుడు గానరాదు. గౌరనామాత్యుండు, గౌతమగోత్రుండు, అయ్యలు మంత్రి కుమారుండు. సింగయమాధవక్షితిపాలునిమంత్రియగు పోతరాజున కీయయ్యలు మంత్రి తమ్ముండు. హరిశ్చంద్రోపాఖ్యాన మీ గౌరనమంత్రి కృత్యంతరము.

ఈ గ్రంథము ముక్తిశాంతభిక్షావృత్తిరాయుని కంకితము సేయంబడినది. ఈతండు శ్రీశైల మల్లికార్జునస్వామి సర్వసామ్రాజ్య భారమును నిర్వహించుచుండు మఠాధిపతి. ఈతనికి, కుహనాబిరుదజైత్రకోలాహలుండని, బిజ్జలరాయమానమర్దనుండని, గజపతి సప్తాంగహారుండని, ఇత్యాదులు బిరుదులు గలవు.

237-A నలచక్రవర్తి చరిత్ర యిందు గలదు.

No. 1080. నవనాథచరిత్ర.

NAVANĀTHACARITRA.

Substance, paper. Size, 12⅝ × 7⅞ inches. Pages, 388. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but full of mistakes.

Complete.

Same work as the above from which the MS. under notice was transcribed.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

ఇది నె 1079 దున వర్ణితమగు ప్రతికి ప్రతిక.

No. 1081. నవనాథచరిత్ర.

NAVANĀTHACARITRA.

Substance, palm-leaf. Size, 14 × 1½ inches. Pages, 358. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as the above.

Date of transcription—Second day of the dark fortnight of the lunar month Bhādrapada in the year Piṅgala. Name of the scribe—Siddhāpuram Veṅkayya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్నవిది. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమునోలె.

గ్రంథాంతమందిట్లు గలదు:—

"పింగళ సం॥ భాద్రపద బ ౨ లు . . శిద్ధాపురం వెంకయ్య వ్రాసెను."

No. 1082. నవనాథచరిత్ర.

NAVANĀTHACARITRA.

Substance, palm-leaf. Size, 16¾ × 1 inches. Pages, 78. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Contains the latter portion of the first Āśvāsa and the beginning portion of the second Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము కడపటి భాగమును, ద్వితీయాశ్వాసము మొదటి భాగమును గలవు. వ్రాంత మంచిదే. తప్పులెక్కువ. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుగాఁ గలవు.

చౌరంగియను నామాంతరముగల సారంగధరుని చరిత్ర మాత్ర మిందు గలదు.

No. 1083. నవనాథచరిత్రము (సటీకము).

NAVANĀTHACARITRAMU (SAṬĪKAMU).

Substance, paper. Size, 12⅜ × 7⅞ inches. Pages, 95. Lines, 24 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Variations in the readings are interlined throughout the MS. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 288 a

The other works herein are—Hariścandracaritra (Dvipada) 1 a, English translation of Hariścandracaritra (Dvipada) 338.

Contains the commentary on a small portion in the third Āśvāsa.

Same work as that described under No. 1079 ante.

Beginning:

Text—తనశిష్యవరులతోఁ దడయక కదలి. వ్యాఖ్య—తన శిష్య వరులతో తనయొక్క విద్యార్థిశ్రేష్ఠులతోకూడాను। తడయక ఆలస్య ముఁజేయక। కదలి తర్లి.

మనమార నరుగుచో మత్స్యేంద్రుకెదుర. మనమారను సంతోష ముతోను। అరుగుచో పోవుచున్నండగాను। మత్స్యేంద్రుకెదుర మీన నాధునికి నుందుగాను.

కడిఁది భల్లూకంబు కసిమసరేగి. కడిఁది గొప్పనైనటు వంటి। భల్లూకంబు ఎలుగుబంటి। కసిమసరేగి అత్యంతము విజృం భించి.

బెడిదంపుఁగోరల బెట్టు నొగిల్చి. బెడిదంపుఁగోరల గొప్ప పకరు పండ్లచేతను। బెట్టు దుస్సహముగాను। నొగిల్చి బడలేటట్టుచేసి.

End:

ఈకల్ల కిటుదగు నిటమీఁద నెట్లు. ఈ కల్లకు। ఈ నేరమునకు। ఇటుదగు ఈలావత్తియైయుండ నొప్పును। ఇటమీదను ఇకపిమ్మటను। ఎట్లు ఏలాగున.

Text—శాపమోక్షము నాకు సమకూరు నట్టి. వ్యాఖ్య—శాప మోక్షము శాప విమోచనము। నాకు సమకూరును సిద్ధించును। అట్టి ఆలాటి॥

ఇత్యాది.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథ పాతములు లేవు.

నవనాథ చరిత్రము తృతీయాశ్వాసములోని యంజిసీ విప్రుల యుపాఖ్యానమునకు మాత్రము టీక గలదు. సంసారములు పెక్కులు భ్రాంతులనడుమఁ జేర్పఁబడినవి. ఈ టీక బ్రౌను దొరగారి యానతిచేఁ చేయఁబడినదై యుండును. ఈ కథాభాగమందలి విషయములనెల్ల బ్రౌను దొరగారు 4 పుటలలో నింగ్లీషున వ్రాసిరి. అది 353 పత్రము తొలివైపుననుండి కలదు. గ్రంథారంభమున నిట్లుగలదు:

" గారనకవిప్రణీత ద్విపద కావ్యంబగు నవనాథ చరిత్ర మూడవ యాశ్వాసంబునఁ సిద్ధ శ్రేష్ఠుండగు నమ్మీన నాథునకొక బోయ సెప్పిన విప్రకథా సంక్షేపమును సటీకగాఁ జేయఁబడినది.

ఇంది యితర గ్రంథములు గలవు. 1 హరిశ్చంద్ర చరిత్రము (ద్విపద). 338 హరిశ్చంద్ర చరిత్ర ఇంగ్లీషు భాషాంతర కరణము.

No. 1084. నవనాథ చరిత్రము (సటీకము.)

NAVANĀTHACARITRAMU—SAṬĪKAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 7\frac{3}{4}$ inches. Pages, 58. Lines, 28 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair.

Begins on fol. 346*a*. The other work here in is Hariścandracaritra – Saṭīka 1*a*.

Incomplete.

Same work as the above which was transcribed from the MS. described under this No.

Date of transcription —11th day of June 1846.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. శైథిల్య గ్రంథ పాతములు లేవు. ఈ ప్రతి " 1846 జూన్ 11 వ తేదిని ముగిసిన " దట.

నెం 1083 రున వర్ణిత మే. దాని కిది మాతృక. ఇందు గ్రంథాంతరము గలదు 1 *a* హరిశ్చంద్ర చరిత్ర (సటీకము).

No. 1085. నవనాథ చరిత్ర (సటీకము.)

NAVANĀTHACARITRA—SAṬĪKAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 8\frac{1}{8}$ inches. Pages, 65. Lines, 26 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, good but full of mistakes. Variations in the reading are interlined.

Begins on fol. 251*a*. The other work herein is Hariścandracaritra—Saṭika 1*a*.

Incomplete.

. Same work as the above.

Date of transcription—22nd July 1845.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. సంస్కార ములు బంతులనడుమఁగలవు. ఈ ప్రతి 1845 జూలై 22 కు ముగిసి నదట !

నె 1084 రున వర్ణితమైనదే. 1 *a* హరిశ్చంద్ర చరిత్ర సటీకము గలదు.

No. 1086. పండితారాధ్య చరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, 12 × 7¾ inches. Pages, 930. Lines, 25 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete in five Prakaraṇas.

A poem in Dvipada metre describing the story of Mallikārjunapaṇḍitārādhya, a well-known teacher of the Śaiva philosophy. The author Pālkurikisōmanātha has dedicated this work to Pālkurikisūranāmātya of Haritasagōtra and Āpastambasūtra. The work also describes the biography of some other saints of the Śaiva religion.

The following note is found on the fly-leaf of the MS.

" The Charitra or Pandit Aradhya Charitra a favourite book among the Jangams.

A new edition prepared by Virabhadraya a learned Jangam priest: under the directions of C. P. Brown: corrected on a comparison of the various readings found in numerous manuscripts. The present volume was prepared under the inspection of the Editor."

Beginning:

శ్రీ గురుమూర్తి నూర్జిత పుణ్యమూర్తి
నాగమాంతస్ఫూర్తి నానందవర్తి
వృషభస్వరూపు నవిద్యాదురాపు
విషమప్రతాపు నిర్విషయకలాపు

పరమకళ్యాణు సద్భక్తధురీణు
శరణగణప్రాణు సజ్జనత్రాణు
ప్రమథైకవిశ్రాము భసితలలాము
కమనీయగుణధాము గణసార్వభౌము
నీతజంగమదాస్యు నిగమమయాస్యు
ఖ్యాతలైకనమస్యు బుధజనోపాస్యు
శివభక్తసింహంబుఁ జిన్నివాసంబు
భవగిరికులిశంబు బసవలింగంబు
తెల్లంబుగా నస్మదీయేశుఁ జెన్న
మల్లికార్జునదివ్యమహితరూపంబు
దానైన బసవన దండనాయకుని
జానొంద మత్కృతిస్వామిఁ గావించి

* * * *

యారూఢముగ మల్లికార్జునపండి
తారాధ్యులచరిత్ర మర్థి వర్ణింతు

* * * *

చిరతమోగుణ పరిస్ఫీతుండు శివుఁడు
వరసత్వగుణవికస్వరుఁడు పండితుఁడు
అరయ నచరలింగ మాలింగమూర్తి
అరుదైన చరలింగ మాపండితయ్య
అసమలోకాధీశుఁ డంబికాధవుఁడు
అసమలోకారాధ్యుఁ డాపండితయ్య
అఖిలలోకమయుండు హైమవతీశుఁ
డఖిలలోకాతీతుఁడా పండితయ్య
లోకానుసారి త్రిలోచనుం డిలను
లోకానుసారశీలుఁడు పండితయ్య

* * * *

End:

అరయ నీకృతిసార మగు చతుర్థప్ర
కరణమధ్యమున సంకలితమై వెలుఁగు

నవ్యగణసహహస్రనామస్తవంబు
భవ్యముగఁ బఠియించు ఫలలేశమునను
ఐహికాముష్మికోద్యత్సనాతనస
మాహితాభీష్టసౌఖ్యము లొందు ననిన
ప్రమథరుద్రాదిపురాతనసూత
నమహాగణాభివర్ణనము లోకముల
నారాధమగు మల్లికార్జునపండి
తారాధ్యచరితతథ్యంబుగా వినిన
చదివిన వ్రాసిన సంగ్రహించినను
ముదితాభిమతఫలంబులఁ బొందు టరుదె
కావున నీకృతి గారవించినను
వావిరిఁ జదివిన వ్రాసిన విన్న
నరుదొంద వారికి నభిమతార్థములు
కరుణించు శివుఁడు మంగళమహాశ్రీలు.

Colophon:

ఇది యసంఖ్యాత మాహేశ్వర దివ్య
పదపద్మసౌరభభ్రమరాయమాణ
జంగమలింగ ప్రసాదోపభోగ
సంగతసుఖసుధాశరధినిమగ్న
సుకృతాత్మపాల్కురికి సోమనాథార్య(రాధ్య)
సుకవిప్రణీత భాసురతరదండ
నాయకబసవాంకనఖ్యాతగుణగ
ణాయత కీర్తిదిగంత త్రిలోక
గురుపండితారాధ్య చరితంబునందుఁ
బరువడిఁ బంచమ ప్రకరణ మొప్పు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు. గ్రంథారంభమునఁ బదునాలు పుటలలో గ్రంథ విషయానుక్రమణికయు, ప్రకరణ ద్విపద సంఖ్యానమును గలవు.

గోదావరీమండలమందలి దాక్షారామమున జన్మించి, శైవమతో ద్ధారకుఁడై పేర్వెలసిన మల్లికార్జున పండితారాధ్యుల చరిత్ర మైదు ప్రక

రణములలో నిందు వర్ణింపఁబడినది. గ్రంథకర్త పాల్కురికి సోమనాథ కవి. ఆతఁడు బసవపురాణము, చతుర్వేదసారము మొదలగు కృతుల రచియించిన తర్వాత దీనిని రచియించెను. • ఆపస్తంబసూత్రుఁడును హరితసగోత్రుఁడును నగు పాల్కురికి సూరామాత్యున కిది యంకితము సేయఁబడినది. మల్లికార్జున పండితారాధ్య చరిత్రము ప్రధానముగా నున్నను నిందు అనుప్రసక్తములుగా పలువురు శైవాచార్యుల చరిత్రములును వర్ణితములయినవి. విశేషముల కుదాహృత గ్రంథభాగమును జూచునది.

No. 1087. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 7\frac{1}{2}$ inches. Pages, 1535. Lines, 15 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Variations in the readings are interlined and English notes by C. P. Brown are written in the margin. Bound in two volumes.

Complete.

Same work as the above.

The following notes by C. P. Brown appear on a fly-leaf of the first volume:—

"This volume contains the Pandit Aradyha Charitra being a continuation, of the Basava Puranam, by (the same author) Palcuriki Somanadha. It is complete in two volumes. See the remarks on this work in my Essay on the Jangam Literature printed in the Madras Journal in 1840.

This work being so voluminous, I wish to have it abridged by leaving out the verbose theological discussions and preserving only the legends; some of which are very amusing.

In 1841 this book was well edited under my directions by Vira Bhadraya a learned Jangam Guru: who adopted the present volumes as the basis of the new edition which he has prepared.

The present manuscript is founded on one in my library: it has been collated with three other manuscripts which furnished the various readings interlined in every page.

But two of these copies contained only the first volume. Thus more manuscripts are requisite for the second volume.

There are likewise two imperfect manuscripts: one of which contains little more than the First Book: the other contains only a part of the third Book.

The preface, being in prose, and intricate in style, deviates greatly in every copy.

After writing the above lines I obtained and collated a complete and good MS. which I found in the Mackenzie Library. And another was sent me by Mr. Walker."

At the end of the first volume the manuscript is dated "July 1839".

The following note is found on the fly-leaf of the second volume:—

"This roughly written volume is of great value. It was prepared under my directions and the interlineations preserve the various readings found in six manuscripts.

A new edition, on this basis, has been prepared by a learned Jangam Guru in my employ. Completed April 1841."

The following note is found at the end of the work:—

"This manuscript was prepared in 1839. The various readings were inserted. June—November 1840.

The new edition was prepared in 1841 by Vira Bhadraya."

(వి-వి.)—

రెండు సంపుటములలో సమగ్రముగాఁ గలదు. వ్రాంత తిన్ననిదే. తప్పు లంతగా లేవు. కాగితములు పాట్టిపోవుటచే శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు. ప్రత్యంతరములలోని పాఠభేదము లిందు బంతుల నడుమఁ జేర్పఁబడినవి. బ్రౌను దొరగారి యింగ్లీషు సూచిక లక్కడక్కడ గలవు.

పూర్వమువోలె.

No. 1088. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 8$ inches. Pages, 945. Lines, 25 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old Mode of writing, good but full of mistakes. Bound in two volumes. Brief notes are given here and there.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. రెండు సంపుటములుగా నున్నది. వ్రాఁత చకఁనిది. తప్పు లున్నవి. శైథిల్య మించుక కలదు. గ్రంథపాతములు లేవు. అకఁడకఁడ పద పదార్థ విచారము లఘువుగాఁ గలదు.

పూర్వమువోలె.

No. 1089. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, 13½ × 8⅜ inches. Pages, 444. Lines, 24 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Complete.

Same work as the above.

Date of transcription—October 1840.

The following notes by C. P. Brown are found at the beginning of the work :—

"The Pandit Aradhya Charitra a Veera Saiva Poem intended to support the Creed of the Jangams or adorers of Basava.

I have marked in the margin the pages of my Collated manuscript bound in two volumes similar to this. It is No. 330.

This MS. has been collated throughout."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున నీవ్రాఁత గలదు :

"శ్రీమత్స్వస్తి సమస్త విజయాభ్యుదయ శాలివాహన శకాబ్దాః ౧౭౫౮ విజయనామ సంవత్సర మార్గశీర్ష మాసే శుక్లపక్షే పంచమీ సప్తాశ్వవాసరసంగమే శ్రీమచ్చిల్లకూరు మతాధివాసభోగ . . . ఖ్య ద్విజతనూజాత మల్లయాభిధానః శ్రీమతెకఁమిసెట్టి . . . . ఖ్య కుమార ఈశ్వరనామధేయస్య ఆరాధ్య చరిత్ర సంపూర్ణం.

ఇది ఆఖరు పర్యంతము మొకాబిలా చేయడమయినది. ఆ ౧౮౪౦ సంవ్వాత్సరం అకుటోబరు నెలలో తీరినది."

No. 1090. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, 12 × 9½ inches. Pages, 644. Lines, 22 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, bad and full of mistakes. Bound in two volumes.

Complete.

Same work as the above.

(వి-వి)—

సమగ్రము. రెండు సంపుటములలోఁ గలదు. వ్రాఁత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

పూర్వమువలె.

No. 1091. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, 10⅛ × 7⅛ inches. Pages, 348. Lines, 25 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

This volume and the volume described under the next No. make one complete copy of the work.

Same work as the above.

The following note by C. P. Brown is found on the fly-leaf of the manuscript :—

" Charitragrundhum—or Remarkable actions of the religious priests of the Jungum sect.

This is a poem in 5 books (contained in these two volumes), the title is Pandit Aradhya Charitra ; it is written in Telugu (translated from Canarese) in the metre called Dwipada. The author's name is Palcuriki Somanadha, (who also wrote the Basava Puran) and the book is very popular among Jangamas ——more particularly among the Aradhyas. The present manuscript is in two volumes--it is ill bound, the sheets being misarranged —— the true order is shown by the pencil paging. It is in two volumes—of which this is the *first*.

This copy was examined throughout, when the new edition of the Charitra was prepared, under my directions in 1841. "

(వి-వి.)—

అసమగ్రము. మొదటనుండి రెండు ప్రకరణములు గలవు. మూఁడవ ప్రకరణమునఁ గొంచెము పట్టు గలదు. వ్రాఁత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

పూర్వమువ్రాఁతే.

No. **1092.** పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, $9\frac{7}{8} \times 6\frac{4}{8}$ inches. Pages, 290. Lines, 28 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

The M.S. described under the previous No. and the MS. described under this No. make one complete copy of the work.

Same work as the above.

The following note is found in the beginning of this volume :—

"This is a favourite work among the Aradhyas or Jangam-Brahmins. This is the second and last volume. This volume is wrongly bound as the paging shows."

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

ఇది పూర్వపు నెం 1091 రు పుస్తకమునఁగల భాగమునకుఁ దర్వాతి పట్టు. రెండు పుస్తకములను గూర్పఁగా సంపూర్ణ గ్రంథమగును.

No. **1093.** పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, $12\frac{3}{8} \times 1\frac{4}{8}$ inches. Pages, 20. Lines, 7 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes. Breaks off in some places.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పండితారాధ్యుల శివపూజావసరవర్ణనము మాత్రే మున్నది. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువ్రాఁతే.

No. 1094. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, $8\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 28. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పండితారాధ్యుల శివపూజాప్రశంస పట్టు మాత్రము గలదు. వ్రాంత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1095. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 7\frac{1}{2}$ inches. Pages, 49. Lines, 17 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 1(*a*). The other works herein are Jaṅgamakālajñānamu 31*a*, Ēgaṇṭivārivacanamulu 56*a*, Bhallāṇacaritramu 76*a*, Śakuntalāpariṇayamu 121*b*, Śaśirēkhāpariṇayamu 134*a*, Madanamōhinīvilāsamu 146*a* and Cāṭuviṣayamulu 160.

Contains only the Śivapūjāprakāra of Paṇḍitārādhya.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పండితారాధ్యుల శివపూజాప్రకారవర్ణన మాత్రమే కలదు. వ్రాంత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందీ యితర గ్రంథము లున్నవి: 31-*a* జంగమ కాలజ్ఞానము, 56,*a* ఏగంటివారి వచనములు, 76*a* భల్లాణ చరిత్రము, 121*b* శకుంతలాపరిణయము, 134 *a* శశిరేఖాపరిణయము, 146*a* మదన మోహినీ విలాసము, 160 చాటువిషయములు.

No. 1096. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, $12\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 25. Lines, 5 on page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Incomplete.

Same work as the above.

Date of transcription--5th day of the dark fortnight of the lunar month Bhādrapada in the year Kālayukti.

(వి-వి.)—

అసమగ్రము. గణసహస్రనామ స్తవము మాత్రము గలదు. వ్రాత మంచిదే. తప్పు లెక్కువ. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

గ్రంథాంతమం దీ వ్రాత గలదు :—"కాళయుక్తినామ సంవత్సర భాద్రపద బహుళ పంచమీలవరకు, గణమాలిక శివపూజ మంత్రాలు జంపుని అందెప్పు చన్నపట్నంలో వీరణ్ణకు సంపూర్ణంగా వ్రాసి యిచ్చినాడు. పామత్తిల అచ్చయ్య అయ్యవార్లగారి పాదార్చనపరుడు."

No. 1097. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, $14\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 18. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, bad and full of mistakes.

Begins on fol. 8-*a*. The other work herein is Bhavānīmanōhara-vacanamulu 1*a*.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గణసహస్రనామస్తవము మాత్రము గలదు. వ్రాత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

1-*a*, భవానీమనోహరవచనములు గలవు.

No. 1098. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, 16¼ × 1¼ inches. Pages, 12. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, not bad and not free from mistakes.

Begins on fol. 7*a*. The other work herein is Cannamallusīsamulu 1*a*.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గణసహస్రనామస్తవముమాత్ర మున్నది, వ్రాంత యొకమాదిరిగా నున్నది. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

1*a* చెన్నమల్లుసీసములు గలవు.

No. 1099. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, 15⅝ × 1⅜ inches. Pages, 10. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol 10 *a*. The other work herein is Sarvēśvaraśatakamu 1*a*.

Incomplete.

Same work as the above.

Date of transcription—15th day of the dark fortnight of the lunar month Kārttika in the year Bahudhānya.

(వి-వి.)—

అసమగ్రము. ప్రమథగణసహస్రనామస్తవము మాత్రమే కలదు. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

1*a* సర్వేశ్వరశతకము గలదు.

గ్రంథాంతమున నిట్లు గలదు:

"బహుధాన్య సంవత్సర కార్తిక బ 30 నాటికి ప్రమథ గణ మాలిక సంపూర్ణము శ్రీరామ . . .

No. **1100.** పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, 15⅞ × 1¾ inches. Pages, 17. Lines, 6 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గణసహస్రనామావళి మాత్రము గలదు. వ్రాంత చెడ్డది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము హెచ్చుగాం గలదు. గ్రంథ పాతములు గలవు.

పూర్వమువోలె.

No. **1101.** పండితారాధ్యచరిత్రము.

PAṆḌITĀRĀDHYACARITRAMU.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 406. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు హెచ్చుగాం గలవు.

పూర్వమువోలె.

No. **1102.** పండితారాధ్య చరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, paper. Size, 11¾ × 7 inches. Pages, 147. Lines, 17 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.
Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమ ప్రకరణ మేని కడదాఁక లేదు. వ్రాఁత తిన్ననిదే. తప్పు లున్నవి. శైథిల్యము గలదు, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

ఇందీ యితరగ్రంథము లున్నవి:—1a సానందోపాఖ్యానము, 72b సురాభాండేశ్వరము (సటీకము), 180b చతుర్వేదసారము, 317 సనత్కుమారవాస్తుశాస్త్రమ్, 353a శివపురాణవిషయ సూచికా.

No. 1103. పండితారాధ్యచరిత్ర.

PAṆḌITĀRĀDHYACARITRA.

Substance, palm-leaf. Size, 15¾ × 1¼ inches. Pages, 20. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.
Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. పంచమ ప్రకరణములోని కొంత పట్టు గలదు. వ్రాఁత మంచిదే. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 1104. పతివ్రతాచరిత్ర.

PATIVRATĀCARITRA.

Substance, paper. Size, 12¾ × 1¾ inches. Pages, 959. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Incomplete.

A collection of stories dealing with the chastity of Arundhatī, Sāvitrī, etc. These stories are said to have been related by Śiva to Pārvatī. From the introductory portion of this work it is presumed that this work consists of seventy stories.

Beginning :

శ్రీమహితమహర్షిసేవ్యమై వెలయు
నైమిశారణ్యపుణ్యక్షేత్రమునను
శౌనకాదికమునీశ్వరు లొకనాఁడు
జ్ఞానియౌ రోమహర్షణుఁ జూచి యనిరి
మును శైలసుతకు శంభుఁడు పూర్వ కథలు
వినిపించె నని బుధుల్ వివరింప మేము
విని యుందు మాకథల్ వివరింపవలయు
ననిన సూతుం డా మహర్షుల కనియె

* * * *

ఆ కలధౌతహర్మ్యమున మాయమ్మ
కేకతంబున మీర లెఱిఁగించు కథలు
వినఁగోరి నేరాగ వెస నడ్డగించె
నను నందు రానీక నందికేశ్వరుఁడు
మంచిదే యని పోక మాయావి నగుచు
వంచనఁ జొచ్చితి వాయురూపమున
నటు చొచ్చి సుమవితానాంతరస్ఫురిత
పటుమధువ్రతరీతి ప్రాపించియుండి
నానాటి కగజ కొనతిఱుచ్చు కథలు
నే నాలకించి నా నెలతకు జయకు
దినమును చెప్పుదు దేవాధిదేవ
విని యది యంబకు వివరించె నేమొ

* * * *

శాపమోక్షంబు ప్రసాదింపు మనుచు
నా పుష్పదంతమహానందు లడలి
వేడిమై కన్నీరు వెడలఁ గాసిలుచు
వేఁడిన శివుఁడు శాపవిముక్తి
వీరిపైఁ గృపయుంచి వివరింపుమనినఁ
గూరిమి పొడమి యక్కోమలి యనియెఁ
బుడమి రత్నావతీపురమున వైశ్య
కొడుకవై మణిరత్నగుప్తనామమున
జనియించి నీవు నిర్జనవనభూమి
దనుజుఁడౌ నీ పుష్పదంతునిచేత

గ్రహింపఁబడి వీఁడు గణియించు కథలు
రహింవిందు వందున రాక్షసత్వంబు
విడిచి యెప్పటివలె వీఁడు మేమున్న
యెడకేఁగుదెంచు నయ్యేడులక్షలగు
కథలు లిఖించి లోకములఁ బ్రఖ్యాత
గతినించి శాపమోక్షముఁ జెంది నీవు
నరుదెంచె దిటకు గుహానంద యనుచు
గిరిజ యానతి యియ్యఁ గేల్దోయి మొగిచి
వారియనుజ్ఞచే వసుధ జన్మించి
యారీతి వర్ధిల్లి రది యెట్టు లనిన

* * * *

ఇట రత్నగుప్తుండు నెలమితో నాత్మ
కటకంబునకుఁ బోవఁ గణఁగి యాకథల

* * * *

దళములపొత్తర తలక్రింద నుంచి
నెలకొని శయనించి నిద్దుగఁ జెందె

* * * *

నెలలు కొన్ని క్రమింప నెటిదప్పి యతని
తలక్రిందనున్న పత్రములపొత్తరలు
వదలి నల్దికుల వాయువశమునఁ
జెదరిన వేఁటవచ్చిన శకాధిపుఁడు
అయ్యాకు లొంక కొన్ని యనుచరసమితి
సయ్యనఁ దెచ్చినఁ జదివి యాకథల
సారస్యమున కాత్మ సంతోష మంది
చెరువదవ్వులఁ జెదరినపర్ణ
చయములుగూర్చి లక్షకథ ల్సమగ్ర
మైన పల్లకిమీఁద నకట్ట యునిచి
తనపురంబునకేఁగి తత్కథలెల్ల
ననఘుఁడౌ క్షేమేంద్రుఁ డను మౌనిచెంత
నిలిపిన నాతఁ డన్నియుఁ జదివికొని
భళి మంచి కథలని పరితోష మంది
రత్న్రాజు ప్రార్థింప నాలక్షకథలు
పబాబెక సంస్కృతమునఁ గావించె

నప్పురాణము భూమి నందందు వెలసె
నప్పుడు కొన్నాళ్ల కవ్వైశ్యసుతుని
తలక్రిందనున్న పత్రముల పాత్తరలు
నలుఁగడఁ జెదర గంధర్వులు గొన్ని
గరుడులుకొన్ని రాక్షసు లొకకొన్ని
యురగులుగొన్ని సాధ్యులు మఱికొన్ని
యమరులు గొన్ని విద్యాధరు ల్గొన్ని
క్రమమునఁగొనుట లోకము లెల్ల నిండె
నంతనిద్దురఁదేరి యవ్వైశ్యసుతుఁడు
చింతించి తలక్రిందఁ జేర్చిన కథల
పాత్తరల్ గానక పొగులుచునున్న
నత్తెఱం గెఱిఁగించె నాకాశవాణి

. . . .

దీపించుఁ జంద్రావతీనామపురము
భూపాలకృతపుణ్యములకు దాపురము
ఆపురంబేలు న్యాయమునఁ జండప్ర
తాప భూపాలుండు . . .

. . . .

వారిలోన సుకీర్తి వరపుణ్యమూర్తి
యారాజమంత్రులం దగ్రేసరుండు
గడతునకతాకున గతప్రజ్ఞుఁడగుచు
మదమఱి నాలుగామడ పోయిపడియె

. . . .

అది దళాదమునీంద్రు నాశ్రమంబగుట
మదినెఱుఁగమి నయ్యమాత్యపుంగవుఁడు
ఆఁకటిపెల్లున నచటి కపిత్థ
మాకందకదళికామాతులుంగాది
ఫలములుగొని భుజింపఁగ నాకకవటుఁడు
దళభోజిశిష్యుఁ డుద్ధతి నందు వచ్చి

. . . .

ఈపాపఫలమున నీఁకఁ జిలకతనము
ప్రాపించి తిరుగుము బహువత్సరములు
పోరోరి యని కోపమున శాపమొసఁగ

నా రాజమంత్రి భయభ్రాంతుఁ డగుచు

* * * *

అని వేడ్కొన మంత్రి నతఁ డాదరించి
మనికితపడ నేల మహానీయశీల

* * * *

నిన్న నే నెఱుఁగుదు నేఁ డాదిగాఁగ
నన్న యీరాలు హాయనములదాఁకఁ
జిలుకవై మెలఁగుము శ్రేయంబు మీఁదఁ
గలిగెడు నని భావికార్యము దెలిపి
శుకశాల్మలికిఁ బొమ్ము శుకరూప మూని
యిఁకఁ దామసం బేల యిచ్చోట ననిన

* * * *

నిన్నుఁ జంపెద నని నిర్బంధపఱుప
నన్నిచుఁ జూచి శుకాగ్రణి పలికె
నోవెట్టి నను నొంప నాదవు నే మేలు
నీవేల బేలవై నేఁ డలిగెదవు

* * * *

అరుగు మింద్రావతి కమ్ము మచ్చోట
వారువొంద ధనదత్తుఁడను వైశ్యమణికి
నతఁడు నీకిచ్చు సహస్రనిష్కములు
మఱినమ్ము మింక నామాట యటంచు
మదనసేనుం డొక మాపటిపూఁట
వదలని వేడ్కతో వాహ్యాళి వెడలి
ధనదత్తుకోడ లుత్తమవైశ్యకులజ
ధనదుఁబోలు కుబేరదత్తు నాలనుచు
విని రాజచంద్రుఁ డవ్విమలాంగియందు
మనసునాటఁగ నందు మసలక

* * * *

అనిన వైశ్యునిఁ జూచి యచ్చిలుక పలికెఁ
గపటవర్తనుఁడు భూకాంతుఁడు నేఁడు
నెప మొకటి గణించి నిన్నుఁ బొమ్మనియెఁ
బొమ్మని దొరపలుకఁ బోకుండరాదు
కొమ్మను బాసి యేఁగుట తగ దైన

నెన్నినాళ్లకు వత్తు విచటికిఁ జెల్వ
మన్న డెబ్బదినాళ్ల కరుదెంతు ననుచు
నతఁడు పలికిన మంచి దైన నేమాయె
నతివఁగాపాడెద నందాఁక నేను
గడువు దప్పక రమ్ము గ్రక్కున ననుచు
నాడివిన వైశ్యుఁ డెంతో సంతసించి

* * * *

కైకొని మంచి లగ్నమ్మున వెడలి
యాకంథి తరియెక్కి యవ్వైశ్యుఁ డరిగె

* * * *

ఆ పుష్పమంజరి యనియె నోచిలుక
గూపురం బేలెడు నృపతి నన్నేమొ
చూచినాఁడఁట మొన్న చూచినమొదలు
రా చిలుక హుమ్మాయి రౌతుచేఁ బడలి
నన్నుఁ బిల్చుక రమ్మనంగ వచ్చినది
యిన్నాతి నీ వానతియ్య కేపనియు
నేము సేయముగదా యిఁక నాకు బుద్ధి
యేమి చెల్పు మటన్న నెల నవ్వునవ్వి
చిలుక యిట్లనియె రాజీవాక్షి నిజమె
పలికితి విది విన్నఁ బరితోషమయ్యె

* * * *

పతిఁబాసి వేఱొక్క పతిఁ జేరు టెల్ల
సతుల కర్మమె యిది జాతిధర్మంబె
వనిత యెన్నఁడుఁ బతివ్రతల సత్కథలు
వినినదానవుగావు వినదు దూతికయు
నేనొక కథ మీకు నెఱిఁగింతు నిపుడు
వీనుల విందుగా విందురుగాక

End :

అని చిలుక చెప్పెనం చభవుండు దెలుప
వనజాక్షి గౌరి యవ్వలి కథయడిగె
నని శౌనకాదిమహామునీంద్రులకు
వినుపించె సూతుండు విపులవాక్ప్రౌఢి
సరస పతివ్రతా చరితంబునందు
వరుస ముప్పదిరెండవకథ చెన్నొందె.

(వి-వి.)—

అసమగ్రము. ముప్పది రెండు కథ లిందు గలవు. ఇంకెన్ని కథ లుండవలెనో. వ్రాంత చక్కనిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు. పెక్కుచోట్ల బ్రౌను దొరగారి యింగ్లీషు వివృతులున్నవి. విషయసూచిక గ్రంథారంభపత్రమునం గలదు.

శివుండు పార్వతికిం జెప్పినట్టుగా అరుంధతి, సావిత్రి, నాలాయని మొదలగు పతివ్రతల పాతివ్రత్య ప్రభావ ప్రఖ్యాపకములయిన పౌరాణికకథ లిందు గలవు ఈ ప్రశస్త ద్విపద కృతికిం గర్త యెవ్వరో తెలియంగరాదు. ఈ గ్రంథము డెబ్బదికథలు గలిగియుండునట్లు అవతారిక వలనం దెలియనగును.

No. 1105. పతివ్రతా చరిత్ర.

PATIVRATĀ CARITRA.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 525. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత యొకమాదిరిగా నున్నది. తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

No 1106. పరమయోగి విలాసము.

PARAMAYŌGI VILĀSAMU.

Substance, paper. Size, $12\frac{5}{8} \times 8$ inches. Pages, 648. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good and free from mistakes.

Complete in eight Āśvāsas.

A poem in the Dvipada metre, giving a short account of the lives of the well-known Śri-Vaiṣṇava saints also known as Āḷvārs who are twelve in number. The author Tiruvēṅgalanātha of Tāḷḷapāka composed also Uṣāpariṇaya, Aṣṭamahiṣikaḷyāṇa, etc., and dedicated this work to Alamēlmaṅgā and Vēṅkaṭēśa worshipped at Tirupati.

The following note by C. P. Brown is found at the beginning of the MS.—

"This book is intended to teach the principles of the **Vishnu** creed. It is the life and adventures of *Namm Alwar* who is **also called** *Shatha gopulu.* He appeared in an age preceding that of **the celebrated** Ramanujachari. The doctrine herein taught is not according to the creed of Sancar Achari. There is a manuscript of this in the Bodleian Library at Oxford.

Transcribed from a volume in the E. India House Library and sent to me by Professor Wilson. The various readings found in a MS procured at Madras are inserted."

Beginning:

ద్విపద. శ్రీయలమేల్మంగఁ జిరకృపాపాంగఁ
దోయజదళనేత్రి తోయధిపుత్రి

* * * *

శ్రీవేంకటాధీశుఁ జిరకృపావేశు
దేవాధిదేవు సందీప్తప్రభావుఁ
దలఁచి భూనీళలఁ దడవి యాచక్ర
జలజకౌమోదకీశార్ఙ్గఖడ్గములఁ
దిరమొందు భక్తి నుతించి యనంత
గరుడవిష్వక్సేన కరుణ యుఁ బడసి
శ్రీకరవైష్ణవసిద్ధాంతవిభవ
పాకశాసనుఁ దాల్లపాకశాసనుని
నాచారవిజితామరాచార్యుఁ దిరుమ
లాచార్యు ఘను మదీయాచార్యుఁ దలఁచి
పరమార్యు వాధూలపతి నప్పగారి
గురుతరులగు మహాగురువరేణ్యులను
రామాంఘ్రికమలాభిరామ తాత్పర్యు
రామానుజాకారు రామానుజార్యు
సములునిఁ బరమదయాకరమూర్తి
సమితవిద్యాపూర్ణుఁ డగు మహాపూర్ణు
మందారహారణనిర్మలపాదపద్మ
వందారు మా యాళవందారుఁ బొగడి
యామోదభగకీర్తితాబ్జనేత్రాభి
రామమిశ్రాఖ్యుని రామమిశ్రాఖ్యు
మండితనిజచిత్తమందిరనిహిత

పుండరీకాక్షునిఁ బుండరీకాక్షు
నమలుని మునినాథు నా నాథమౌనిఁ
గుమతభంజననిరంకుశుఁ బరాంకుశుని
త్మానుతద్రావిడాగమసార్వభౌము
లైన మావారల నాళ్వారులను
నిఖిలముక్తౌఘంబు నిత్యవర్గంబు
నఖిలభాగవతుల నాత్మలోఁదలఁచి
హరి[illegible]తయగు వేంకటాచలపూర్ణు
హరిపూజనాడంబియగు గుర్వనంబి
నిరవొంద శ్రీవేంకటేశ్వరుచేతఁ
గరమొప్ప శంఖచక్రము లందినట్టి
చిరకీర్తివైష్ణవసేవానువర్తి
ష్టరమూర్తి నల తొండమాన్ చక్రవర్తి
సతతవేదామృతశరధిదాశరథి
నతికృపాపరు భట్టరాచార్యవర్యు
సిరివరునిజశిష్యుఁ జేసికొన్నట్టి
హరిభక్తిపరు ననంతాళువాడులను
శఠమతరాద్ధాంతసంహారియైన
శఠగోపమునిఁబోలు శఠగోపమౌని
వేదంబు తెనుఁగుగావించి సంసార
ఖేదంబు మాన్పిన కృష్ణమాచార్యు
ఘనతరపంచమాగమ సార్వభౌము
నఘు శ్రీతాళ్లపాకాన్నమాచార్యుఁ
దలఁచి యంజలిచేసి తత్ప్రసాదంబు
కలిమిని బంచమాగమసార్వభౌమ
హరిసేవకాశ్వలాయనసూత్ర నంద
వరవంశభవ భరద్వాజసగోత్ర
పావన శ్రీతాళ్లపాకాన్నయార్య
ధీవిశారదసూను తిరుమలాచార్య
వినుతనందన తిరువేంగళనాథుఁ
డను పేరియేను గావ్యం బొందు సేయఁ

దలపోయుచున్న యత్తఱిఁ గరుణించి
కలలోన వైష్ణవాకారంబు దాల్చి
యేతెంచి శ్రీవేంకటేశుండు తనదు
చేతఁ బా నారగించిన ప్రసాదంబు
కృపసేసి పరమయోగివిలాస మనఁగ
నిపుడు కాసారయోగీంద్రాది కథలు
జానుగా సిరికిని సపరివారుండ
నైనట్టి తనకు నీ వంకితంబుగను
బనుపడ ద్రవిడ ప్రబంధంబు చూచి
తెనుఁగున గచియింపు ద్విపదరూపమున
నన విని మేల్కాంచి యలమేలుమంగ
ననుపమ శ్రీవేంకటాధీశుఁ దలఁచి

* * *

వేదాంతవిదులు కోవిదులునైనట్టి
గురుతరులగు పరాకుంకుశ ముఖ్యయోగి
వరుల వైభవము కావ్యము చేసినట్టి
యలఘుపూర్వాచార్యులగు వారియెదు
నిల నితరుండు కావ్య మెట్లు చెప్పెడిని
గావునఁ దత్పాదకమలసేవకుఁడఁ
గావున వారి మార్గంబున నేను
జలజాతవాసిని చనుఁబాలపుష్టిఁ
బలికెద నా నేర్పు పరిపాటి నిపుడు
అలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
అతిలోకమతికి శేషాచలరాజ
సతికి సరోజముఖ్య భక్తసంతతికిఁ
గనకచేలునకు శృంగారలోలునకు
వినమితేశునకు శ్రీ వేంకటేశునకు
నంకితంబుగను గావ్యంబు గావింతు
నింకఁ దత్ప్రారంభ మెట్టిదియనిన.

End :

ఉరుభక్తితోడ నయ్యోగీంద్రవరుల
చరిత మొక్కొకమారు జను లెవ్వరేని

విని న వ్రాసినఁ జదివినఁ బేరుకొనిన
నెనలేనియిష్టంబు లొసఁగించుననుచు

Colophon: ..

నలమేలుమంగకు నమలాంతరంగ
కలినీలవేణికి నబ్జపాణికిని
నతిలోకమతికి శేషాచలరాజ
పతికి సరోముఖ్య భక్తసంతతికి
నంకితంబుగను శ్రీ హరిభక్తనికర
పంకజార్యము తాళ్లపాకాన్నయార్య
తనయ తిమ్మార్యనందనరత్నశుంభ
దనుపమశ్రీవేంకటాధీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధ సరసకవిత్వ
విదితమానస తిరువెంగళనాథ
కృతమైన పరమయోగివిలాసకృతిని
నతులితంబుగ నష్టమాశ్వాస మయ్యె.

(వి-వి)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పన్నిద్దరాళ్వార్లనఁబడు విష్ణుభక్తవరేణ్యుల చరిత్రము లీప్రబంధమున వర్ణితము లయినవి. తాళ్లపాక తిరువేంగళనాథుఁ డీకృతికిఁ గర్త. ఈతఁడు, ఉషాపరిణయము, అష్టమహిషీకళ్యాణము, మొదలగు కృతుల రచియించినాఁడు. వీరి వంశవృత్తాంతమునుగూర్చి ఆర్. నె 595 రు చూచునది. ఇందు వేదమును వెలిగించిన కవియని కృష్ణమాచార్యుఁడు స్తుతింపఁబడెను. నాలాయిర మను ద్రావిడవేద ప్రబంధము నాతఁడు తెలుఁగునఁ బరివర్తించియుండును. "కృష్ణమాచార్య సంకీర్తనములు" అని తెలుఁగునఁగల స్తుతిగ్రంథమునకుఁ గర్తయగు కృష్ణమాచార్యుఁడే యేమో యిందుఁ బ్రస్తుతుఁడగు కృష్ణమాచార్యుఁడు. ద్రావిడ గ్రంథము ననుసరించి యీ తెలుఁగుకృతి రచితమయ్యెనట! తిరుపతి యలమేలుమంగా వేంకటేశ్వరస్వాము లేతత్కృతిపతులు.

No. **1107**. పరమయోగి విలాసము.

PARAMAYŌGI VILĀSAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 399. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes. Breaks off in many places.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పు లంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు.

పూర్వమువలె.

No. **1108**. పరమయోగి విలాసము.

PARAMAYŌGI VILĀSAMU.

Substance, palm-leaf. Size, $10 \times 1\frac{1}{4}$ inches. Pages, 120. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair and free from mistakes. Breaks off in many places.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొండరడిప్పొడియాళ్వార్ల చరిత్రముగల నాల్గవ యాశ్వాసము మాత్రము అసమగ్రముగాఁగలదు. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము మిక్కిలి హెచ్చు. గ్రంథపాతములు పెక్కులు.

పూర్వమువలె.

గ్రంథాంతమున సగము చినిఁగిపోయినయాకులు గొన్నింట కుశలవోపాఖ్యాన ద్విపదభాగములు గలవు.

No. **1109**. పరమయోగి విలాసము.

PARAMAYŌGI VILĀSAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 307. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair and free from mistakes. Breaks off n many places.

Wants the end of the eighth Āśvāsa; otherwise complete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. అష్టమాశ్వాసము (తుదిది) మాత్రమే లేదు. వ్రాంత తిన్ననిది. తప్పు లంతగా లేవు. శైథిల్యము మిక్కిలి కలదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 1110. పరశురామాయణము.

PARAŚURĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 288. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance very old. Mode of writing, fair but full of mistakes.

Contains the first part only.

A Prabandha in the Mañjari metre describing the story of the defeat of Kārtavīryārjuna by Paraśurāma. The author Ulici Bhāvajña has dedicated this work to Kanakādri.

Beginning:

మం. శ్రీకరంబైనట్టి చెల్వంబుగాను
ప్రాకటంబుగ భువిని ప్రస్తుతించంగ
శ్రీరంగనాయకుల చెల్వంబుగాను
ఆశారదాంబకు నర్థితో మ్రొక్కి
గురుమంత్రదేవతను కోరిప్రార్థించి
కాళికాదేవికి కరములు మొగిచి
పంచకన్యల యిపుడు ప్రస్తుతిజేశి
వులచి భావజ్ఞుఁడు వున్నతంబరయ
గణుతించదలచి యీ గణికులజ్ఞోను
పూర్వవృత్తాంతము పొలుపొందగాను
త్రేతాయుగంబున తెరగొప్పగాను
యిమ్మహియేలెటి యినకులాధిపుల
వ్యాసవాల్మీకులు వనగంగ జెప్ప
దేవేంద్రుసభయెల్ల తెల్లమిగాను
వినుపింపదోణగిరి వుచితంబుగాను.

* * * *

అఖిలశాస్త్రములలో నంధ్రకావ్యముగ
పరశురామాయణ పారంబుదెలియ
వులచి భావజ్ఞులు వున్నతంబుగాను
నిర్మించిచెప్పిన నిఖిలశాస్త్రమును
కమనీయగుణశాలి కనకాద్రిపేర
ఆచంద్రతారార్కమై యొప్పగాను
చేకొఁచెప్పెను చరితంబుగాను

* * * *

End:

చిరినవ్వునవ్వియు శీతరామూడు
తండ్రిదశరథుకును తగ్రమొక్కి నిలచి
విల్లందివేగాన విల్లెక్కుబెట్ట
నడిమికితునియలై నదిపడ్డభువిని
పరశురాముఁడుదాను ప్రస్తుతిజేశి

* * * *

వాసంబుచేసుక వనరంగయచట
ఋషులతోగూడుక రూఢిగారాము.

Colophon:

వులిచి భావజ్ఞులు వుచితంబుగాను
పరశురామాయణ పారంబుగాను
యిహాజ . . లోపల యింపారగాను
పూర్వార్థమంతయు పోడిమిగాను
యెల్లలోకంబుల యెనశినకవుఖ
మెచ్చంగజెప్పియు మేదినిలోను
విన్నవారికినెల్ల ఖిహితంబుగాను
పాపదోషంబులు పాలుగాకుండ
యీపుణ్యచరితంబు కౌతుస్నికగాను
వ్రాశిన చదివిన విన్నవారికిని
సకలభాగ్యంబులు చాలగాగలిగి
యింపారుచుందురు యిహాములోపలను
పాడియు పంటయు ప్రజలకునెల్ల
యెల్లకాలంబును యెలమితోఁగలిగి
చెలరేగివుందురు చెన్నుమీరఁగను.

(వి-వి)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. శైథిల్య గ్రంథపాతములు గలవు. తప్పు లున్నవి. • 23 మొదలు 66 వఱకు నుండవలసిన యాకు లసలే కనుపించుటలేదు. కొన్ని యాకులు పుటసంఖ్యలు లేక యున్నవి.

ఈగ్రంథము రెండు భాగములుగా విభజింపఁబడినట్లు తోఁచుచున్నది. ఇందుఁ బూర్వార్ధము మాత్రము కలదు. కార్తవీర్యార్జున చరిత్రయుఁ బరశురాముని చరిత్రయు నిందు వర్ణితములు. గ్రంథకర్త ఉలిచి భావజ్ఞుఁడట! కనకాద్రి కంకితము చేయఁబడిన ట్లొకచోట తెల్పఁబడియున్నది.

No. 1111. పరశురామాయణము.

PARAŚURĀMĀYAṆAMU.

Substance, paper. Size, $12\frac{3}{8}$ × 8 inches. Pages, 82. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 149-*a*. The other works herein are Palnāṭivīracaritra, 1*a* Bālavikramārkunikatha, 91*a* Introduction to Palnāṭivīracaritra (English), 99*a* Cennamallusīsālu, 103*a* Vēmanapadyamulu, 115*a* Nṛsiṁhaśatakamu, 130*a* Vaijayantīvilāsamu (Saṭīkamu), 185*a* Vijayavilāsamu (saṭīkamu), 202*a* Nṛsiṁhaśatakamu, 217*a* Manuvaṁśapurāṇamu, 226*a* Palnāṭivīracaritra 267*a*.

Incomplete.

Same work as the above.

The following note by C. P. Brown is found in the beginning of the MS:—

"An abstract of this work, by Mr. Taylor is in the Madras Journal No. 19 (April 1838), p 353.

This poem is mere rubbish and on perusing the beginning I desired the transcriber to desist. The illiterate comparer did not even know the laws of rhyme."

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

ఇది నె 1110 రున వర్ణితమైనదే. దానికిది పుత్రిక. ఈ గ్రంథమునుగూర్చి బ్రౌను దొరగారిట్లు వ్రాసియున్నారు :—

"దీనియొక్క మాతృక కుంపిణీవారు పెట్టుకొన్న చెన్నపట్టం కాలీజులో మెకంజీ పొస్తుకాలలో వున్నది."

ఇందీ యితర గ్రంథములు గలవు. 1-*a* పల్నాటివీర చరిత్ర, 91-*a* బాలవిక్రమారుక్కనికథ, 99*a* Introduction to Palnāti Chronicle (English), 103*a* చెన్నమల్లుసీసాలు, 115*a* వేమనపద్యములు, 130-*a* and 217*a* నృసింహశతకము, 185*a* వైజయంతీవిలాసము (సటీకము), 202*a* విజయ విలాసము (సటీకము), 226*a* మనువంశపురాణము, 267*a* పల్నాటి వీరచరిత్రము (బాలునికథ).

No. **1112**. పల్నాటివీర చరిత్ర (కోళ్లపోట్లాట).

PALNĀṬIVĪRA CARITRA (KŌḶḶA PŌṬLĀṬA).

Substance, paper. Size, $12\frac{1}{2} \times 7\frac{3}{4}$ inches. Pages, 128. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes. The variations in reading are noted throughout the MS.

Incomplete.

A treatise in the Mañjari metre describing the story of the heroes of the Palnāḍu. The story herein runs thus :--Kāmarāju, chieftain of Gurajāla and eldest son of Mailamma, first wife of Anugurāju, and Mallidēvarāju, chieftain of Mācerla and eldest son of Vijjaladēvi, third wife of Anugurāju were engaged in the cock-fight at the instigation of Nāgama, minister of Kāmarāju. Brahmi Nāyuḍu, minister of Mallidēvarāju, represented the latter at the time of fighting. The cock of Brahmi Nāyuḍu was killed by black magic. According to the bet Mallidēvarāju had to vacate his capital for seven years and go away immediately, and he was ready to do so. In the meanwhile, his servant Gōpu began to censure Nāgama and Kāmarāju and killed many of their servants. At last Gōpu was killed by Āremu Jōganna.

The author was Mallaya, son of Amalāmbā and Rāmana Mantri of Kauṇḍinyagōtra. It is stated that Gauraya, grandfather of Mallaya wrote a work called Tattvasāramu in the Mañjari metre.

